Regd. No. H. 18.

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 18-2-72

సిలోక్ యాత్ర
భారత్ త్రీవే ట్రావెల్సువారిచే మార్చి
మొదటివారంలో రెండవసారిగా
నెల్లూరునుండి బయలుదేరును.
కాను పోను - స్టీమరు - ట్రాన్స్‌పోర్టు
సైట్ సీయింగ్ రూ. 350 లు.
శ్రీకృష్ణా ఫ్యాన్సీ అండ్
బుక్ సెంటరు
10/563 ట్రంకురోడ్డు – నెల్లూరు

శుభోదయం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 7


18-2-72 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
Fraulein
Doktor
(ఫ్రావ్‌లిక్ గూఢచారి)
మొదటి ప్రపంచ యుద్ధ భయంకర
సన్నివేశాలతోకూడిన (కలర్) చిత్రం.

నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి

శ్రీ అనం వెంకటరెడ్డిగారికి

మీ పవిత్రమైన ఓటు ముద్రను





ఆవు-దూడ

గుర్తుపైవేసి

గెలిపించ ప్రార్థన

పోలింగ్ తేది 5-3-72 ఆదివారం

గూడూరు నియోజకవర్గపు ఓటరు మహాశయులకు విజ్ఞప్తి



శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
బి. ఎ. బి. యల్.

ఎన్నికతేది: 8-3-1972

గూడూరు శాసనసభా నియోజకవర్గమునకు ఇండిపెండెంటు అభ్యర్థిగ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బి. ఎ., బి. యల్. గారు పోటీచేస్తున్నారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు నిస్వార్థ ప్రజాసేవాపరాయణుడు. గూడూరు తాలూకాలోని పల్లెయొక్క గ్రామము విసుగు విరామములేకుండా పాద యాత్రతో పర్యటించి పేదప్రజానీకముయొక్క దుర్భరసమస్యలను ఆకళింపుచేసుకొని వారికి తగినపీలుగా తన సేవలను అందజేసి వారిప్రేమాదరములను పొందియున్నాడు. నియమము తప్పకుండా గత సంవత్సరముగా ప్రతిసోమవారము, గురువారములలో అధికారులను దర్శించి నిరుపేదప్రజల సమస్యలు వారికి అందజేసి అన్నివిధముల సహాయపడియున్నాడు. ముఖ్యముగా నిరాధారులైన పేదలకు బంజరుభూములను యిండ్ల స్థలాలకు వేనకువేల పట్టాలు యిప్పించి పేదలపాలిటి పెన్నిధి అనిపించుకొన్నాడు.

శ్రామికవర్గానికి, రైతులోకానికి, దీనజనులకు ఆత్మబంధువుగా తన గతసేవలద్వారా ముద్రవేసుకొనియున్నాడు. శ్రీ శ్రీనివాసులురెడ్డి తాలూకాలోని అనేక గ్రామాలకు విద్యుచ్ఛక్తి, వైద్యశాలలు, పాఠశాలలు, రవాణార్డు, మంచినీటిసరఫరా, తదితర సౌకర్యములు కల్పించినాడు. కోటపయితి అధ్యక్షులుగా పరిపాలనాదక్షుడుగా నిరూపించుకొని పెద్దలయొక్క మెప్పునుబడసియున్నాడు. నిర్విరామముగా పనిచేయు శక్తిసామర్థ్యములు, వాగ్ధాటి ప్రతిభావంతమైన పార్లమెంటేరియన్ లక్షణములు గలిగినవ్యక్తిశ్రీ శ్రీనివాసులురెడ్డి. అందరికి అందుబాటులోయుంటూ పేదలపాలిటి పెన్నిధి అనిపించుకొన్నాడు



ఇదే ఎన్నిక గుర్తు.

గూడూరు నియోజకవర్గపు అవసరాలను శాసనసభాదృష్టికి తీసుకొనివచ్చి అసభాప్రాంగణాన్ని ప్రతిధ్వనింపజేయగలిగినవ్యక్తి శ్రీ శ్రీనివాసులురెడ్డి. యువకుడు, ఉత్సాహవంతుడు, నిరాడంబరుడు, నిరుపమాన ప్రతిభావంతుడు, దీనజనబంధువు అయిన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారికి తమ పవిత్రమైన ఓటును "సైకిలు" గుర్తుపై ముద్రవేసి గెలిపించప్రార్థన.

ఇట్లు,
యద్దల వేణుగోపాలరెడ్డి బి. ఎ,
అధ్యక్షుడు, గూడూరు భూమితనఖాబ్యాంకు.

మనవి:— 27-2-72 తేది మధ్యాహ్నం 3 గంటలకు గూడూరు ధర్మరాజస్వామి దేవాలయమునుండి సైకిలు ర్యాలీ ఉత్సవము ప్రారంభమగును. రాత్రి 7 గంటలకు బహిరంగసభ జరుగును. ఎల్లరు విచ్చేయప్రార్థన.

జనవాణి

శ్రీ విరోధికృతు ఫాల్గుణ శుద్ధ చవితి శుక్రవారం 18-2-1972

ప్రత్యర్థులు: ప్రతిపక్షాలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల రంగం అస్పష్ట వ్యవస్థగా రూపొందింది. అధికార పక్షమైన కొత్తకాంగ్రెసును ప్రతిపక్షాలన్న ప్రత్యర్థులైతే అనేకాకంగా వున్నారు కాని ప్రతిపక్షాలే కరవయ్యాయి; కనుమరుగయ్యాయి. ఒకవైపు కొత్తకాంగ్రెసు, మరొకవైపు కొత్తకాంగ్రెసు కాండిడేటు వైన స్వతంత్రులు-ప్రధానంగా ఈ యిరు వర్గాలమధ్య జరుగుతున్న పోరాటంగా వుంది. పార్టీబలాబలాలతో పోటీచేస్తున్న ప్రత్యర్థులు కొద్దిరు మాత్రమే వున్నారు.

కొత్తకాంగ్రెసు మొత్తం 287 స్థానాలకూ అభ్యర్థులను నిలిపి, 17 స్థానాలను పొటీ లేకుండానే గెలుచుకో గలిగింది. ఇది కొత్తకాంగ్రెసు కెంతటి ఘనవిజయమో; గర్వకారణమో - ప్రతిపక్షాల కంత బి మోర పరాజయము; తంచంవులు. ప్రతి పక్షాల నన్నిటిని కలిపి చూచినా, అవి 244 స్థానాల్లో మాత్రమే పొటీ చేయగల్గుతున్నాయి. సి. పి. ఐ 60, సి. పి. యం 32, జనసంఘం 54, స్వతంత్రపార్టీ 19, పాతకాంగ్రెసు 9 నియోజక వర్గాలలో తమఅభ్యర్థులను నిలిపాయి. అంటే-ప్రతి పక్షాల్లో ఏ ఒక్కపార్టీకి కనీసంవాలగో వంతు స్థానాల్లో కూడాపోటీచేసే శక్తి, స్తోమత లేవన్నమాట. ఇది ప్రతిపక్షాల నిర్వీర్య స్థితికి, నైరాశ్యదశకు నిదర్శనం.

కాంగ్రెసును అభిమానించేఓటరుకు యిబ్బంది లేదు; అతను ఓటు చేయడానికి ఒక 'గుర్తు' వుంది; గుర్తించువుంది. కాని కాంగ్రెసును సిద్ధాంతరీత్యా, విధానాల దృష్ట్యా వ్యతిరేకించేవారు ఎక్కడ ఓటు వేయాలి? ఎందుకు ఓటు వేయాలి? ప్రతి పక్షాలను అభిమానించేవారు, బలపరిచే వారు యీ ఎన్నికల్లో ఓటు చేయడానికి పిలుపేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాంటి ఓటర్లు ఎందరుంటారో? వారందరూ యీ ఎన్నికల పట్ల తీవ్రంగా, నిర్లిప్తులు కావల్సివస్తూంది. ఓటర్లను కాంగ్రెసుకు ఓటు చేసేవారు, చేయనివారు అని రెండే రెండు వర్గాలుగా విభజించలేము. కాంగ్రెసుకు ఓటు వేయడం కొందరికి ఎంత ముఖ్యమో; యితర పార్టీలకు ఓటు చేయడం కొందరికి అంతలవ్యంగా వుంటుంది. అలాంటి ఓటర్లకు ఈ యిన్ని కల్లో పొల్గొనే అవకాశాన్ని ప్రతిపక్షాలే కల్పించలేక పోయాయి! వేస్తే కాంగ్రెసుకు, లేకపోతే కాంగ్రెసు వ్యతిరేకతకు-అంతేకాని స్పష్టంగా ఇష్టంగా ఒక కాంగ్రెసేతర పార్టీకి ఓటువేసే అవకాశం దహ స్వల్పమైపోయింది.

ఇక స్వతంత్రులన్నారు. కామర తంపరగా వున్నారు. 458 మంది వున్నారు. వీరిలో అధిక సంఖ్యాకులు 'స్వతంత్ర కాంగ్రెసు' అభ్యర్థులు. కాంగ్రెసు రైలు తప్పిన ప్రయాణికులు, కాంగ్రెసు కాండిడేటులు. ఒక సిద్ధాంతంమీద ఎన్నికల్లో నిల్చుంటున్నవారుకారు. అందరూకాకపోవచ్చు; అధిక సంఖ్యాకులు తెగకు చెందినవారు. నిన్న మొన్నటి వరకు కాంగ్రెసు వ్యక్తనవున్న పీరు త్రికరణశుద్ధిగా కాంగ్రెసును వ్యతిరేకించే వారనిగాని, కాంగ్రెసు విధానాలు నచ్చనివారనిగాని అనుకోలేముగదా! అవకాశంలభిస్తే, అనుమతి దొరికితే మళ్ళీ కాంగ్రెసులో మాపోవాలని శతహతహలాడేవారేగదా! శేషంలో స్వతంత్రులు కాంగ్రెసు వ్యక్తర్థులుగా వున్నారు గనుక కాంగ్రెసు వ్యతిరేకులందరూ వారిని బలపర్చాలనడం సబబుగా కన్పించదు. ఒకవేళ యిప్పుడు వాడికి ఓటువేసినా, రేపు వారు కాంగ్రెసులో చేరిపోతే- ఏ వుద్దేశ్యంతో అయితే ఓటు వేయడం జరిగిందో అది నెరవేరకుండా పోతుంది. కాంగ్రెసు వ్యతిరేకమైన ఓటు చివరికికాంగ్రెసు ఖాతాలోనే వ్రాలివడే అవకాశముంది.

ఈ పరిస్థితుల్లో ఓటరు తికమక పడక తప్పదు; తటపటాయించక తప్పదు. ఒకస్థాయి ఓటర్లలో నిర్లిప్తత, అనాసక్తత చోటు చేసికుంటూందన్న విమర్శ తరచూ వినవస్తూంటుంది. అందుకు ఆ ఓటర్లను మాత్రమే తప్పపట్టలేము. అలాంటి పరిస్థితులు కల్పిస్తున్నది ప్రతిపక్షాలే! అందుకు యిప్పటి ఎన్నికల రంగమే తార్కాణం.

ఆత్మకూరుకు పెళ్లకూరు సేవలు-
తిరుపతినాయుడు ప్రశంసలు

శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంనుండి అసెంబ్లీకి ఎన్నికైనప్పటినుండి యీనాటి వరకు నియోజకవర్గం అభివృద్ధికి శాయశక్తులా కృషిచేశారు. అయన చేసిన కొన్ని ముఖ్యమైనపనులు క్రింద పదవరిస్తున్నాను.

1. రామస్వామిపాళెం దగ్గర 1½ లక్ష రూపాయల ఖర్చుతో కొత్తచెరువు నిర్మాణం.

2. అప్పారావుపాళెం, బద్దేపాడు వగైరా గ్రామాలకు దొగ్గేటి కాల్వకు 2 లక్షలరూ. లు మంజూరు చేయించారు. త్వరలో పని ప్రారంభం కాబోతుంది.

3. కిస్తిరంపురు కొత్తచెరువు నిర్మాణం పూర్తయి కాలువలు త్రవ్వుతున్నారు.

4. శెల్లపాడు గ్రామానికి కొత్తచెరువు శాంక్షనయి పని జరుగుతూంది.

5. ఆత్మకూరు దొగ్గేటి అనకట్ట కొంత వరకు పనిజరిగి, డబ్బులేదనే నెపంతో పనులు అగిపోగా పెళ్లకూరు రామచంద్రా రెడ్డిగారు ప్రత్యేకంగా కృషిచేసి మంత్రి శ్రీ పీలం సిద్దారెడ్డిని తీసుకొచ్చి, వారికి నచ్చ జెప్పి, రు 3 లక్షల 70 వేలు మంజూరు చేయించారు; పనికూడా పూర్తికావచ్చింది.

6. మురుగళ్ళ గ్రామానికి పెన్నానుండి పంపింగ్ స్కీము శాంక్షన్ చేయించినందువల్ల, రెండేళ్లుగా 800 ఎకరాలు పండించుకొంటున్నారు.

7. అప్పారావు పాళానికి విద్యుచ్ఛక్తికి ఖుమారు 2 లక్షల రూ॥ లు శాంక్షన్ చేయించి, వర్క్ ఆర్డరు యిప్పించారు; పని జరుగబోతుంది.

8. రామస్వామిపల్లె, కమ్మవారిపాళెం, అనుమనముద్రంపేట గ్రామాదులకు విద్యుచ్ఛక్తి యిచ్చుటకు ఎస్టిమేటు శాంక్షనయి వుంది; డబ్బు కొరతవల్ల ఆగివుంది. వచ్చే బడ్జెటునుండి పని ప్రారంభమౌతుంది.

9. శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ నల్లవ రెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆనియర్ కాలేజిని మహమ్మదాపురంలో పెట్టాలని, 2 లక్షలు విరాళ మిప్పిస్తామని శాయశక్తులా కృషి

—కొరవ 11 పేజీలో



కేంద్రమంత్రి-
కె. వి. ఆర్.

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథ రెడ్డిని ఎన్ యమమాని, మూసిపల్ కౌన్సిలరు శ్రీ కలవకూరు వెంకటరెడ్డి (కె. వి. ఆర్.) 10 తేది నెల్లూరులో తన ఇంటికి ప్రీతిగా ఆహ్వానించి, ఆల్ హార వింధుచేసి, పూలమాలతో సత్కరిస్తున్నారు. ఇది ఎన్నికల సత్కారం కాదు; అది వేరే!

ఆత్మకూరు నియోజకవర్గ ఓటరు మహాశయులకు

ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థి


శ్రీహరినాయుడు విజ్ఞప్తి



మహాశయులారా!

5-3-72 ఆదివారం

మన నియోజకవర్గంలో జరుగనున్న ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దల ఆశీర్వాదంతో, మీ అందరి అభిమానంతో, ప్రజాసేవ చేయాలనే కాంక్షతో పోటీచేస్తున్నాను.



దయచేసి మీ పవిత్రమైన ఓటుముద్రను

ఆవు-దూడ గుర్తుపై వేసి

నన్ను అత్యధిక మెజారిటీతో గెల్పించ ప్రార్థన

తమ సేవాభిలాషి

కంచర్ల శ్రీహరినాయుడు

'ఇందిరమ్మ గాలి' ఎట్లా వీస్తుంది?

స్థలం: 16 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలు. సమయం: పాక్ యుద్ధానంతరం. సన్నివేశం: ఎన్నికలు. వాతావరణం: 'ఇందిరమ్మగాలి' కాస్త తడిగా, కూస్త పొడిగా వీస్తుంది.

—మార్చి 5 నుండి 11 తేదీదాకా అడబోయే ఈ నాటకం యెలా రక్తి గట్టబోతుందో పరిశీలిద్దాం.

ఇందిరమ్మ సామంతరాజుల పిలకలు కత్తిరించి, సొంత ముఠాలను ప్రవేశపెట్టి, ఎన్నికల నాటకం ప్రారంభించింది. ఆంధ్ర, మైసూరు, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, బీహార్, అస్సాంలలో కొత్త నాయకత్వాలు వెలిశాయి. పాతనాయకత్వాలకు మంగళం పాడబడింది. పాతముఖులైతే తెరవెనక్కు వాలిపోయాయిగాని, అయింగువ గట్టిన కొంగు వాసనలింకా పట్టుక పీకుతునే వున్నాయి! వాటి ప్రభావం ఈ యెన్నికల్లో యెంతవరకు వుంటుందో తెరమీద చూడవల్సిందే!

యువకులకు, మహిళలకు, వెనుకబడిన కులాలకు ప్రాధాన్యత నివ్వాలనే ప్రయత్నం విజయవంతంకాలేకపోయింది. పాతనాయకులను తప్పించడంలో వుండిన పట్టుదల ఈ విషయంలో కన్పించలేదు. వీటో విధంగా, వీటో ఒక రూపంలో పాత వర్గాలు-లేకపోతే కొత్తవర్గాలు-రూపొందుతున్నాయి, బోటు చేసుకొంటున్నాయేగాని, అసలు వర్గాలంటూ లేకపోవడం జరుగలేదు.

ఎన్నికల ఒప్పందం ప్రకారం రైతు కమ్యూనిస్టుపార్టీకి కేటాయించిన కొద్ది స్థానాలు మినహాయిస్తే, కొత్తకాంగ్రెసు అన్ని స్థానాల్లోను పోటీచేస్తుంది. కొత్త కాంగ్రెసేతర పార్టీల్లో యే ఒక్కటీ అన్ని స్థానాలకూ పోటీ చేయడంలేదు. పోతే-ఈసారి ఎన్నికల ప్రత్యేకత 'సర్వస్వతంత్రుల' విజృంభణ! కొత్తకాంగ్రెసుకో టికెట్ లభించనివారు, అసంతృప్తులు సర్వస్వతంత్రులుగా రూపొందారు! ఈ పరిణామం కొత్తకాంగ్రెసుకు కొంతవరకూ నష్టదాయకం కాగలదని అందరూ వేయబడ్తూంది.

ఎన్నికల రంగంలో వున్న వీరు రాజకీయ పార్టీల్లో కొత్తకాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా పక్షుత్వాలను నెలకొల్పగల పార్టీ ఒక్కటైనా కన్పించడంలేదు. మధ్యప్రదేశ్‌లో మాత్రం జనసంఘం అధికారంలోకి రాగలదని వాజ్‌పాయ్ బల్లగుద్ది వాదిస్తున్నాడు. మిగతా రాష్ట్రాల్లో కొత్తకాంగ్రెసేతర పార్టీలు బలమైన ప్రతిపక్షాలుగా వస్తే యెక్కువనుకోవాలి.

సోషలిస్టుపార్టీ బీహార్, మధ్యప్రదేశ్‌లలో మాత్రం గొప్పవ స్థానాల్లో పోటీ చేస్తుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో రెండే స్థానాల్లో, మహారాష్ట్రలో 34 స్థానాలకు మాత్రమే అభ్యర్థులను నిల్పింది.

పాతకాంగ్రెసు పరిస్థితి మరీ హీనంగా వుంది. మైసూరులో మటుకు 176 స్థానాలకు చేస్తుంది. పాతకాంగ్రెసుకు బలమైన రాష్ట్రం గుజరాత్‌లోకూడా కొత్తకాంగ్రెసు కన్నా తక్కువగా అభ్యర్థులను నిల్పడం గమనించదగిన సంగతి. పాతకాంగ్రెసు అభ్యర్థులు 138 మందైతే, కొత్తకాంగ్రెసు అభ్యర్థులు మొత్తం 168 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నారు

సి. పి ఐ. కి ఏ రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చే అవకాశాలులేవు; కావాలని కూడా ఆ పార్టీ ప్రయత్నిస్తున్నట్టులేదు. కమ్యూనిస్టు నాయకులు ఒకవైపు కొత్త కాంగ్రెసు విధానాలను, అచరణను సంశయిస్తూనేవున్నా, మరొక వైపు ఎన్నికల ఒప్పందం కుదుర్చుకొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం బీహార్లో 49 స్థానాలను సి. పి. ఐ. కి కొత్తకాంగ్రెసు వదలిపెట్టింది; మైసూరులో 4, వంతాఐలో 12 స్థానాలను విడిచిపెట్టింది. ఎన్నికల పొత్తులవల్ల సి. పి. ఐ. కి ఈ ఎన్నికల్లో దావుదెబ్బ తగిలినా ఆశ్చర్యపడనవసరంలేదు.

ఎన్నికల (ర్) చిత్రం

స్వతంత్రపార్టీ ధిక్కారిస్తమైపోయింది. ఒకప్పుడు బలమైన ప్రతిపక్షంగా వుంటుండినది యిప్పుడు దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయింది. ఆంధ్రలోనే 35 స్థానాలకు పైగా పోటీ చేయలేక పోతుందంటే దాని స్థితి యెంత బలహీనంగావుంది అర్థమౌతుంది. గుజరాత్‌లో స్వతంత్రపార్టీ బలమైన పార్టీగా రూపొందాల్సింది; కాని యిప్పుడా అవకాశాలులేవు.

కొత్తకాంగ్రెసేతర పార్టీల్లో ఒక్క జనసంఘమే వుత్సాహంతో వున్నట్టు కన్పిస్తుంది; బలమైన ప్రతిపక్షంగా తయారు కావడానికైనా తీవ్రంగా పనిచేస్తుంది. ఐతే వాతావరణం ఇందిరమ్మకు అనుకూలంగా వుండడం, మొన్నటి యుద్ధంలో విజయం కొత్తకాంగ్రెసు ప్రధాన సాధనంగా వుపయోగపడడం జనసంఘాన్ని కొంత కలవర పెత్తున్నాయి. ఐనా మధ్యప్రదేశ్‌లో మొత్తం 296 స్థానాల్లో 260 కి పోటీ చేస్తున్నది. ఢిల్లీలో జనసంఘం మొన్నటి మధ్యంతర ఎన్నికల్లో కాగా దెబ్బతిన్నది. కాని ఈసారి అధికారంలోకి రావడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఈ ప్రయత్నం యింతదాకా సఫలమౌతుందో వేచి చూడాల్సిందే!

మొత్తంమీద 'ఇందిరమ్మగాలి' యిలా వనిచేస్తుందో చూడాలి. పార్లమెంటు ఎన్నికల్లో చదీచప్పుడూ లేకుండా యీగాలి ప్రవేశించి, ప్రతిపక్షాలను దుమ్ములో కలిపేసింది. ఐతే యీసారి పరిస్థితి అంత వుధృతంగాలేదని, 'ఇందిరమ్మగాలి' కాగా తగ్గిపోయిందని కొత్త కాంగ్రెసేతర పార్టీలు విశ్వసిస్తున్నాయి. అందువల్ల యీసారి ఎన్నికల్లో మార్తున్న వాతావరణంగో కాము లాభపడే సూచనలున్నాయని అనుకొంటున్నారు. గాలి సంగతి అంత అందితంగా చెప్పనలవికాదుగాని, మొత్తానికి కొత్తకాంగ్రెసుతో మార్పులవల్ల అసంతృప్తి జెందిన అధిక సంఖ్యాకులవల్ల పార్టీకి కొంతనష్టం కలగవచ్చు. టికెట్ రాని పెద్దమనుషులు స్వతంత్రంగా రంగంలో దిగడంతో కొత్తకాంగ్రెసు అనుకున్నపరిణామాలను తీసుకరాలేకపోతుంది. ఈ తిరుగుబాటు యితర పార్టీలకు యింతవరకు భారం కల్గిస్తాయనేది యింకొన్ని రోజుల తర్వాతగాని చెప్పలేము.

ఆంధ్ర, అస్సాం, గుజరాత్, హర్యానా, మహారాష్ట్రాలలో తప్ప మిగతా రాష్ట్రాల్లో కొత్తకాంగ్రెసు, సి పి. ఐ. యిన్నికల పొత్తు కుదుర్చుకున్నాయి. ఈ పొత్తు మధ్యప్రదేశ్‌లో కాస్త దెబ్బతిని కొట్టింది; కొత్తకాంగ్రెసువర్గాల్లోకొంత అందోళన కల్గించింది. మాజీ ముఖ్యమంత్రి శ్యామ్‌చరణ్ శుక్లా పలుకుబడి తగ్గించి, అయన అనుచరులకు టికెట్లు దొరకనివ్వకుండా చేయడంలో డి.పి మిశ్రా కృతకృత్యుడయ్యాడుగాని, వర్గపోరాటం వెన్నుపోట్లు సడలలేదు. పి.సి సేథి కాంగ్రెసిక ముఖ్యమంత్రినని, ఎన్నికల తర్వాత మిశ్రా ముఖ్యమంత్రి కాగలడని ఒకవదంతి వ్యాపించడంతో కొత్తకాంగ్రెసు వర్గాల్లో కలవరం కల్గించింది. ఐతే మిశ్రా యీ వదంతులను ఖండించడంతో కొంత వుపశమనమయింది. ఏమైనా, కొత్తకాంగ్రెసు అంతరంగిక పోరాటం ప్రతిపక్షాలకు కలిసివచ్చే అదృష్టం కావచ్చు! కొత్తవాళ్ళు కొందరికి అవకాశం కల్పించినా, వాళ్ళు కూడా వర్గలాభాలదృష్ట్యా యెన్నుకొనబడినవారేగనుక కొత్తకాంగ్రెసుకు కొత్తగా వచ్చిన యిమేజ్ ఏమీ లేకపోయింది.

జనసంఘం అవకాశాలుకూడా బాగానే వున్నట్టుంది. సోషలిస్టుపార్టీ మూడవ వంతు స్థానాలకు అభ్యర్థులను నిల్పినా,

—కొరవ 8 వ పేజీలో

ఆసియాదేశాల్లో సమైక్యత ఆరంభమవుతుందా?

ప్రెసిడెంట్ ముజీబుర్ రహమాన్ రెండవసారి స్వదేశానికి వచ్చి వెళ్ళినాడు. రాగానే తన గురువర్యుడైన నేతాజీ సుభాష్ విగ్రహం ముందుకు వెళ్లి నమస్కరించాడు. ఇతడికి మహాత్మాగాంధీ పరమపూజ్యుడు. సుభాష్‌చంద్రబోస్ అవర్ణనీయుడు. ఇతడి హయాంలో బాంగ్లాదేశ్ రమ్యమైన సౌభాగ్యాన్ని అనుభవిస్తూ తృతీయ ప్రపంచంలో ఒక మహత్తర స్థానాన్ని ఆక్రమిస్తుంది.

అటు మలేషియా, ఇటు ఇండోనీషియా, ఇక్కడ బాంగ్లాదేశ్, మధ్యలో భారతదేశం వర్ధిల్లి విరాజిల్లిన రోజున ఆసియా రూపు మరింత శోభాయమాన మవుతుంది.



జపాన్ విజృంభించినపుడు - ప్రపంచమంతా - అదే వేగుజొక్క అనుకున్నాము. చైనా విజృంభించినపుడు తూర్పున మళ్ళీ సౌభాగ్య భానోదయమవుతున్నదని అనుకున్నాము. రెంటికీ కలహం జరిగినపుడు దుఃఖించాము. (శతదేశం అనాడు చైనాపై జరిపిన దారుణాలకు క్షమాపణ వేడుకుంటూ జపాన్ ప్రధాని, విదేశాంగమంత్రి నిన్న మొన్ననే ప్రకటనలు చేశారు.) అతర్వాత అటుబాంబులు సైతం వేసిన చైనా ఉనికి వచ్చింది; ఆసియాలో అంతటి శక్తివంతమైన రాజ్యం వచ్చిందిగదా అనే ఆనందం కొంత కలిగింది; అంతలోనే మన దేశంపై చైనా దాడిచేసి అందర్నీ గందరగోళంలో పడవేసింది.

ఆసియా రాజ్యాలు సమైక్యంగా వర్తించడం ఇప్పటివరకూ స్వప్నతుల్యమే అయినది. ఇకమీదనూత్న అధ్యాయం ఆరంభం కావచ్చును.

ఆసియా సీమలలో అంతరాల వారికి శ్రద్ధ హెచ్చు.


ఆసియావాసులే ఆసియావాసులతో యుద్ధం చేయనివ్వండి – అనేది అమెరికా నీతి (లేక అవినీతి!)

ఆసియా రాజ్యాలకు సమష్టి రక్షణ ఉత్తమం అని సోవియట్ రష్యా ప్రబోధం.

అమెరికా అవినీతిని అనుసరించడానికి కారణం వీత్‌నాంలో తిన్న దెబ్బ. అంతపెద్ద రాజ్యాన్ని ఒక దిన్న రాజ్యం తిప్పలు పెట్టింది. అందువలన దక్షిణాది వారిని సంపూర్ణంగా సాయుధంజేసి, వారికి ప్రభుశక్తినిచ్చి, ఆర్థిక సాయమిచ్చి ఉత్తరాది వారిమీదికి ఉసిగొల్పి వీత్‌నాం రంగాన్ని వీడిపోవలెనని అమెరికన్ పాలకవర్గం సంకల్పించింది. చైనాతో ఎంతనన్ని హితంగా పోవాలని అమెరికా ప్రయత్నించినా, చైనా ఇందులో తోడ్పడదు - ఇప్పటి వైఖరిని బట్టి!

ఇటు అమెరికా, అటుచైనా ఆసియాలో పెద్ద పలుకుబడి సంపాదించడం సవ్యంగా రష్యా కిష్టం వుండదు. ఈ సమయంలో ఆసియా రాజ్యాలలో కూడా– జపాన్, చైనా మినహా మిగిలిన రాజ్యాలలో – కలిసి నడుచుకోవలెననే భావం కలిగింది. ఆట్టి భావనకు తానే నాయకత్వం

—కొరవ 8 వ పేజీలో



రైతు లోకం

పత్తి సాగుచేస్తారా?

-అయితే చదవండి!

[నెల్లూరుజిల్లాలోని డెల్టా ప్రాంతంలో ప్రత్తిసాగుకు ఇది అదను. సన్నపురెడ్డి వెంకురెడ్డి రైతు; ప్రత్తి సాగు అనుభవం వున్నవాడు. ఆయన వ్రాసిన ఈ వ్యాసం క్రొత్తగా సాగుచేసేవారికి వుపయోగంగా వుండగలదని ఆశిస్తాము. —సం.]

దుక్కి

ఏ పైరుకైన మంచిదుక్కి అవసరము. ప్రస్తుతం రైతులు చాలమంది దుక్కి విష

శ్రీ సన్నపురెడ్డి వెంకురెడ్డి

యంలో అశ్రద్ధ చేస్తున్నారు. కొంత ఆలస్యం, ఖర్చు అయినా నేలను మెత్తగా దున్నడం శ్రేష్ఠం.

నాటే పద్ధతి

నాగటి చాలులోగాని బోదెమీదగాని వేయవచ్చును. నాగటి చాలులో వేసేప్పుడు నేలలో మంచిపదును వుండాలి. తేమ తక్కువ అయితే గింజనాటేచోట కొద్దిగా నీరుపోసి గింజనుగుచ్చి పైన పొడిమట్టి వేయాలి. ముందు గింజవేసి పైన నీళ్ళువేస్తే నేల చెక్కగట్టి మోము పైకిరాలేదు. వేరు సెనగ వేసినట్లువేసి మండితొలినా మోము పైకి రాలేదు. ఏ పద్ధతిలోవేసినా అంగుళం కంటే గింజ లోతుకు పోకూడదు. నాటే ముందు గింజలను పేడనీళ్ళతో కలిపితే గింజ విడిపోయి వేయడానికి సుళువుగా వుంటుంది. ఒక్కొక్కపాదిలో. 3 గింజలే వేయాలి. 15 రోజుల తరువాత ఒక్కొక్క పాదిలో రెండు మొక్కలను వుంచి మిగతా వాటిని ఎలాటి సంకోచములేకుండ పెరికి వేయాలి

మొక్కకూ మొక్కకూ 3 అడుగుల దూరం తప్పక వుండాలి. కొన్ని నేలలో గడ్డ ఎక్కువగా వస్తుంది. అటువంటి నేలలలో దుక్కి దున్నడం అయిన తరువాత గడ్డ మునిగేట్లు నీరుపెట్టి వెంటనే నీరు తీసి అదుదల చూచుకొని, జపాను వేతవేసినట్లు సాలు పట్టి గింజను నాటాలి.

నీరు

ప్రథమంలో నీరు వెంట వెంటనే పెట్ట గూడదు. మిరపకు పెట్టే పద్ధతిలోనే పెట్టాలి. ఇన్ని రోజులకే నీరు పెట్టాలి అనే పద్ధతి పనికిరాదు. ఒక్కొక్క నేల స్వభావమును బట్టి నీరుపెట్టే వ్యవధిలో వ్యత్యాసం వస్తుంది. మంచి ఎండవేళ ఆకులు వాడినట్లు కనిపిస్తే దానికి నీరు అవసరం అని అర్థం. మొగ్గ తొడిగినది మొదలు నేల అరుదలను చూచుకొంటూ నీరుకట్టాలి.

ఎరువులు

వరివేసే పొలంలో ప్రత్తి తరువాత పశువుల ఎరువు తోలేందుకు వీలుగాదు. అందు వల్ల ఆ పైరుకు వేయదలచిన ఎరువును కూడ ప్రత్తి దుక్కిలోనే తోలాలి. ప్రత్తికి పలానా ఎరువే వేయాలనిలేదు. రైతు తనకు నచ్చినది, తన భూమికి సరిపడేది

—కొరవ 10వ పేజీలో

వివాహాల్లో విందులు నిషేధం

ప్రభువులకు వర్తించదా?

పెండ్లిపత్రికలలో తరగతులు!

పిచ్చిపిచ్చి చట్టాలు చేయడంలో మన ప్రభుత్వాలకు ప్రథమ తాంబూలం ఇవ్వాలి. లేకుంటే వివాహాల్లో వందమందికి మించి భోంచేయకూడదని నిషేధించడమేమిటి? ఇది జరిగేదా, పెట్టా? చట్టాలు చేసేవాళ్ళయినా దాన్ని గౌరవిస్తే, తక్కినవారికికూడా గౌరవం వుంటుంది. అమాత్యవర్యులేదాన్ని పాటించకుండా సామాన్యప్రజలు పాటించాలని ఎట్లా ఆశిస్తారు? అమధ్య ముఖ్యమంత్రిగారు ప్రొద్దుటూరుకు పోయారట; కొన్ని వందలమందికో, వేలమందికో విందట. అప్పుడేమైంది ఈ చట్టం? అప్పుడు పోనీండి–దేశరక్షణకోసం యుద్ధరంగంలో సైనికులు ప్రాణాలు అర్పణచేస్తుంటే, ఇక్కడ మంత్రులు సిగ్గయినాలేకుండా పూలమాలలు వేసుకొని, విందులు భోంచేయడం జరిగింది. అటువంటప్పుడు మంత్రులను చూచి నేర్చుకునేదేముంటుంది? మంత్రులు చేసే చట్టాలను ఎవరు ఆచరిస్తారు?

అసలు ఈ నిర్బంధం ఎందుకు? తిండి కరువులేదే! పుష్కలంగా పండుతున్నదే! మనం తిని, బంగ్లాదేశ్‌కు పెట్టగలిగినంత ఉత్పత్తి అవుతున్నదే! అదీకాక పెళ్లిలో భోంచేసేవాడు, తన ఇంట్లో నైనా భోంచేస్తాడుగదా! పెళ్ళిళ్లలో విందులు మానినంతమాత్రాన మిగిలేదేముంది? ఇప్పటికైనా అమలు జరగని ఈ నిర్బంధాన్ని, అపహాస్యం పాలవుతున్న ఈ చట్టాన్ని తొలగించడం మంచిదని మా అభిప్రాయం.

• • •

పెళ్ళిళ్ళు చేసేవాళ్లు గమనించాల్సిన విషయం ఒకటుంది. శుభలేఖల్లో పెళ్ళిపత్రికల్లోకూడా క్లాసులు కనబడుతున్నాయి. పత్రికల్లో క్లాసులంటే ఆహూతులనుకూడా తరగతులక్రింద విభజించడమన్నమాట; విచక్షణ చూపడమన్నమాట. ఈ విచక్షణను అందరూ గమనించలేకపోవచ్చు, అందరూ సూక్ష్మంగా తీసుకోలేకపోవచ్చు. కాని, 'ఫీల్' అయ్యేవాళ్ళుకూడా కొందరుంటారు. నిజం చెప్పాలంటే ఒక స్నేహితుడు గుర్తుచేసేవరకు, ఈ రచయితకూడా ఈ క్లాసుల విషయం గమనించలేకపోయాడు. అతనన్నాడుగదా – పెళ్ళికి పిల్చేవారిని ఫస్ట్, సెకండ్, థర్డ్‌క్లాస్ మనుషులుగా విభజించి వేరువేరు రకాల పత్రికలు పంపడం వారిని అవమానించడమే అవుతుంది. అతను ఎంత చిన్నబోనిదే ఆ మాటంటాడు? అభిమాన చూడబోతే అతను ఆ పెండ్లికి పోలేదు. ఈ విధంగా ఎంతమంది ఆహూతులు అవమానితులుగా భావిస్తుంటారో, ఎందరు హాజరు కాకుండా పోతుంటారో గదా!

పెండ్లిండ్లలో అందరికీ ఒకే విధమైన భోజనం వడ్డిస్తుంటారు; అందరికీ ఒకే విధమైన ఫలహారాలు పెడుతుంటారు; అందరికీ ఒకేవిధమైన కుర్చీలు వేస్తుంటారు; అన్నీ విచక్షణారహితంగా వున్నప్పుడు పెండ్లి పత్రికల్లోమాత్రం అంతస్తుల పాటింపు ఎందుకు? పెద్దవాళ్ళు గమనించాల్సిన విషయమిది.

రెండు పెద్ద పెళ్లిళ్లు

నెల్లూరులో ఏ పెళ్లిజరిగినా పెద్దదిగానే వుంటుంది. అందులో భాగ్యానికి రాజకీయాలు తోడైతే ఆ పెళ్లిళ్లు మరీహెరాళంగా వుంటాయి. అటువంటి పెళ్లిళ్లు రెండు ఈ వారంలో జరిగాయి.

అమ్మాయిలు: పెద్ద రైతు, రాజకీయను, మితభాషి, పరవ్యసక్తి దూరుడు, పాతకాంగ్రెస్ సత్యాగ్రహి అయిన తాళ్లపూడివాసి శ్రీ వేజెండ్ల వీరరాఘవ రెడ్డి కుమార్తెలు అరుణ, ఉష.

అబ్బాయిలు: పరిచయాలు విశేషణాలు అవసరంలేని శ్రీ గునుపాటి రామ

పెండ్లిండ్లు

చంద్రారెడ్డి, శ్రీ ఆనంసంజీవరెడ్డి గార్ల కుమారులు– పద్మనాభరెడ్డి, సహజానంద రెడ్డి.

పద్మనాభరెడ్డి–అరుణ వివాహం 5తేది సాయంత్రము; సహజానందరెడ్డి – ఉష పరిణయం 6తేది సాయంత్రం శ్రీ కస్తూరి దేవి విద్యాలయంలో జరిగాయి.

మొదటిది 'క్లాసు', రెండవది 'మాస్' పెళ్లిళ్లని చెప్పాలి. మొదటిరోజు కర్షకాళి, రెండవరోజు మనుషులుకాని భూమి యూని నట్లే వచ్చిందికాని, సామాన్యంగాలేదు. ఆ కార్యకు ఆరోగ్యదాలలేదు, ఆ ఆవరణమూ పట్టలేదు. రెండవరోజు జనం ఏ పెద్ద ఎలక్షన్ మీటింగుకో పోయివచ్చినట్లు ఉండింది. బారులుదీరి నడుస్తున్న వారినిచూస్తే. రెండవపెళ్ళి సింప్లిసిటీ నాకెంతగానో నచ్చింది. రెండవపూర్ల వేడిలేసిను సత్కారం ఆదర్శంగా వర్ధించింది. వేలాది మంది ఆహూతులు హాజరయ్యే వివాహాలలో భోజనాలు గీజనాలకంటే కూర్చున్న చోటుకుతెచ్చి టీయో కాఫీయో ఇవ్వడం– చేసేవారికి సులభంగా, వచ్చేవారికి హాయిగా సుఖంగా వుంటుంది. సంపన్నులనుకునే వాళ్ళు ఈ విధంగాచేస్తే, మధ్యతరగతివారు చిన్నవారు అనుసరించడానికి అనుకూలంగా వుంటుంది. అందువల్లే ఈ నిరాడంబరతను ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తున్నాము.

శ్రీ గోనుగొండ వెంకటసుబ్బయ్యగారు పద్మనాభరెడ్డి – అరుణలకు సమర్పించిన పద్యరత్నాల కానుకనుండి—

కళ్యాణమా! లోకకళ్యాణగుణపూత
భవ్యకస్తూరిదేవి పాఠశాల
రమణుడా! మన్మథప్రతిముడై, లోకంపు
బాధలెరింగిన సారమూర్తి
అతిరథనిపుణత, అనహాయశూరత
'రామచంద్రారెడ్డి' రాజకెక్కె
లక్ష్మీసాటియౌ 'లక్ష్మీకాంతమ్మ'యు
పరమపావని, సాధ్వి, భవ్యశీల
అత్తమామలు 'అరుణమ్మ' అమంతీలు
శెట్టినోములనోచితో యుడగననునే!
పతిగృహంబున లక్ష్మివై, భవ్యరాగ
భరితహృదయవై, పతిప్రేమభాజనమవమ్మ!

• • •

సినిమా పెండ్లి

శ్రీ అల్లారెడ్డి శంకరరెడ్డిగారిని ఫిలింస్టైల్‌లో తప్ప నెల్లూరీయులు ఇటీవల చూడడంలేదు. నెల్లూరును ఆయన మరచిపోవడమో, ఆయన్ను నెల్లూరు మరచి పోవడమో జరిగిందనుకునేము. కాని

—కొరవ 10వ పేజీలో



దిగుబడి నధికం జేసే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు వాడితే, అధిక లాభాలు ఖాయం.
ఎక్కువ పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అన్ని రకాల పైర్లకు బాగా పనికొస్తాయి, ఎందుకనంటే:
■ వాటిలో నత్రజని పూర్తిగా అమోనియా రూపములో లభించును. ■ వాటిలో ఉన్న భాస్వరామ్లం పూర్తిగా నీటిలో కరుగుతుంది. ■ అవి గుళ్ళు గుళ్ళుగా ఉండటం వల్ల అన్ని విధాలా అనువైనవి.
గ్రోమోర్ వాడటం వల్ల పంట దిగుబడి ఎట్లా పెరిగేది దేశం అంతటా వేలాది వేల రైతులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రోమోర్ వాడి లాభాలు సంపాదించండి!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 గ్రోమోర్ యూరియా 46-0-0
గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 20-20-0

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలో నున్న ప్యారీ వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.



చేనుకు చేవ
రైతుకు సౌఖ్యం—
గ్రోమోర్

coromandel
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లి.

AIYARS-CF. 158 REV. TL-AP

నెల్లూరుజిల్లాలో కాంగ్రెసుకు

కొన్ని అనుకూలం- కొన్ని అనుమానం- కొన్ని అతిక్లిష్టం!

అభ్యర్థులు ఇప్పటినుండే రంగంలో దిగుతున్నారు; ఇంకా నియోజకవర్గమంతాకూడా తిరిగివుండరు. అందువల్ల ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు అని చెప్పడం తొందరపాటుగానే వుంటుంది. అభిమానాలాకిని, అనుకూలాలింకొకరికి వుండవచ్చు. వున్న అభిమానాన్ని ఓట్లలోకి మార్చుకోగలగాలి; వున్న అనుకూలాన్ని చివరి వరకు నిలుపుకోగలగాలి. దాని మీదనే ఫలితం ఆధారపడి వుంటుంది.

ఎన్నిక ఫలితాలను అంచనా వేయడానికి ఇని పూర్వపు రోజులుకావు. బయటకు ఏమీ కనపడడంలేదు. లేబర్ ధోరణిని అంచనా వేయలేము; గ్రామాలలోని 'పెత్తందార్లు' అని పిలవబడేవారు ఇదివరకటివలె చేతులు కాల్చుకోవడంలేదు. నిర్బంధాలు, ఒత్తిడిల విధానాలను అనుసరించడంలేదు. పూర్వం మధ్య తరగతి వారిది వాతావరణాన్ని సృష్టించేదిగా, ఫలితాలను నిర్ణయించేదిగా వుండేది. ఇప్పుడదీ లేదు. అందువల్లనే పోలింగుకు వారం రోజులు ముందుకాని ఫలితాన్ని కొంతవరకైనా వూహించలేకపోతున్నారు ఇదివరదేళ్ళనాటి ఎన్నికలు కావనేదిమాత్రం గుర్తుంచుకోవాలి.

పార్లమెంటు మధ్యంతర ఎన్నికల తర్వాత, ఇందిరమ్మగాలి అనేది ప్రధానమైన విషయమై పోయింది. అందువల్లనే అందరూ కొత్తకాంగ్రెస్ టిక్కెట్లకు ఎగబడ్డారు. ఇందిరమ్మపేరు చెప్పుకొని గెల్చిపోవచ్చునని ఆశపడ్డారు. కానసనభ ఎన్నికల్లో ఇందిరమ్మగాలి వీమాత్రం వుంటుంది? అంటే, ఎవ్వరూ అంచనా

ఎలక్షన్ ముచ్చట్లు

వేయలేకున్నారు. కొద్దోగొప్పో వుండి తీరుతుందికాని, పార్లమెంటు ఎన్నికల్లోవలె పెనుగాలిగామాత్రం వుండబోదని సర్వ జనాభిప్రాయంగావుంది. కాంగ్రెస్ అభ్యర్థులు చివరకైనా ఇందిరమ్మగాలి పనిచేయమని గెల్పిస్తుందనే ఆశలో వున్నారు. అగాలి అంతగా వుండబోదని, అందువల్ల తాముగెల్చే అవకాశాలున్నాయని ప్రత్యర్థుల అభిప్రాయం. అందుచేత కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఓటములు పెక్కు నియోజకవర్గాలలో ఇందిరమ్మగాలిమీదనేఆధారపడి వున్నాయి. అగాలిఈ రోజుమాత్రం కంటికి కనపడేట్టుగాలేదు.

నెల్లూరు జిల్లాలోని 11 నియోజకవర్గాలను మూడు భాగాలుగా విభజించవచ్చు. మొదటిది కాంగ్రెస్‌కు అనుకూలమైనవి: ఈ తరగతి క్రింద సూళ్లూరుపేట, వెంకటగిరి, సర్వేపల్లి, నెల్లూరు, కోవూరు, ఆల్లూరును చేర్చవచ్చు.

అనుమానంగావుండే సీట్లు కొన్ని వున్నాయి: గూడూరు, ఉదయగిరి దీని క్రిందకు రావచ్చు:

అత్యధికూరు, రాపూరు, కావలి కిష్టమైన వని చెప్పాలి. కిష్టం అంటే- ఈనాడువున్న జనాభిప్రాయాన్నిబట్టి, ఇవి కాంగ్రెస్‌కంటే, కాంగ్రెస్ ప్రత్యర్థులకుపోయే అవకాశాలే హెచ్చని భావించవలసివుంటుంది.

—కొరవ 6 వ పేజీలో

ఒంగోలు ఎలక్షన్

ఒంగోలు జిల్లా 14 నియోజకవర్గాల్లో 44 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. కాంగ్రెసు సరే అన్నంతా అభ్యర్థులను పెట్టింది. రైటుకమ్యూనిస్టులు 4, జనసంఘం 3, స్వతంత్రపార్టీ 2 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఇండిపెండెంట్లు 19 మంది పోటీ చేస్తునారు.

కందుకూరు, పరుచూరు, చీలకలూరిపేట నియోజకవర్గాల్లో ముఖాముఖి పోటీలు; కనిగిరి, కొండపి, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాళెం, అద్దంకి, సంతనూతలపాడుల్లో త్రిముఖ పోటీలు; ఒంగోలు, చీరాలల్లో ఐదేసిమంది అభ్యర్థులు; ఒక్క పొదిలిలో మాత్రం నలుగురు.

మా విలేఖరి

ముందు కందుకూరు డివిజన్ పోటీలను పరిశీలిద్దాం-

కందుకూరు

కందుకూరులో శ్రీ చెంచురామానాయుడుతో తలపడను యం. ఆదినారాయణరెడ్డిని పట్టుకొల్పిందింపారు. ఆదిరెడ్డి ఒక వ్యక్తినాయుడుగారి అనుచరుడేజనా గత ఎన్నికల నుండి ఎదురు తిరిగాడు. గత పర్యాయం నాయుణ్ణి వ్యతిరేకించిన రామకృష్ణారెడ్డి ఇప్పుడులేరు. పత్తుల సుందరయ్య నాయుడికి వ్యతిరేకంగావున్నా, ఉలవపాడు సమితిరాజు రంగరాజు అనుకూలుడు. దివివారి పరిస్థితి అంతుబట్టకుండా వుంది. కొండపిలో కోటారెడ్డి, సుందరయ్య, ఆదిరెడ్డి తమను వ్యతిరేకిస్తూ,కమ్యూనిస్టులను బలపరుస్తున్నారని దివివారికినుకట. కొండపిలో కమ్యూనిస్టులకు చెయ్యకపోతే కందుకూరులో వారు తనను అదుకోరని ఆదిరెడ్డి భయమట! మరి ఆదిరెడ్డి కొండపిలో దివివారిని కాదంటే, కందుకూరులో వారు తనకు మోచేయి చూపరా?

నాయుడుగారు ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఈ ఎన్నికల్లో అయన తిరిగే ప్రశ్నే లేదు. అయన వర్గీయులకూడా ఇంకా చల్లకదలకుండా వున్నారు. ఎన్నికల వేడి పుట్టలేదు. ఏమైనా నాయుడుగారి విజయానికి ఢోకాలేదు.

కనిగిరి

కాంగ్రెసు అభ్యర్థి మాదెర్ల వెంగయ్య కొత్త; స్వశక్తి కొత్తగాలేనివాడు. అతే ఎం. పి. పులివెంకటరెడ్డి వలుడుబడి; కనిగిరి, వెలిగండ్ల సమితిరాజుల బలగం వెంగయ్యకు మందివూపునిస్తున్నాయి. కాంగ్రెసు టిక్కెట్టు రాని ఆశోపహతుడు శ్రీ పర్నా వెంకయ్యనాయుడు బలమైన ప్రత్యర్థి; చదువుకున్నవాడు, పెద్దమనిషిగా పేరుతెచ్చుకున్నవాడు. సమితి ప్రాంతంలో పర్నాకు వెంగయ్యకంటే ఎక్కువ వచ్చే అవకాశాలున్నాయి. సమితిరాజు తిరుపతినాయుడు

—కొరవ 11 వ పేజీలో

రాపూరులో అనాడొకటి, ఈనాడొకటి!

దొంగల చేతికి తాళాలివ్వచూస్తున్నాడు బ్రహ్మానందరెడ్డి!



ఆంధ్ర రాజకీయాల్లో, అందులో కాంగ్రెస్ రాజకీయాల్లో వెన్నుపోటు విద్యలకు, టక్కుటమార విద్యలకు ఇటీవల అదివురుషుడనదగినవాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి. ఈ కళలన్నిటిని అయననుండే అందరూ నేర్చుకున్నారు. నెల్లూరుజిల్లా నాయకులుకూడా వారి శిష్యప్రశిష్యకోటిలోనివారే! కాను పార్టీకి నాయకత్వం వహిస్తూ, తాను అభ్యర్థులను నిర్ణయిస్తూ, ఆ అభ్యర్థుల గెలుపు కార్యక్రమ వుంటూకూడా, 1967 లో తన వ్యతిరేకులందరినిమీద పోటీ అభ్యర్థులను నిలిపి, వారి వీపు తట్టి, పైసాలిచ్చి లోకువగా విద్రోహకాండను ప్రోత్సహించినవాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి. కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి గెల్చినవారిని నెలతిరక్కముందే కాంగ్రెస్‌లో చేర్చుకొని, పార్టీపిల తిరుగుబాటును పట్టబద్ధం చేసినవాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి. ఈ నాడు కాంగ్రెస్‌వాదుల తిరుగుబాటు ఇంత శీఘ్రమై పోయిందంటే, నిర్భయమై పోయిందంటే, సర్వసామాన్య విషయమై పోయిందంటే, బ్రహ్మానందరెడ్డిగారి పుణ్యమే వని వొప్పుకొని తీరాలి; 1967 ప్రతిఫలమని అంగీకరించితీరాలి!

అటువంటి బ్రహ్మానందరెడ్డిగారు, తాను అస్త్ర సన్యాసం చేశాడు కాబట్టి, రాష్ట్రంలో ఇక తనకు అధికారంచబ్బే ఆశలేదుకాబట్టి, పరమ పవిత్రుడుగా ప్రబోధం చేయడానికి నేరుగా రాపూరు నియోజకవర్గానికి వస్తున్నాడు. అయన 1967 లో అ నియోజకవర్గం వారికి చెప్పింది- బ్రహ్మానందరెడ్డిగారి అభ్యర్థిత్వ రూపంలోనే ననుకోండి-

—కొరవ 12 వ పేజీలో



ఎలక్ట్ ముచ్చట్లు

(5వ పేజినుండి)

ఈ ఎన్నికల్లో ప్రబలంగా వీస్తున్న ఒక అభిప్రాయమేమిటంటే– కొన్ని నియోజకవర్గాల్లో ఎవరు నెల్సినా కాంగ్రెసే కదా అని. సంస్థనుబట్టి కళ్ళు మూసుకొని ఓట్లేస్తే రోజులు పాయ్యాయి. ఇందిరమ్మ గాలి కొంతవరకు, మిగిలించి వ్యక్తులను బట్టి చేయడం. ఎన్నిక ఫలితాలను అంచనా వేసేటప్పుడు దీన్నికూడామనసులో వుంచుకోక తప్పదు.

* * *

ఇక పదకొండు నియోజకవర్గాల్లో వరిస్థితును ఒకసారి 'ఏరియల్ సర్వే'చేద్దాం:

1967 లో హామీలవ స్థానాలు మూడింటిలో కాంగ్రెస్ ఓడిపోయింది. అయితే సూళ్ళూరుపేట, వెంకటగిరి ఎం.ఎల్.ఎ.లు తర్వాత కాంగ్రెస్ లో చేరిపోయారు. ఈసారి మూడింటిలో కాంగ్రెసే వస్తుందని గట్టిగా చెప్పవచ్చునేమోనని పిస్తుంది.

సర్వేపల్లిలో నానాదాసకు అందరూ చేస్తున్నారు. వేమారెడ్డి వెంకురెడ్డిగారుకూడా కూడా కదిల్తే – ఇక కొరత లేకుండా పోతుంది. వెంకటగిరిలో అల్లం కష్ణయ్య పోటీ బలమైందిగాగలడేమోనని గతవారం అనుమానించాం. కాని అయన అభ్యర్థిత్వం నీరుకారిపోయినట్లుంది. వెంకటస్వామిరెడ్డి మాకలేదట. సూళ్ళూరుపేటది ఎవ్వరికీ ఎటు వంటి సందేహమూలేదు.

ఇవ్వడే అందినవార్త: 17 తేది మధ్యాహ్నం జరిగిన వెంకటస్వామి రెడ్డి వర్గీయుల సమావేశంలో– కాంగ్రెస్ అభ్యర్థి ఓరేపల్లికే పని చేయుటకు తీర్మానించుకున్నారట. ఇక అల్లం కష్ణయ్య వూపసంహరించుకోవడం మర్యాద.

* * *

గురు శిష్యులు, అంటే రేబాల దశరధ రామరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి గారల పరిస్థితి బ్రహ్మాండంగా వుంది. ఈ వికోన్మఖకృషి, ఈ అనుకూలత ఎంతకాలమో మరే నియోజకవర్గంలోను లేదేమోనని పిస్తుంది.

కోవూరు ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట; ఇప్పుడు కాంగ్రెస్ ఉక్కుకోట. గత పర్యాయం వేమారెడ్డి వెంకురెడ్డిగారు 8 వేల మెజారిటీతో గెలిచారు. ఇప్పటి వరకే అప్పుడూ ఒక కమ్యూనిస్టు, ఒక స్వతంత్రుడు వుండినారు. ఆ ఎన్నికలోనేని రెండు మూడు ముఖ్య అనుకూలాలు పెళ్ళకూరుకు లభించాయి. మొదటిది – కమ్యూనిస్టులు చాచావు దినాలా తీసినట్లే. వాళ్ళంతే శేంర్లోకూడా మోజులేదు. రెండవది: అనంవాళ్ళు హృదయపూర్వకంగా రామచంద్రారెడ్డిగారికి చేస్తున్నారు. మూడవది–గునుపాటి, మేగోరె, కాటం రెడ్డి వెంకటరామిరెడ్డి... ఒక్క రేమిటి అందరూ చాల 'సిన్సియర్'గా పనిచేస్తున్నారు కోవూరు నియోజకవర్గంలో కోవూరు టవుణ్ ఎప్పుడూ కాంగ్రెస్‌కు కొంత బలహీనత. అటువంటిది నియోజకవర్గంలో కోవూరే మొదటిదిగా వస్తుందా అనిపిస్తుంది. టవుణ్‌లోని ముస్లింలు సమావేశమై పెళ్ళకూరుకు చేయడానికి నిర్ణయించుకున్నారట. రామచంద్రారెడ్డి అందరి సహకారాన్ని పొందగలిగాడు; మంది అనుకూలతను తెప్పుకో గలిగాడు. రామచంద్రయ్యలో–ఇంకే కాంగ్రెస్‌వాదిలో లేని ప్రత్యేకత – పేదసాదల్లోకూడా కలసి పోతాడు; అన్న అక్క అంటూ గుడిసెల్లో కూడా దూరిపోతాడు. ఆది అతనికి ఎన లేని లాభాన్ని చేకూర్చుతుంది.

రామచంద్రారెడ్డి ఎంత కార్యసాధకుడో – ఈ సందికలోన జనవాణి శీర్షికలో (2 వ పేజి) శ్రీ గంగవరపు తిరుపతి నాయుడుగారి బాబు చదివితే తెలుస్తుంది. అంతబాకులేని, స్వంతంకాని, అధికార పార్టీకాని, ప్రభుత్వంలో వట్టులేనప్పుడే అంతగా చేయగలిగినప్పుడు, ఇప్పుడు కోవూరుకు ఇంకెంత సేవ చేయగలడో వూహించుకోవచ్చు.

* * *

ఆల్లూరు నియోజకవర్గంలో గత పర్యాయం పాపిరెడ్డిగారు 19 వేల మెజారిటీతో గెలిచారు. తిల్లాలో ఇంకే అభ్యర్థికీ అంత మెజారిటీ రాలేదు. ఈ సారి దశరధ రామరెడ్డిగారూ మొదటి వారుగానే వస్తారు. దశరధరామరెడ్డిగారి వంటి అందరికీ అమోదయోగ్యుడైన అభ్యర్థి ఈ నియోజకవర్గంలో ఇంకొకరంశరేమో!

గురు శిష్యులిద్దరూ ఒక్కసారి లూరెల మూకుడులో పడడం విశేషమేమరి!

* * *

నెల్లూరులో జండాలు, తోరణాల దర్శనం నిన్న నేడు ప్రారంభమైంది; అంటే ఎలక్షన్ వాతావరణం ప్రవేశించిందన్నమాట. 1967 లో నెల్లూరు హోరాహోరీగా వుణ్ణింది. ప్రతి అడుగు ప్రతిఘటనగా, పోరాటంగా వుణ్ణింది. కాంగ్రెసు, జనసంఘము, రెండు కమ్యూనిస్టుపార్టీలు గత పర్యాయం పోటీలో వుండినాయి. జనసంఘం మాధవరావుకు కాంగ్రెస్‌లోని ఒక వర్గం- బలమైనవర్గం తీవ్రంగా పనిజేసింది. అటువంటప్పుడే జనసంఘం లెఫ్టకమ్యూనిస్టు అభ్యర్థిపైద 1855 ఓట్లతో గెల్చాడు! దీన్నిబట్టే జనసంఘం అసలు బలమెంతో తెలుస్తుంది. వాళ్లు అదంతా తమ బలమే

- వెంకటగిరిలో వెంకటస్వామిరెడ్డివర్గం ఓరేపల్లికే చేస్తున్నది
- అల్లూరు–కోవూరు గురుశిష్యుల విజయం గ్యారంటీ అయింది!
- గూడూరులో కనపడేది, కనపడనిది!

ననుకున్నారు. ఈసారి తెలుస్తుంది గణమైన బలం.

గత పర్యాయం జనసంఘము, కాంగ్రెసుకు కలసి 28921 ఓట్లు వస్తే; కెప్టన్-రైతు కమ్యూనిస్టులకు కలసి 22235 వచ్చాయి. కాంగ్రెస్‌లో అవాటి విద్రోహబుద్ధి, ఆ గందరగోళపు వాతావరణం ఈనాడు లేదు; పైగా ఇందిరాగాంధీ, అపూర్వ బలంవుంది. ఇవేగాక నెల్లూరు సీటు ఫలితానికి కర్తలనుకునే వాళ్ళకే ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిత్వం వచ్చింది. అప్పటికి ఇప్పటికి కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడిపాయ్యాయి. ఈసారి రైట్ కమ్యూనిస్టు అభ్యర్థిలేదు; ది. ఎం. కె. లాంటి వారికెవరికైనా చేసుకోవచ్చు. ఈ అన్ని కారణాలు కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలం. అందువల్లే వెంకటరెడ్డిగారు మంది మెజారిటీనే పొందగలుగుతారని పరిశీలకుల అభిప్రాయం.

వీమైనా నెల్లూరు పౌరులు డి. ఎం. కె. ను మాత్రం మద్రాసుకు తరమాలని అభ్యుదయవాదుల ఆకాంక్ష.

* * *

గూడూరు పరిస్థితి వీడుచెప్పమంటారు? శ్రీనివాసులురెడ్డి అధ్వాన్న అయ్యాడు; అంటే ప్రచారంలో, ఓటర్లను కలసుకోవడంలో ముందు మిగిలాడన్న మాట. టిక్కెట్ గొడవ లేదుకాబట్టి, అయనకు ట్రైం కలసివచ్చింది. అదీకాక శ్రీనివాసులురెడ్డికి ఎక్షన్ దృష్టిదాలకాలంనుండివుంది; అందువల్ల అయన తన కార్యకలాపాలంతా ఆ మార్గంలోనే నడుపుకొంటూ వచ్చాడు.

శారదాంబపక్షంగా ఇంకా ప్రచారము, కృషి ప్రారంభం కాలేదనే చెప్పాలి. ఎం. పిల్ ఎ శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి వెళ్లలో తిరుగుతున్నాడు; జనార్దనరెడ్డి రేపో ఎల్లుండో దిగబోతున్నాడు; టవుణ్ మీదకూడా కేంద్రీకరించి తిరుగుతున్నారు. ఒకవారం తర్వాతకాని పిల్లకృషి ఫలితం కనపడదు.

గూడూరు టవుణ్‌ను 1967లో చూచిన వారు ఇప్పుడుచూస్తే, కారదాంబ సోదెలోకి కూడా రాదనే అభిప్రాయానికి రావడం సహజం. అప్పుడు ఒకగోడ రామచంద్రారెడ్డిది, ఇంకోగోడ సిద్దయ్యనాయుడిది; ఒక తోరణం అయనిది, ఒక తోరణం ఈయనిది; ఒకజండా సైకిలుది, ఇంకో జండా కాడెద్దులది. మంది 'పెన్షన్' వుండేది. ఇవ్వడో! – అన్ని గోడలా త్రీనివాసులు రెడ్డివే. ఇంక కారదాంబ పేరు వ్రాయాలంటే ప్రజల హృదయాల్లో తప్ప గోడలమీద మాత్రం అంగుళం చోటు కూడా లేదు. అందువల్లే ఒకటి కండికి కనపడుతున్నది, ఇంకోటి కనపడడం లేదు.

గూడూరు నియోజకవర్గ ఫలితాన్ని నిర్ణయించేది గూడూరు టవుణ్. టవుణ్‌లో ఒక బలమైనవర్గంవికమై త్రీనివాసులురెడ్డికి చేస్తున్నదట. ఎన్. వి. కృష్ణారెడ్డి బయటకు రాలేదటకాని, వెంకట రామరెడ్డిమాత్రం త్రీనివాసులురెడ్డికితోడుగా చేస్తున్నాడు. టవుణ్‌లోని ఇతర వర్గాల్లో దీని ప్రభావం తీవ్రంగా వుండవచ్చునని

—కొరవ 6 (ఎ) వ పేజీలో



నేను-

మీవాణ్ణి; మీ సమస్యలు, మీ బాధలు తెలిసినవాణ్ణి; మీమధ్య మనలినవాణ్ణి.
నాలుగుదశాబ్దాల రాజకీయజీవితంలో ప్రజాభ్యుదయంకోసం, సోషలిస్టు సమాజస్థాపనకోసం-
హీనుల, దీనుల, రూడులేని గూడులేని నిర్భాగ్యుల అభ్యున్నతికోసం కృషిచేసినవాణ్ణి.

మీరు-

నన్ను అభిమానించినవారు; అప్తులుగా ఎంచినవారు;
మీ సమస్యల పరిష్కార బాధ్యత నాపై వుంచినవారు–

మనం-

"సోమశిల" ను సాధించుకోవాలి; బీడు పొలాలను సస్యశ్యామలం చేసుకోవాలి.
ఇందిరాగాంధి అభ్యుదయ విధానాలను మనకు అందుబాటయ్యేట్లు చూచుకోవాలి.
అందుకోసం నిరంతరం, నిర్విరామంగాకృషిచేయగల్గాలి.
తగినప్రాతినిధ్యంతో సమస్యలను ప్రతిబింబించాలి; ప్రతిధ్వనించాలి.

అందుకే నేను మీ ప్రతినిధిగా ఎన్నిక కాగోర్తున్నాను.


ఆత్మకూరు నియోజకవర్గప్రజానీకం 5–3–72 తేది

ఏనుగు గుర్తుపై ముద్రవేసి

నన్ను గెలిపించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మీవాడు,

జి. సి. కొండయ్య



(6 వ పేజీ నుండి)

చెప్తున్నారు సాధారణంగా బల మైన, పలుకుబడి కలిగిన, ఒకకులమో, వర్గమో ఏకమైతే; తక్కినవారిలో 'రియాక్షన్' వస్తుంటుంది. పూర్వం కమ్యూనిస్టులకు బలం చేకూరిందన్నా, మొన్న పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో అనూహ్యమైన అనుకూలత ఏర్పడిందన్నా దీనివల్లనే. ఇంతలో ఒక బలహీన అభ్యర్థికి ప్రతిరేకంగా, ధనము-పలుకబడి కలిగినవారు ఏకమైనారంటే – ఆ వ్యతిరేకత మరింత స్పష్టంగా వుంటుంది. గూడూరు మొట్టమొదటి మునిసిపల్ ఎన్నికల్లో అటువంటి పరిస్థితే కలిగింది; దాని ఫలితం అందరికీ తెలుసు. అటువంటి వాతావరణం యిప్పుడుకూడా ఏర్పడుతుందా-చూడాలి!

శ్రీ వేమూరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పుకుంటారుదాంబ విజయం నిస్సందేహమని. ఆయనేకాదు, ఇంకా చాలమంది ఆ విధంగానే చెప్తున్నారు. బయటకు కనపడని పరిస్థితి కాబట్టి, అనుకూల ప్రతికూలాలను గూర్చి చెప్పగలిగినవారు స్థానికులు మాత్రమే. అందువల్లనే మేము గూడూరులో కాంగ్రెస్ విజయాన్ని అనుమానంగా పరిగణిస్తున్నాము.

శ్రీనివాసులురెడ్డిగారు విజయం పొందవచ్చు; లేక కారదాంబే ఘనంగా గెలువవచ్చు అది వేరే విషయం. నల్లపరెడ్డివారు మాత్రం ఆత్మహత్యా సదృశంగా వ్యవహరించారని చెప్పక తప్పదు.

. . .

ఉదయగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చెంచురామయ్య గెలుస్తాడని, మంచి 'స్వింగ్' వచ్చిందని, స్వతంత్రపార్టీ అభ్యర్థి స్వంత వూళ్ళోనే పెద్దదిబ్బ వుందని - మొన్ననే ఆ నియోజకవర్గంలో తిరిగివచ్చిన ఒక కాంగ్రెస్ నాయకుడు చెప్పాడు. ఆయన అభిప్రాయమది. కాని ఇతరుల వర్తమానం వేరు విధంగా వుంది. చూడాలి. అందువల్లనే దీన్ని మేము అనుమానం లిస్టులోనే చేర్చుతున్నాము.

. . .

రాపూరులో నుబ్బుల వెంకటరత్నానికి ప్రజాభిప్రాయం అత్యంత అనుకూలంగా వుంది. ఎవరిని పలకరించినా, ఎవరిని కదిలించినా– వెంకటరత్నంనాయుడు పేరే వినబడుతుంది. అతను మంచివాడు, యోగ్యుడనే సదభిప్రాయం సర్వత్రావుంది. భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడుగా, అతను వ్యక్తి–వర్గ విచక్షత లేకుండా, నిష్పాక్షికంగా, వుదారంగా చేశాడనే సత్యాన్ని రాపూర్ప్రజలు మరచిపోలేదు. ప్రజాసేవారంగంలో వెంకటరత్నం రుజువర్తనుడనే కీర్తి వుంది. అతని అభ్యర్థిత్వానికి ఇవి ఎనలేని అనుకూలతను, లాభాన్ని చేకూర్చుతున్నాయి. అధికార అతనిమీద మితిమీరిన సానుభూతికూడా కనబడుతుంది. వీటన్నిటితోడు – చదువుకున్న వాడు, చైతన్యం గలవాడు, పొడిదుడుకులు లేనివాడు, కలుపుగోలు మనిషి, తమవాడైన వెంకటరత్నం తమ ప్రతినిధి అయితే, రాపూరుకు వ్యక్తిత్వం వుంటుందనే స్థానికాభిమానం ముమ్మరంగావుంది. ఇప్పుడు స్థానికశక్తి ఎన్నుకోలేకపోతే, తమ నియోజకవర్గానికి శాశ్వతదాస్యం తప్పదనే అభిప్రాయముకూడా గాఢంగావుంది. అందువల్లనే- విపరీత విస్మయకర పరిణామాలేమైనా సంభవిస్తేతప్ప– ఈసారి వెంకటరత్నం గెల్చితీరుతాడంటున్నారు. ఇది మేమంటున్న మాటకాదు; వెంకటరత్నం అభ్యర్థిత్వానికి ప్రతికూలుడైన ఒకనాయకుడు వెలిబుచ్చిన అభిప్రాయం.

కాకాణి రమణారెడ్డి పొదలకూరు సమితి ప్రాంతం వరకు సన్నిహిత సంబంధం వున్నవ్యక్తి స్నేహితులు, అభిమానులు వున్నవ్యక్తి అనుభవంగలవ్యక్తి. కాని అతని అభ్యర్థిత్వానికి వుండవలసినంత వూపు, ప్రోత్సాహకరమైన వాతావరణం కనుపించడమేలేదు. ఎప్పుడూ కాంగ్రెస్‌కు దేస్తు, ఇప్పుడు కాంగ్రెస్ వ్యతిరేకిగా మారడం ఈ అననుకూలతకు కారణమా? ఏమోమరి!

ఇక కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డిగారున్నారు. ఢిల్లీలోవుండే రఘునాథరెడ్డి, నెల్లూరులో వుండే మేగోరె, కావలి – నెల్లూరు విద్యార్థులు వగైరాలు తప్ప, స్థానికంగా ఈయన అభ్యర్థిత్వానికి ఇంతవరకు అసలు వస్తే దొరకలేదని చెప్పాలి. రఘునాథరెడ్డిగారు పర్యటించవచ్చు; బ్రహ్మానందరెడ్డి వగైరాలుకూడా తిరగవచ్చు; బయటనుండి వందలాది వర్కర్లు రావచ్చు; ధనవస్తు వాహనాల వసతి వుండవచ్చు; ర్యాలీలు గీలు నిర్వహించవచ్చు – కాని స్థానికంగా కొంతైనా పరిచయము, ప్రవేశము వుంటేనేకదా, తక్కిన ప్రదర్శనాల ప్రయోజనము, ప్రభావమూను! కృష్ణారెడ్డిగారి అభిప్రాయం ఇందిరాగాంధీ గాలి 25 శాతం ఓట్లు సంపాదించి పెడ్తుందని; ఇంకో 15 శాతం సులభంగా సంపాదించుకోవచ్చునని; గెలువవచ్చునని ఆయన ఆశాభావం. మధ్యంతర ఎన్నికల్లో వలె ఇందిరాగాంధీ ప్రభావం వుండేట్లయితే; కృష్ణారెడ్డి ఇంత శ్రమపడాల్సిన అవసరంలేదు; ఇంత ఖర్చు పెట్టాల్సిన అవసరం సైతంలేదు. రాపూరు ప్రజలను చూడాల్సిన అవసరమూలేదు! నెల్లూర్లో కూర్చున్నా ఢంకా బజాయించి గెలుస్తాడు!

కాని మాకు తెలిసినంతవరకు, మేము విన్నంతవరకు ఈ నియోజకవర్గంలోని ఓట్లు రెండు వర్గాలుగా చీలిపోయి వున్నారని, మూడో అభ్యర్థి ప్రసక్తే రాదని అంటారు. మున్ముందు ఈస్థానిక తత్వము, ఈ ముఠా తత్వము మరింత దృఢతరమవుతుందో; లేక ఇందిరమ్మ సుడిగాలే పాతను పతనంచేసి, కొత్తను ప్రవేశపెడ్తుందో చెప్పలేము. ఈ క్షణంలో మాత్రం ముగ్గురిలో కాంగ్రెస్ అభ్యర్థే మూడవవాడు!

ఇక్కడొకమాట చెప్పాలి – రఘునాథరెడ్డి వగైరా కేంద్రమంత్రులు, నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి రాపూరు నియోజకవర్గం మీద దాడిచేయబోతున్నారట. నెల్లూరు జిల్లాలో 11 నియోజకవర్గాలుంటే ఈ నాయకులందరికీ ఒక్క రాపూరే కళ్ళం పడడం, ప్రధానం కావడం, ప్రచారానికి రావడం విచిత్రంగావుంది. దారి పొడవునా వున్నవన్నీ పనికిమాలిన నియోజకవర్గాలని అనుకున్నారేమో, ఎక్కడో మారుమూల రాపూరుకు ప్రయాణం కట్టారు. ఈ పొత్తిక వైరి పెద్దలకు కాబట్టి సరిపోయింది!

. . .

ఆత్మకూరులో గెలుపు తమదేనంటాడు శ్రీ ఆనం సంజీవరెడ్డి కాని మేము వినడం జి. సి. కొండయ్యగారికి అనూహితమైన, అపూర్వమైన అనుకూలత ఎల్లెడలా వుందని. కొండయ్య అభ్యర్థిత్వం కొండయ్యనుండి వచ్చింది కాదు, ఆ తాలూకా ప్రజలనుండి వచ్చింది. అందువల్లనే కొండయ్య అభ్యర్థిత్వం అంత బలమైందైంది. డాక్టరు సుందరరామరెడ్డి, సమితి వుపాధ్యక్షుడు చెంచు ఓబులరెడ్డి, దేవిరెడ్డి నారాయణరెడ్డి – వగైరా వగైరా పెక్కుమంది, సంజీవరెడ్డికి ముఖ్యులైన వాళ్ళు, కొండయ్యకు పట్టుదలగా చేస్తున్నారు. గంగవరపు తిరుపతినాయుడు ప్రాభృతులు వుండనేవున్నారు. దువ్వూరు ఫిర్కాలోకూడా ఆశించని అనుకూలత వున్నదంటున్నారు. ఈనాడు కొండయ్య అభ్యర్థిత్వం నల్లేరుమీద బండి నడకగా వున్నదని చెప్తున్నారు.

కొండయ్యకు శ్రీహరినాయుడికి మధ్య పినుక్కు-దోమకు వున్నంత తేడావుంది. రాజకీయాల్లో, సేవలో, పౌరవలో, వ్యక్తిత్వంలో, అనుభవంలో– ఏ విషయంలో కూడా సామ్యతలేదు. పాత విషయాలెట్లా

● రాపూరు ప్రజాభిప్రాయం వెంకటరత్నానికి అనుకూలం

● ఆత్మకూరులో జి. సి. కొండయ్య గెలుస్తాడు; గెలవాలి!

● కావలిలో అయ్యపరెడ్డి-కొండపనాయుడుమధ్యనే పోటీ!

పోయినా; ఇటీవల కొండయ్య నిర్వహించిన పోషకుల వుద్యమం మహోజ్జ్వలమైంది. ఆత్మకూరు తాలూకావారు మరచిపోనిది. ఆ ఒక్క విషయానికైనా వారు కొండయ్యకు చేసితీరుతారు. నోరు, కలము, అంతస్తు కలిగిన కొండయ్య ఆత్మకూరు శ్రేయస్సుకు పోరాడైనా కాపాడగలుగుతాడు.

కొండయ్య కాంగ్రెస్ కాకుండాపోలేదు; తాను ఇందిరాగాంధీ నాయకత్వాన్ని శిరసావహిస్తున్నానని, కాంగ్రెస్ సిద్ధాంతాలతో ఏకీభవిస్తున్నానని ఆయన స్పష్టంగా చెప్తున్నాడు. ఈనాడు సోషలిస్టులు, అభ్యుదయవాదులని పిలువబడేవారందరి కంటే, ఎంతో ముందు, ఎన్నో దశాబ్దాలముందు అతివాదిగా వుండినవాడు కొండయ్య. శ్రీహరినాయుడుగారి కాంగ్రెస్ అనుబంధం కంటే, కొండయ్యది తక్కువేమీకాదు. అందువల్లనే ఏ కోణం నుండి చూచినా కొండయ్య అభ్యర్థిత్వమే అధిక్యమవుతుంది. ఆ సత్యాన్ని ఆత్మకూరు తాలూకావారు గుర్తిందారు.

కొండయ్య ఎన్నికగసర్తు ఏ సు గ ట. అతని స్వభావానికి, నడకకు అతికిపోతుంది. అనుకూలతలోకాని, ప్రతికూలతలోకాని కొండయ్య ఎంతో గంభీరంగా, హుందాగా వుంటాడు.

. . .

కావలిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నుబ్బులనాయుడు మంచివాడు; మెత్తనివాడు; నోట్లో నాలుకలేనివాడు. అందువల్లనే ఆయన అభ్యర్థిత్వం బలహీనమైపోయింది. అయ్యపరెడ్డి- కొండపనాయుడు మధ్యనే పోటీ. టపుణా అయ్యపరెడ్డికి అనుకూలంమట; కె.కె. లు, డి.కే. లు, డి.ఎల్. లు అందరు కట్టగట్టుకొని ఆయనకే చేస్తున్నారట. అయ్యపరెడ్డికి తూర్పు పల్లెల్లో కూడా బలం వుంది. కొండపనాయుడికి సమితి అధ్యక్షుడు యానాదిరెడ్డి అనుకూలంగా చేస్తున్నాడు. అంటే అటు బింజమూరు, ఇటు కావలి సమితి గ్రామాల్లో కొండపనాయుడికి ప్రాబల్యం దొరికినట్లే భావించాలి. అందువల్లనే అయ్యపరెడ్డి–కొండపనాయుడు అభ్యర్థిత్వాలు సమవృద్ధిలయినాయి. గెలుపు ఓటములు వీరిద్దరి మధ్యనే వుంటాయని జనశ్రుతి. మున్ముందు వాతావరణం ఎట్లా మారుతుందో చూడాలి

"నా పని
—నెరొలాక్ గుడి చేసే
పని ఏమిటంటే,
• ఎంతో తక్కువ ఖర్చులో మీ యింటిని మీరు
ఊహించిన మధురస్వప్నంగా తయారు చెయ్యటం,
• పెయింటర్ల పని తేలిక చెయ్యటం,
• పెయింట్ కంట్రాక్టర్ల చిక్కుల్ని తొలగించటం,
• ఇంటీరియర్-డెకొరేటర్లకి సహాయపడటం."



నెరొలాక్ వాడండి—ఆనందాన్ని పొందండి

అంబుజా
మోటారువర్క్సు
[స్పేర్ పార్ట్స్ సేల్స్ డివిజను]
సుబేదారుపేట - నెల్లూరు.
మోటారు స్పేర్‌పార్ట్స్ సేల్సుడివిజన్
ప్రారంభించినట్లు తెలుపుటకు సంతసించుచున్నాము.
మాకు తగిన ప్రోత్సాహమిచ్చి మా సేవలను పొందగలరని
ఆశించుచున్నాము.

నెల్లూరు వుచ్చట్లు

వివేకశీలుడు

అలగానిపాడు హత్యలో 14 మందికి జీవితఖైదు

అలగానిపాడు హత్యకేసులో 14 మంది ముద్దాయిలకు జీవితఖైదు విధిస్తూ; మిగతా 6 మంది మీద కేసు త్రోసివేస్తూ పస్టు అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ అమ్మదుల్లాసిద్దికి గారు 16 వ తేది తీర్పు యిచ్చారు. శ్రీరాం తిమ్మారెడ్డి యజమాని, ప్రముఖ వ్యాపారి ఎల్. వి. రమణారెడ్డి ఈకేసులో మొదటి ముద్దాయి. అలగానిపాడులో అతనికి, మునసబు వెంకటరామచంద్రారెడ్డికి పార్టీ. ఒకప్పుడు యిద్దరూ ప్రాణస్నేహితులు, యిప్పుడు బద్ధవిరోధులు.

ఆగస్టు 2 వ తేది వెంకటరామచంద్రారెడ్డి పార్టీమనిషి వింగి కోటయ్యను ఎల్. వి. రమణారెడ్డి పార్టీ ముద్దాయిలు తరిమి, అతను హోకూరువెంకమ్మఅనే ఆమె యింట్లో దూరితే, వీధిలోకిలాగి బరిసెలతో, గొడ్డళ్ళతో కొట్టి చంపారని; అడ్డమొచ్చిన అతని సోదరుడు వింగి గురవయ్యను, హోకూరు వెంకమ్మను కొట్టారని ప్రాసిక్యూషను కథనం.

నేరం జరిగిన రోజంతా తాను నెల్లూర్లోనే వున్నానని యల్. వి. రమణారెడ్డి 'ఎలిబీ' వాదించాడు. దొడ్ల శేషారెడ్డి, వెనరాబ్యాంకు వైస్ ప్రెసిడెంట్ బలాల్, ఇతరకం తాకు ప్రాక్టీషనరు యస్. బాలసుబ్రహ్మణ్యం, డాక్టరు స్వయంపాకుల రామమూర్తి, సోమవరపురమణారెడ్డి 'ఎలిబీ'ని బలపరుస్తు సాక్ష్యమిచ్చారు. జడ్జిగారు ఆ సాక్ష్యాలను నమ్మలేదు. రమణారెడ్డి ప్రోత్సాహంతోనే హత్య జరిగిందని తీర్పు నిచ్చారు.

శిక్షితులైన ముద్దాయిలు – యల్. వి. రమణారెడ్డి, గండవరపు శంకరరెడ్డి, గండవరపు వెంకురెడ్డి, విరదవోలు చంద్రశేఖరరెడ్డి, గండవరపు కృష్ణారెడ్డి, గండవరపువెంకటసుబ్బారెడ్డి, గండవరపుపుల్లారెడ్డి, ఎంపులారునాగయ్య, ఎంపులారు కృష్ణయ్య, అలగానిపాడు సర్పంచ్ వంద మూర్తి ఆదిశేషయ్య, కొప్పర్తి శ్రీరాములు, చేబోలు దినవెంకయ్య, చేబోలు రమణయ్య, చేబోలు సుబ్బరామయ్య.

కొన్నిహత్యలు సంచలనం కలిగించి నప్పటి కొన్ని తీర్పులుకూడా సంచలనం కల్గిస్తుంటాయి. 14 మందికి జీవితఖైదు విధింపుతీర్పు యింతదాకా నెల్లూరు చరిత్రలో లేదు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పి. పి. శ్రీ సి. రామకృష్ణ, లాయర్లు శ్రీ యస్. రంగనాథం, శ్రీ పి. వెంకటరత్నం; ముద్దాయిల పక్షంగా లాయర్లు శ్రీ వి. అనంతరామయ్య శ్రీ యం. సుందరాచారి, శ్రీ వి వి రమణారెడ్డి, శ్రీ యస్. యల్. వి. రమణారెడ్డి వాదించారు.

విధినిర్వహణలో మరొక దుర్మరణం

ట్రాఫిక్ యస్. ఐ సీతారామరెడ్డి వలె మరొక పోలీసు ఉద్యోగి విధినిర్వహణలో దుర్మరణం పాలయ్యాడు. నెల్లూరు రూరల్ యస్., ఐ. పి. రాఘవరావు- మరిద్దరు హెడ్‌కాన్‌స్టేబిల్స్‌తో 15 వ తేది తెల్లవారుఝామున దొంగరవాణా చేస్తున్నలారీలను పట్టుకోడానికి బుజబుజనెల్లూరువద్ద కాచుకొనివున్నాడు. ఇంతలో మద్రాసువైపు నుండి ఎ. పి. యు. 8179 లారి వచ్చింది. అందులో పెల్లిగ్రాఫ్ రాగిపీచెలు దొంగతనంగా చేరవేయబడుతున్నవనే అనుమానంతో రాఘవరావు ఆపబోయాడు. లారీ డ్రైవరు ఆపకుండా దబాయించి తొక్కాడు. అడ్డంపోయిన రాఘవరావు లారీక్రింద నలిగిపోయాడు.

రాఘవరావు వయస్సు 34 సంవత్సరాలు. చాలా పొమ్ముడని, డ్యూటీ మైండెడ్ వుద్యోగని పేరుంది. లారీల దుర్మార్గం విపరీతంగావుంది; అడ్డూ ఆపు లేకుండా వుంది. దొంగలారీలను పట్టుకో ప్రయత్నించేవాళ్ళు ప్రాణాలు తెగిందార్లి వస్తుంది. సీతారామరెడ్డి మరణించి సంవత్సరంకాలేదు; ఇంతలోనే ఈ దారుణం.

లారీ డ్రైవరు బలేషైనాను అరెస్టు చేశారు; దర్యాప్తు జరుగుతూంది.

మరణాలు

బళ్ళారి రామన, స్థానంలాంటి ప్రముఖులతో సమానుడుగా నటించి, హరిశ్చంద్ర పాత్రలో తనకు తానేసాటి అనిపించుకున్న మేటినటుడు, నెల్లూరీయుడు శ్రీ యస్. వి. కృష్ణమాచార్య 14 వ తేది మద్రాసులో మరణించారు. అయన వయస్సు 76సంవత్సరాలు. నెల్లూరుజిల్లా బోర్డుహైస్కూల్లో ఇంగ్లీషు టీచరుగా పనిచేసి రిటైరయ్యాడు. ఆరోజుల్లో కృష్ణమాచార్య నాటకాలకు మంచి పేరుండేది. పాత 'సంపూర్ణ రామాయణం' చిత్రంలో రావణుడుగాకూడా నటించాడట. ఈరోజుల్లో అం. వ్ర. నాటక అకాడమీ గుర్తింపుపొంది, ఆర్థిక సహాయం కూడా అందుకొంటుండినాడట. అయన కుటుంబానికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

* * *

వంగల్లు అదిశేషారెడ్డిగా అందరికీ పరిచితుడు, వంగల్లు రోడ్డులో రైతులకు, పేదలకు తలలో నాలుకవంటివాడు, స్నేహశీలి, సజ్జనుడు, చేతిడబ్బూ వదల్చుకొని ఊరి బాగుకోసం కాపత్రయపడేవాడు – శ్రీ నూకలపాటి అదిశేషారెడ్డి 6 వ తేది గుండెపోటుతో హఠాత్తుగామరణించారు. దిన్నవయస్సు పాపం- 48 ఏళ్ళు. శోకసముద్రంలో ముంచివున్న అయన భార్య, కుమార్తెకు మా సానుభూతి.

కావలి ఉపయెన్నిక

కావలి మునిసిపాలిటీ 13 వార్డు కౌన్సిలరు వి. బాకర్ మరణంవల్ల యేర్పడ్డ ఖాళీకి 13 వ తేది వుపయెన్నిక జరిగింది. పి. టోనప్ యెన్నికయ్యాడు. టోనప్ కు 444, యస్. కృష్ణమూర్తికి 242 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల రామాయణంలో యీ పిడకలవేటనుగూర్చి యెవరూ పట్టించుకున్నట్టులేదు.



ఆనం సంజీవరెడ్డి కుమారుడు సహజానందరెడ్డి, వేణుంబాక వీరరాఘవరెడ్డి కుమార్తె ఉష

గూడూరు రాజీనామా

16 వ తేది జరిగిన గూడూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో, చేర్మెన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారిచ్చిన రాజీనామా చర్చకువచ్చి, వాయిదా వేయబడింది. ఎన్నికల తర్వాత దాన్ని ఆమోదించవచ్చునని అనుకున్నట్టుంది.

శ్రీ సిద్ధారెడ్డి వెంకట రామారెడ్డి పోటీ లేకుండానే చేర్మెన్‌గా ఎన్నికావచ్చునని అంటున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పాతది వుట్టి 1-కి 900–00
,, (కొత్తది) ,, 610-00

ఇండ్ల స్థలములు అమ్మబడును

ఏ. సి. నగరు

ఎత్తైనభూమి, పండిసిళ్ళ వసతి, విస్తీర్ణమైన రోడ్డు. వివరములకు ఈ క్రింది వారిని విచారించండి:-

బండారు సరసమ్మగారు
మార్తంవారిసందు,
పగతులవారివీధి,
నెల్లూరు.

జవహర్ భారతి - కావలి

బి. ఏ. లో ఇంగ్లీషుమీడియం

మా కళాశాలలో ప్రథమ సంవత్సరపు బి. ఏ. క్లాసులో ఇంగ్లీషు మీడియం సెక్షన్ ఒకటి ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతించింది. ఇందులో చేరగోరు విద్యార్థులు వెంటనే ప్రిన్సిపాల్‌గారిని కలసుకోవలసిందిగా కోరుచున్నాము. ఆ విద్యార్థులకు ఇంగ్లీషులో 40% మార్కులు వచ్చివుండాలి.

మలిరెడ్డి పట్టాభిరామారెడ్డి
ప్రిన్సిపాల్.

ఆహ్వానము

అయ్యా, స్వస్తి శ్రీ విరోధికృతునామ సంవత్సర ఫాల్గుణ శు॥ దశమి బుధవారము 23-2-1972 తేది మధ్యాహ్నం గం. 1-30 మొదలు గం. 2-32 ల లోగా మిథునలగ్నమందు 12/958 చిన్నబజారు, నెల్లూరు-1 లో మాచే నిర్మించబడిన నూతన భవనమందు

'కామధేను సిల్క్స్'

(లక్ష్మీపూజ)

వ్యాపార ప్రారంభోత్సవము జరుపబడును. తాము విచ్చేయవలసిందిగా ప్రార్థన.

నెల్లూరు
15–2–72

ఇట్లు,
రాయవరపు శంకరయ్య,

తమ రాకకు ఎదురుచూచువారు:

రాయవరపు శంకరయ్య అండ్ సన్స్
కొంజేటి వెంకయ్య, మోహినిస్టోర్స్, నెల్లూరు
ద్వారకా, మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్
శ్రీ శ్రీనివాసా ఫైనాన్స్ కార్పొరేషన్, నెల్లూరు
ఆదూరు చలమయ్య అండ్ సన్, స్టోహౌస్‌పేట, నెల్లూరు.


కోర్టు ప్రకటన సవరణ

ఇదేవారం జిందా రైతు 10 వ పేజి మొదటికాలం ఆత్మకూరు దీ॥ ము॥ కోర్టు ప్రకటనలో దీ॥ ము॥ పోర్టు అని అచ్చు తప్పు పడినది. దానిని ఆత్మకూరు దీ॥ము॥ కోర్టుగని చదువుకోవలెను.

—మేనేజరు: జమీందారైతు.

జమీందారైతు

సంవత్సరం చందా	రు. 15–00
6 మాసములకు	రు. 8–00
ప్రతి	రు. 0–30



మణలి (మద్రాసు) లోని 65 కోట్ల మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌వారి ఎరువుల ఫ్యాక్టరీ

మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి

ఎం. ఎఫ్. కాంప్లెక్స్ 17 : 17 : 17 విడుదల

షా వాలెస్ & కంపెనీ లిమిటెడ్‌వారి

నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవం

మద్రాసు ఫర్టిలైజర్స్‌లిమిటెడ్‌వారి మణలి (మద్రాసు)ఫ్యాక్టరీలో కొత్తగా ఉత్పత్తిచేయబడిన 17 : 17 : 17 కాంప్లెక్స్ ఎరువును 19 తేది నెల్లూరు మునిసిపల్ ఛేర్మెన్ శ్రీ ఆనం వెంకటరెడ్డిగారిచే నెల్లూరులో మొట్ట మొదటగా విడుదల చేయగలుగుతున్నందుకు మిక్కిలి సంతసిస్తున్నాము. మద్రాసులో ఉత్పత్తి అయినందువల్ల ఈ కాంప్లెక్స్ ఎరువు తాజాగా వుండడమేకాకుండా; వరి, రాగి, సజ్జ, మిరప, అరటి, చెఱకు మొదలగు పైర్లకు అవసరమైన నత్రజని – భాస్వరామ్లము - పొటాష్‌లను సమపాళ్ళలో అందించి, అధిక దిగుబడికి దోహదం చేస్తుంది.

ఈ సందర్భంలోనే షావాలేస్ అండ్ కంపెనీ లిమిటెడ్‌వారి నెల్లూరు ప్రాంతీయ కార్యాలయానికి నెల్లూరు జిల్లాపరిషత్ ఛేర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతున్నారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలు ఈకార్యాలయంక్రింద వుండగలవు.



ఎం. ఎఫ్. కాంప్లెక్స్ 17:17:17 ను నెల్లూరులో విడుదలచేస్తున్న శ్రీ ఆనం వెంకటరెడ్డి (మునిసిపల్ ఛేర్మెన్ - నెల్లూరు)

శ్రీ కె. ఎస్. రెడ్డి

ఫీల్డ్ ఆఫీసరు –ఎం. ఎఫ్. ఎల్.

మూడు పదిహేడుల కాంప్లెక్స్ ఎరువు విడుదల, షావాలెస్ ప్రాంతీయకార్యాలయ ప్రారంభోత్సవము ఈ మూడు జిల్లాల, రైతాంగం మిక్కిలిగా సంతోషింపదగిన అంశాలు. ఈ జిల్లాల్లో వంటల అభివృద్ధికి ఇవి రెండూ దోహదకారులని మా అభిప్రాయం.

మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌వారి మణలి (మద్రాసు) ఫ్యాక్టరీ దక్షిణాది వాలుగు రాష్ట్రాలకు; ముఖ్యంగా మద్రాసుకు అనుకొనివున్న నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు వరప్రసాదమే అవుతుంది.

ఈ జిల్లాలకు వుమ్మడిగా కాంప్లెక్స్ ఎరువులు, యూరియా సరఫరా కావడమే కాదు; అవి కాజాగా వుండడం లాభదాయకం. మణలి ఫ్యాక్టరీనిగూర్చి వివరించేముందు, 17:17:17 కాంప్లెక్స్ ఎరువు గుణవిశేషాలనుగూర్చి, పైర్లకు దాని అనుకూలాలనుగూర్చి రెండుమాటలు చెప్తాము.

ప్రతిపైరుకు నత్రజని (N), భాస్వరామ్లము (P), పొటాష్ (K) ముఖ్య పోషక పదార్థాలుగా అవసరమనేది శాస్త్రజ్ఞులు నిర్ణయించడమేకాదు, ఇప్పుడు ప్రతి రైతుకు తెలిసిందే. ఈ మూడు పదార్థాలలో ఏది లోపించినా ఫలితం సరిగా వుండదు. ప్రతిపైరు భూమిలోని నత్రజని, భాస్వరామ్లము, పొటాష్‌లను తీసుకొంటుంది. ఆ తీసుకొనబడిన సత్తువలను మనం తిరుగా భూమికి చేర్చకపోతే, కొద్దికాలంలోనే భూమి నిస్సారమై ఆశించిన ఫలితాలు రావు. ఉదాహరణకు: వరి పైరు ఒక ఎకరం భూమినుండి 14 కిలోల నత్రజనిని, 9 కిలోల భాస్వరామ్లమును, 27 కిలోల పొటాష్‌ను గ్రహిస్తుంది. అధిక దిగుబడినిచ్చే వంగడాలైతే మరింత ఎక్కువగా గ్రహిస్తాయి. అందువల్ల భూమి పట్టబడిన ఈ పదార్థాలను తిరుగా రసాయనిక ఎరువుల రూపంలో పూరింపబడాలి. ఏ ఒక్కటి వేసినా లాభంలేదు; మూడూ వేయాలి. మూడు విడివిడిగా వేసేబదులు, కాంప్లెక్స్

—కాలమ VI పేజీలో



మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌వారి మణలి ఫ్యాక్టరీలో ఉత్పత్తిఅయిన 17:17:17 కాంప్లెక్స్ మొదటి బస్తాను విడుదల చేస్తున్న మేనేజింగ్ డైరక్టరు శ్రీ జె. పి. వివర్ (ఆ).

మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్‌వారి

ఎం. ఎఫ్. కాంప్లెక్స్ 17 : 17 : 17 విడుదల

షావలెస్ & కంపెనీ లిమిటెడ్‌వారి

నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవ

శుభసమయమున

మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము

M/s. శ్రీ రామకృష్ణా లారిట్రాన్స్‌పోర్టు
డోర్. నెం. 36, ఆచారప్పా వీధి
మద్రాసు-1
ఫోన్: 21894.

విజయ ఫర్టిలైజర్స్
ఎరువుల వ్యాపారం
ప్రొప్రయిటర్లు: ఎం. రామిరెడ్డి, కె. తిరిపాలు.
తిప్పవరప్పాడు
ఫోన్: గూడూరు 320

రైతుడిపో
ఎరువుల వ్యాపారం
(బస్‌స్టాండువద్ద)
నాయుడుపేట.
ఫోన్: (పి. సి. ఓ.)

ఎం. శంకరరెడ్డి
ఎరువుల వ్యాపారం
పార్లపల్లి (కోవూరు తాలూకా)

బసిరెడ్డి రమణారెడ్డి
ఎరువుల వ్యాపారం,
నవాబుపేట - నెల్లూరు.
ఫోన్ 1110.

కృష్ణా ఫర్టిలైజర్సు
(గాంధీపార్కు సమీపం)
కోవూరు
(నెల్లూరుజిల్లా) ఫోన్: 81

నరేంద్ర ఫర్టిలైజర్స్,
FERTILIZER DEALERS,
9-20-17 రైల్వేస్టేషన్‌రోడ్డు,
కావలి

The Indukurpet Cooperative Rural Bank Ltd.,
INDUKURPET (Nellore Dt.)
PHONE: 36.

నేరళ్లరాజారావు & కంపెనీ.,
ఎరువుల వ్యాపారం
ట్రంకురోడ్డు - కావలి ఫోన్: 89.

నారసింహా ఫర్టిలైజర్స్,
ఎరువుల వ్యాపారం
రాజుపాళెం
కోవూరుతాలూకా — నెల్లూరుజిల్లా

పెండేల లక్ష్మీనారాయణ & కం.,
పేడూరి నటరాజయ్య & కం.,
ఎరువుల వ్యాపారం
ట్రంకురోడ్డు - కావలి

ఎస్. రాఘవరెడ్డి & కంపెనీ
ఎరువుల వ్యాపారం
స్టోహవున్‌పేట, - నెల్లూరు
ఫోన్: 1071

శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్
షావలెస్ డీలరు,
విశువూరు
ప్రా: కొల్లి దశరథరామిరెడ్డి, సుబ్రహ్మణ్యాచారి.

మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌వారి
కాంప్లెక్స్ 17 : 17 : 17
విడుదల సందర్భముగా
మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌వారికి
మా శుభాకాంక్షలు
ది నెల్లూరు డిస్ట్రిక్ట్
కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్
నెల్లూరు-2.
ఎం. ఎఫ్. కాంప్లెక్స్ ఎరువులు 17 : 17 : 17 మరియు 14 : 28 : 14:యూరియా, మా నెల్లూరు,గూడూరు,సూళ్లూరుపేట, కావలి, కొడవలూరు బ్రాంచీలలో లభిస్తాయి.
సి.హెచ్. సుబ్బరామయ్య, మేనేజరు.
ఆనం భక్తవత్సలారెడ్డి, ప్రెసిడెంటు.

ఎరువులలో పెట్టిందిపేరు ఎం. ఎఫ్. కాంప్లెక్సు

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో
షావాలెస్ కంపెనీవారి కృషి

గత పదిహేను సంవత్సరములుగా ఎరువుల సరఫరాలో షావాలెస్ కంపెనీ దినదినాభివృద్ధి చెందుతూ ఈనాడు దక్షిణ భారతదేశములో అగ్రస్థానము అందుకొనుచున్నదని తెలుపుటకు మిక్కిలి సంతోషించుచున్నాము.

1957 సంవత్సరంవరకు షావాలెస్ కంపెనీవారు, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో మిశ్రమ ఎరువుల అమ్మకము జరుపుతూ వచ్చినారు. ఆ తర్వాత సూపరు ఫాస్ఫేటు ప్రవేశ పెట్టి తద్వారా వ్యవసాయదారులకు, ఎరువుల వ్యాపారస్తులకు చాల సన్నిహితులయినారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో నీటి పారుదల సౌకర్యములు ఎక్కువగా లేకపోయినా 1963 నాటికి ఎరువుల వ్యాపారములో ఒక ప్రత్యేకస్థానము పొందగలిగినారు. అప్పటికి సంవత్సరమునకు కొన్ని వందల టన్నులుమాత్రమే అమ్మకము చేయుచుండిన షావాలెస్ కంపెనీ 1964 నుండి వేల టన్నులు అమ్మకము చేసింది. 1964 సం. నుండి ఎరువుల వ్యాపారములోను, ఎరువుల వాడకములోను ఎన్నియోమార్పులు జరిగినవి. అంతవరకు నత్రజని, భాస్వరాములతో మూడవ పోషక పదార్థమగు పొటాష్ అధిక దిగుబడులకు అవసరమని ప్రదర్శన క్షేత్రములద్వారా ప్రచారము చేయబడినది. దీనికనుగుణముగా షావాలెస్ కంపెనీ, నత్రజని, భాస్వరామ్లము పొటాష్ పోషకపదార్థములుగల ఎరువును, ఉత్తరోత్తర వ్యవసాయరంగములో అతిముఖ్యపాత్ర వహించగలదని గ్రహించి 1967 లో భారీఎత్తున ఎరువుల నిర్మాణానికి పూనుకున్న మద్రాసు ఫర్టిలైజర్సు (భారతీయ అనుబంధసంస్థ)వారు తయారుచేయు ఎరువులను అమ్మకము చేయుటకు ఒప్పందము చేసుకొని, గురుతర బాధ్యత వహించినది. 1970-71 నాటికి మద్రాసు ఫర్టిలైజర్సువారి ఫ్యాక్టరీ ఎరువుల వుత్పత్తి ప్రారంభించు లోపుగా ఈ కాంప్లెక్సు ఎరువులను ప్రవేశపెట్టుటకు అమెరికా నుండి 14—14—14, 12—24—12, 15—15—15 మరియు 14—28—14 దిగుమతిచేసి అమ్మకము కావించినారు. ఈ పైచెప్పిన కాంప్లెక్సుఎరువులనుప్రవేశ పెట్టుటకుగాను షావాలెస్ కంపెనీవారు, వారి వ్యాపారస్తులు, మరియు మద్రాసు ఫర్టిలైజరువారు చాల శ్రమపడినారని చెప్పుట అతిశయోక్తి కాదు. ఈ ప్రవేశ పెట్టుటలో కార్యక్రమము రూపొందించిన ప్రకారము 1971 నాటికి వ్యవసాయదారులలో NPK ఎరువులు వాడకము చేయుటలో చైతన్యము కలిగించడనుట నిర్వివాదాంశము. ఈ



శ్రీ వి. విశ్వేశ్వరరావు
(రీజనల్ సేల్సు ఎగ్జిక్యూటివ్ షావాలెస్ – నెల్లూరు)

కృషిలో షావాలెస్ కంపెనీవారు, వారి వ్యాపారస్తులు ఎన్ని ఇబ్బందులకు లోనైననూ, వారి లక్ష్యమును సాధించగలిగినారు.

నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో 1967సం॥నుండి వ్యవసాయ పట్టభద్రులైన సిబ్బందితో Crash Programme ల ద్వారా, ప్రదర్శన క్షేత్రములద్వారా పల్లెపల్లెకు పోయి, వ్యవసాయదారులకు ఈ కాంప్లెక్సు ఎరువులగురించి తెలియచేస్తూ అమ్మకములను అభివృద్ధి చేయగలిగినారు. ఈ కార్యక్రమములలో మద్రాసు ఫర్టిలైజర్సువారు తమపూర్తి సహకారము నివ్వడం ముదావహం.

మద్రాసు ఫర్టిలైజర్సువారి కార్యక్రమములు

మద్రాసు ఫర్టిలైజర్సువారు నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలలో ప్రత్యేక ప్రదర్శనక్షేత్రములు యేర్పాటు చేసినారు. ఈ ప్రదర్శన క్షేత్రములకు చుట్టుప్రక్కలకల వ్యవసాయదారులను ఆహ్వానించి వారికి NPK యెరువుల వాడకములవలన అధిక దిగుబడిని యెలాసాధించ వచ్చునో తెలియచేసినారు. పలుచోట్ల వ్యవసాయదారులకు కార్యక్రమములను యేర్పాటు చేసి, అధిక దిగుబడి పొందడంలో వ్యవసాయదారులు అనుసరించ వలసిన పద్ధతులను, తీసుకొనవలసిన చర్యలను ప్రబోధించి, NPK యెరువుల వాడకమును అధికముచేయుటకు నిర్విరామంగా కృషి చేసినారు. షావాలెస్ కంపెనీవారి సిబ్బంది మద్రాసు ఫర్టిలైజర్సువారు రూపొందించిన కార్యక్రమములు జయప్రదమగుటకు పూర్తిగా సహకరించినారు. ఈ కార్యక్రమములేకాక సినిమాలద్వారా, ప్రచారశకటములద్వారా మద్రాసుఫర్టిలైజర్సు, షావాలెస్ కంపెనీవారు MF కాంప్లెక్సు యెరువుల అమ్మకమును అధికము చేసినారు.



షావాలెస్ ప్రాంతీయ కార్యాలయ ప్రారంభకులు
శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి
(ఛైర్మన్ – జిల్లాపరిషత్ – నెల్లూరు)

N. K. మిశ్రమ ఎరువులు (స్టార్ టాప్)

గత రెండు సంవత్సరములుగా దుక్కిలో వుపయోగించు NPK కాంప్లెక్సు సూపర్‌ఫాస్ఫేటు యెరువులేకాక, పంట మీద నత్రజని- పొటాష్ కల మిశ్రమఎరువులను ప్రవేశపెట్టినారు. ఇది షావాలెస్ వారి ప్రత్యేకత. ఈ N-K మిశ్రమ యెరువు అద్భుతంగా పనిచేసినదని రైతులు చెప్తున్నారు. కేవలం నత్రజని యెరువులే వాడుటకన్న నత్రజనితోపాటు పొటాష్ కలిసిన మిశ్రమయెరువు వాడుట వలన అధికదిగుబడులను సాధించ వచ్చునని ప్రదర్శన క్షేత్రములద్వారా ఋజువైనది. ఈ స్టార్‌టాప్ యెరువులను వాడినవారు అధికపంటను సాధించినారని తెలుపుటకు యెంతయో సంతసించుచున్నాము.

భూసార పరీక్ష

ఈ మూడు జిల్లాలలో 1971 సం॥ నుండి భూసారపరీక్షలకు ప్రత్యేక కార్యక్రమములను రూపొందించి, షావాలెస్ కంపెనీవారు, తమ సిబ్బంది ద్వారా, వ్యాపారస్తులద్వారా దరిదాపుగా నాలుగు వందల మట్టి నమూనాలను వివిధ ప్రాంతాలనుండి సేకరించి మద్రాసు ఫర్టిలైజర్సు వారిచే అధునాతనంగా నిర్మింపబడిన భూసార పరీక్ష కేంద్రమునకుపంపి ఫలితములను వ్యవసాయదారులకు అందచేయగలిగినారు. ఈ భూసార పరీక్ష ఫలితాలననుసరించి, సలహాలనుపాటించిన వ్యవసాయదారులు, అధిక లాభమును పొందినట్లు వార్తలుఅందినవి. ఈ కార్యక్రమములను యింకా విస్తృతపరచి షావాలెస్ కంపెనీవారు తమ వ్యాపారస్తులద్వారా వ్యవసాయదారులకు ఇంకనూ యెక్కువగా సహాయపడాలని ఆకాంక్షిస్తున్నారు.

ప్రాంతీయ అవసరములననుసరించి ఎరువులు గ్రామములకుకూడా అమ్మకందారులద్వారా సరఫరా చేయుచున్నారు. 1971 సం॥లో దరిదాపుగా నెల్లూరు ప్రాంతములో 20,000 టన్నులు సరఫరా చేసినారు. 1972 సంవత్సరం నాటికి కనీసము 30,000 టన్నుల ఎరువులు సరఫరా చేయుటకు నిశ్చయించినారు. ఈ గురుతర బాధ్యత జయప్రదము కావలయునన్న వ్యాపారస్తులు, మద్రాసు ఫర్టిలైజరు వారి సహకారము ఎంతయో అవసరము.

బ్యాంకులద్వారా ఋణ సహాయము

గత సంవత్సరములో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాద్వారా వ్యాపారస్తులకు పరపతి సౌకర్యములు ఏర్పాటుచేసి వ్యాపారస్తులకు కంపెనీవారు సరఫరా చేయు ఎరువులను అధికముగా అమ్మకము చేయుటకు వీలుకలిగించినారు. ఇదియేకాక తమ వ్యాపారస్తులద్వారా రైతులకు పరపతి సౌకర్యములు కలిగించుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

కల్తీ ఎరువులు

షావాలెస్ కంపెనీకి సంబంధించినంతవరకు వారు సరఫరాచేయు ఎరువులలో కల్తీ జరుగకుండా వుండుటకు, వారిసిబ్బంది ద్వారా తగుశ్రద్ధ తీసుకొని, వ్యవసాయదారులలో నమ్మకము ఏర్పడుటకు దోహదం చేశారు.

ఈ కంపెనీవారు భవిష్యత్తులో బృహద్పథకములను రూపొందించి వ్యవసాయదారులకు సహకరించవలెయునని కుతూహలపడుచున్నారు. దీనికి నాందిగా నెల్లూరులో నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల ప్రాంతీయ కార్యాలయమునకు ఈనెల 19వ తేదినాడు ప్రారంభోత్సవము జరుగచున్నది. కార్యాలయము జయప్రదముగా నడచుటకు మీ సహాయ సహకారాలు, శుభాకాంక్షలు సంపూర్ణంగా వుండగలవని ఆశిస్తున్నాము.

—

ఎం. ఎఫ్. –విశేషాలు, విశిష్టతలు

- మద్రాసు ఫర్టిలైజర్సువారి కర్మాగారం ఇండియాలోకెల్ల అత్యంత ఆధునికమైంది; పెద్దది. 65 కోట్ల రూ. ల పెట్టుబడితోనిర్మించబడింది.
- ఈ ఫ్యాక్టరీలో రోజుకు 885 టన్నుల యూరియా, 1100 టన్నుల ఎన్. పి. కె. కాంప్లెక్సు ఎరువుల వుత్పత్తి జరుగుతుంది. రోజూ 36 వేలబస్తాలు అమ్మకానికి విడుదలవుతాయి.
- సంవత్సరానికి ఎం. ఎఫ్. ఎల్. వ్యాపారం ఎంతోతెలుసా?— 75 కోట్ల రూపాయలు!
- ఎం. ఎఫ్. కాంప్లెక్సు ఎరువులలోని పోషక పదార్థాలన్నీ నీటిలో కరిగే రూపంలో వుంటాయి. ఎన్. పి. కె. లో అన్ని సమపాళ్లలో వుంటాయి. పైరుకు కావలసిన పోషక పదార్థాలను అందిస్తాయి. ప్రతిబస్తాలో, ప్రతి గుళికలో (గ్రాన్యూల్)సస్యపోషక పదార్థాలు సమపాళ్లలో వుంటాయి.
- ఎం. ఎఫ్. కాంప్లెక్సు ఎరువులో కల్తీచేయడం కష్టం; పైరుమీద చల్లడం తేలిక; శ్రమ, ఖర్చు తక్కువ.

షా వాలెస్ & కంపెని లిమిటెడ్‌వారి
నెల్లూరు రీజియన్ ప్రారంభోత్సవ సందర్భముగా
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
★ ★ ★ ★
మద్రాసు ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
రీజినల్ ఆఫీసు,
44, శాంతినగర్ – హైదరాబాదు-28.

పొలానికి బలం, రైతుకు లాభం–ఎం.ఎఫ్. కాంప్లెక్సు

మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌వారి

ఎం. ఎఫ్. కాంప్లెక్స్ 17 : 17 : 17 విడుదల

షావలెస్ & కంపెనీ లిమిటెడ్‌వారి

నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవ

శుభసమయమున

మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము

ఎడ్లపల్లి గోవిందుశెట్టి
ఎరువుల వ్యాపారం
స్టోకహవున్‌పేట – నెల్లూరు
ఫోన్: 352.

ఓరియంటల్ ఫర్టిలైజర్స్,
ఎరువుల వ్యాపారం
స్టోకహవున్‌పేట, - నెల్లూరు
ఫోన్: 918

చాముండీశ్వరి ఫర్టిలైజర్స్,
ఫర్టిలైజర్ డీలర్స్,
జెమ్స్‌గార్డెన్, నెల్లూరు
ఫోన్: 1001

నాయుడు దశరథరామరెడ్డి అండ్ కంపెనీ,
ఎరువుల వ్యాపారం
తోటపల్లిగూడూరు
ఫోన్: 28.

జి. వెంకయ్య
ఎరువుల వ్యాపారం
మైపాడు
(ఫోన్: పి. సి. ఓ.)

కొమ్మూరు రాజయ్య
ఎరువుల వ్యాపారం
పొదలకూరు
ఫోన్: 23

కె. సుబ్రహ్మణ్యం
ఫర్టిలైజర్ డీలర్
స్టోకహవున్‌పేట, నెల్లూరు-2.
ఫోన్: 763.

ఆర్. వి. రమణయ్య,
[Fertiliser Dealer,
స్టేషన్‌రోడ్డు - గూడూరు
ఫోన్: 473.

గంధి పుల్లయ్య
ఎరువుల వ్యాపారం
గూడూరు
ఫోన్: 460.

రాజా రమణయ్య అండ్ సన్స్.
ఫర్టిలైజర్ డీలర్స్
స్టోకహవున్‌పేట,
నెల్లూరు–2 ఫోన్: 755.

పెద్దిశెట్టి సత్యనారాయణ,
ఎరువుల వ్యాపారం
గూడూరు — ఫోన్: 340

డి. సి. రామయ్యాచెట్టి & సన్స్,
FERTILIZER DEALERS
ట్రంకురోడ్డు, నాయుడుపేట
ఫోన్: 25.

మహమ్మద్ మస్తాన్ అలి & సన్స్
ఫర్టిలైజర్ డీలర్స్,
వెంకటగిరి
(ఫోన్: పి. సి. ఓ.)

బంగారు పంటలకు, భూసారవృద్ధికి ఎం. ఎఫ్. కాంప్లెక్స్

మద్రాసు ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి

ఎం. ఎఫ్. కాంప్లెక్సు 17:17:17 విడుదల

షా వాలెస్ & కంపెని లిమిటెడ్‌వారి

నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవ శుభసమయమున

మా శుభాభినందనలు

పచ్చిపులుసు రోశయ్య,
ఎరువుల వ్యాపారం
ట్రంకురోడ్డు, కావలి

శ్రీ వెంకటేశ్వర అండ్ కంపెనీ,
FERTILIZER DEALERS
ఐచ్చిరెడ్డిపాళెం
PHONE: 27.

శ్రీనివాస ఫర్టిలైజర్స్,
ఎరువుల వ్యాపారం
రాజుపాళెం, కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా

ఇ. మునిరత్నంచెట్టి అండ్ సన్స్
ఫర్టిలైజర్ డీలర్స్
శేషాద్రిరామవీధి, చిత్తూరు.
ఫోన్: 684.

శ్రీ మహారాజ ఫర్టిలైజర్స్,
చర్చిస్ట్రీట్, చిత్తూరు.

జెక్కా చెంగయ్యచెట్టి అండ్ సన్స్,
ఎరువుల వ్యాపారం
కొంపిచర్ల

జి. చెన్నకేశవులునాయుడు,
Fertiliser Dealers
బంగారుపాళెం (చిత్తూరుజిల్లా)

పి. కుమారస్వామినాయుడు,
ఫర్టిలైజర్ డీలర్స్
నాంపల్లి, బి.పాళెం P.O.
చిత్తూరుజిల్లా.

శ్రీ లక్ష్మీనారాయణ అండ్ కం.,
ఎరువుల వ్యాపారం
బి. కమ్మపల్లిరోడ్డు, మదనపల్లి.

పద్మ ఫర్టిలైజర్స్
ఎరువుల వ్యాపారం,
ఐచ్చిరెడ్డిపాళెం
ఫోన్: 41.

విజయ ఫర్టిలైజర్స్,
బంగారువీధి,
చిత్తూరు.

జి. నాగలింగయ్య
ఎరువుల వ్యాపారం.
పలమనేరు
(చిత్తూరుజిల్లా)

బి. రవీంద్రనాథగుప్త,
FERTILIZER DEALERS,
మహల్.
(చిత్తూరుజిల్లా)

కె. షరీఫ్‌సాహెబు,
ఫర్టిలైజర్ డీలరు,
నదం.
(చిత్తూరుజిల్లా)

కె. కొండారెడ్డి,
ఎరువుల వ్యాపారం
ప్రొద్దుటూరు
ఫోన్: 108.

శ్రీరామా ట్రేడర్స్,
ఫర్టిలైజర్ డీలర్స్,
ప్రొద్దుటూరు

కొప్పరపు బాలసుబ్బయ్య
ఎరువుల వ్యాపారం
ప్రొద్దుటూరు
ఫోన్: 271

బి. పి. గురివిరెడ్డి అండ్ సన్స్,
ఫర్టిలైజర్ డీలర్స్
ప్రొద్దుటూరు,
ఫోన్: 97.

లక్ష్మీనరసింహ ట్రేడింగ్ కంపెని,
FERTILIZER DEALERS,
ప్రొద్దుటూరు.
ఫోన్: 278.

లక్ష్మీనరసింహ మెన్యూర్ మిక్చర్సు అండ్
ఫర్టిలైజర్స్, కడప,
ఫోన్: 740.

లక్ష్మీ వెంకటరమణ ఫర్టిలైజర్స్,
ఎరువుల వ్యాపారం, బద్వేల్.

తేర్ల లక్ష్మీనరసింహులుశెట్టి,
ఫర్టిలైజర్ డీలర్స్
నగరివీధి, కాళహస్తి ఫోన్: 273.

పి. సుబ్రహ్మణ్యంశెట్టి & కంపెనీ.,
ఫర్టిలైజర్ డీలర్స్,
టి. టి. డి. ఆఫీసురోడ్డు, తిరుపతి ఫోన్: 222.

పద్మావతి జనరల్‌స్టోర్స్
ఎరువుల వ్యాపారం
టి: టి. డి. ఆఫీసురోడ్డు, తిరుపతి.

యలవల వెంకటసుబ్బయ్యచెట్టి &
రాజగోపాలచెట్టి,
FERTILIZER DEALERS,
కడప. ఫోన్: 434.

శ్రీ వెంకటరమణ ఫర్టిలైజర్సు,
వెంగలత్తూరు (వయా) పిచ్చాటూరు.
(చిత్తూరు జిల్లా).

మంచి ఎరువునకు మారుపేరు– ఎం. ఎఫ్. కాంప్లెక్సు

'నక్షత్రం' మార్కు సూపర్‌ఫాస్ఫేటు, స్టార్‌టాప్ (ఎ. కె.)
మిశ్రమ ఎరువులను వాడి అధికోత్పత్తిని సాధించండి
SHAW WALLACE

ప్రారంభోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

రూపంలో వేసినందువల్ల ప్రతిమొక్కకు సమపాళ్ళలో అందుతాయి.

ఎం. ఎఫ్. కాంప్లెక్సు 17:17:17 ప్రాధాన్యత, ప్రాముఖ్యత దీనిని బట్టి తెలిసికోవచ్చు. 17:17:17 లో ఎన్.పి. కెలు రసాయనికముగ మిళితమైవుంటి, పూర్తిగా నీటిలో కరిగి, పైరుకు వెంటనే పూర్తిగా అందజేస్తుంది. ఇదే ఎం. ఎఫ్ కాంప్లెక్సుల విశిష్టత. 100 కిలోల 17 : 17 : 17 ఎం. ఎఫ్. కాంప్లెక్సు వల్ల 17 కిలోల నత్రజని, 17 కిలోల భాస్వరమ్ము, 17 కిలోల పొటాష్ – మొత్తం 51 కిలోల సత్తువ పైరుకు లభిస్తుంది. ఇది వరి, రాగి, సజ్జ, మినప, అరటి, చెరకు వగైరా పైర్లన్నిటికి సంజీవినివలె పనిచేసి, అద్భుత ఫలితాలనిస్తుందనడం అతిశయోక్తి కాదు.

ఇక ఈ కాంప్లెక్సు ఎరువులను తయారు చేసే మణలి ఫ్యాక్టరీ - దేశంలో పెద్ద దే కాదు, అనేక విధాల విశిష్టమైంది. మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్ ప్రభుత్వ సంస్థ. ఈ సంస్థ 1966 డిసెంబరు 8 తేది భారత ప్రభుత్వ-'అమొకో' (ఇండియా) సంయుక్త



శ్రీ కె. ఎస్. రెడ్డి
ఫీల్డ్ ఆఫీసరు – ఎం. ఎఫ్. ఎల్.

యాజమాన్యాన ఏర్పడింది. 65 కోట్లరూపాయల మణలి ఫ్యాక్టరీకి 1967 జనవరి 6 తేది ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పునాది రాయి వేసింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అతి శీఘ్రంగా పూర్తిచేయబడి, 1971 అక్టోబరు 20 తేదినుండి వుత్పత్తి ప్రారంభించింది. అంతవరకు కాంప్లెక్సు ఎరువులను విదేశాల నుండి దిగుమతి చేసుకొని, పంపకం చేస్తుండిన ఎం. ఎఫ్., తన స్వంత ఫ్యాక్టరీలో వుత్పత్తిచేసి, నాలుగైదు మాసాలలోనే ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామాలకు కూడా షావాలెస్‌వారిద్వారా చేరేట్టు చేయగలిగింది. అపూర్వమైన ఈ కృషికి ఎం. ఎఫ్. వారిని, షావాలెస్‌వారిని అభినందించితీరాలి.

మణలి ఫ్యాక్టరీలో మూడు యూనిట్లు వున్నాయి ఇవి అమ్మోనియా, యూరియా, కాంప్లెక్సు ఎరువులను వుత్పత్తి చేసే యూనిట్లు. రోజుకు అమ్మోనియా 750 టన్నులు, యూరియా 885 టన్నులు, 17 : 17 : 17 - 14 : 28 : 14 కాంప్లెక్సు ఎరువులు 1100 టన్నులు ఈ ఫ్యాక్టరీలో వుత్పత్తి అవుతున్నాయి. అంటే సంవత్సరానికి యూరియా 2 లక్షల 15వేల టన్నులు; కాంప్లెక్సు 3లక్షల 75 వేల టన్నుల ఎరువులు వుత్పత్తి అవుతాయన్నమాట. ఎం. ఎఫ్ వారి యెరువులు ఆంధ్రప్రదేశ్‌లో షావాలెస్ అండ్ కంపెనీ లిమిటెడ్ ద్వారాను, స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారాను రైతులకు పంపకం జరుగుచున్నది. హైదరాబాదులో ఎం. ఎఫ్. ఎల్. ప్రాంతీయ కార్యాలయం నెలకొల్పబడి పని చేస్తున్నదికూడా.

మద్రాసు ఫర్టిలైజర్సువారు ఎరువులను వుత్పత్తిచేయడమేకాదు, వ్యవసాయదార్లకు ఇతర అనేక విధాల సేవచేస్తున్నారు. అందులో ముఖ్యమైంది భూసార పరీక్ష కార్యక్రమం–షావాలెస్ డీలర్లద్వారా మట్టి నమూనాలను రైతులనుండి సేకరించి లేబొరేటరీకి పంపబడుతున్నది; 20రోజులలోనే ఫలితాలు తెలియజేయబడతాయి. భూమిని బట్టి ఏ పైరు వేయాలి, ఏఏ ఎరువులు ఎంతెంత ఎప్పుడువేయాలి అనేది సిఫారసు చేయబడుతుంది. రైతాంగానికి ఎం. ఎఫ్.ఎల్. చేస్తున్న అమోఘమైన సేవఇది. ఇదేకాక చలనచిత్రాలద్వారా, ప్రదర్శన క్షేత్రాల ద్వారా, సాహిత్యంద్వారా రైతాంగంలో ఆధునిక వ్యవసాయ శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందింపజేయుడానికి నిరంతరం కృషి చేస్తున్నది.

కర్షకసేవే ఎం. ఎఫ్. ఎల్. ఆశయం. రైతులకు అవసరమైన యూరియా, కాంప్లెక్సు యెరువులను సకాలంలో సులభంగా సరఫరా చేయాలనేది వారిలక్ష్యం. ఇక ఎం. ఎఫ్. ఎల్. వారి సేవాసహాయాలను పూర్తిగా వినియోగించుకొని లాభపడడం ఆంధ్ర రైతాంగ ధర్మం.

నెల్లూరు, చిత్తూరు, కడప
జిల్లాలలోని

షావాలెస్
సేల్సు ప్రతినిధులు

నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలలోని షావాలెస్ కంపెనీ సేల్సుప్రతినిధులపేర్లు, అడ్రసులు దిగువ ఇవ్వబడినవి. వ్యాపారనిమిత్తంకాని, వ్యవసాయసలహాలకుకాని వారితో సంప్రదించి వారి సలహాలు పొందవచ్చును.

(1) వి. విశ్వేశ్వరరావు,
రీజినల్ సేల్సు ఎగ్జిక్యూటివ్.

(2) జి. శివాజి,
ఏరియా సేల్సుమన్.

(3) ఎం. జె. ఆంథోని,
సేల్సుమన్.

(4) బి. చంద్రశేఖరరెడ్డి,
ఫీల్డ్‌మన్,
పైనలుగురి అడ్రసు:
షావాలెస్ & కంపెనీ లిమిటెడ్,
గాంధీనగర్
P. B. NO. 56.
నెల్లూరు-1.

(5) ఎ. రాధాపతి,
సేల్సుమన్.
C/O శెట్ల లక్ష్మీనరసింహులుశెట్టి,
ఫర్టిలైజర్ డీలర్సు,
తేరువీధి, కాళహస్తి.

(6) ఎస్. సుబ్బరాయులు,
సేల్సుమన్,
13/1/3 రంగాచారివీధి,
హైరోడ్డు, చిత్తూరు.

(7) ఎ. శేషతల్పసాయి,
సేల్సుమన్,
C/O బాలాజి ఫర్టిలైజర్సు,
P. B. NO. 19,
కడప.

(8) జి. రామయ్య
ఫీల్డ్‌మన్, వసంతపేట,
ప్రొద్దుటూరు (కడపజిల్లా)

(9) పి. సి. ఎస్. రాజు,
ఫీల్డ్‌మన్,
C/O బాలాజి ఫర్టిలైజర్సు,
పుత్తూరు (చిత్తూరుజిల్లా)

రామ ఫర్టిలైజర్సు,
ట్రంకురోడ్డు, కోవూరు

బాలాజి ట్రేడర్సు,
ఫర్టిలైజర్ డీలర్సు,
కడప. ఫోన్: 631.

బాలాజి ఫర్టిలైజర్సు,
తిరుపతిరోడ్
పుత్తూరు ఫోన్: 324

కె. వెంకటస్వామిపిళ్లై
ఎరువుల వ్యాపారం,
3/803, నెహ్రూరోడ్
కాళహస్తి

ఎం. కృష్ణయ్యనాయుడు,
ఎరువుల వ్యాపారం
రాయచోటి.



మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్‌వారు
ఎం. ఎఫ్. కాంప్లెక్సు 17:17:17
విడుదలచేయు సందర్భములో మా హృదయపూర్వక శుభాకాంక్షలు

షా వాలెస్ & కంపెని లిమిటెడ్
మద్రాసు-1.

రీజినల్ ఆఫీసు: గాంధినగర్, నెల్లూరు-1.

ఆంధ్రప్రదేశ్ అంతటా అన్ని ఎం. ఎఫ్. ఎల్. ఉత్పత్తులకు మార్కెటర్లు.

రాపూరు నియోజకవర్గ సోదరీ సోదరులారా!



మన ఇల్లు మనమే చక్కబెట్టుకోవాలి -
మనకాళ్లపైనే మనం నిలబడగలగాలి-
పరాయివారి పెత్తనం సాగనివ్వరాదు!

నువ్వుల వెంకటరత్నంనాయుడు మనవాడు

ఎల్. ఎం. బి. లో తనకు లభించిన స్వల్పావకాశాన్ని
నీతి నిజాయితి, నిలకడ నిష్పాక్షికతలతో నిర్వహించినవాడు-
మన అందరి మన్ననలను పొందినవాడు.

వెంకటరత్నంనాయుడికి
సైకిల్ గుర్తుమీద ముద్రవేయడం

మనకు మనం ఓటిచ్చుకోవడమే! —రాపూరు ఓటరు.





శ్రీమతి శారదాంబ

గూడూరు నియోజకవర్గంలో

కాంగ్రెస్ అభ్యర్థికి

అఖండవిజయం చేకూర్చాలి!

గూడూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ సంస్థ శ్రీమతి శారదాంబగారిని నిర్ణయించింది. బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ప్రధాని ఇందిరాగాంధీ అభిమతానుసారం ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుగారు మన నియోజకవర్గానికి శారదాంబను నిర్ణయించారు. శారదాంబ జిల్లాలో ఏకైక మహిళా ప్రతినిధి. బలహీనవర్గాల ప్రతినిధి. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి నరసింహారావుగారల ప్రతినిధి. అటువంటి శారదాంబకు ఘనవిజయాన్ని చేకూర్చడం మన ధర్మం, మనకు గౌరవం; గూడూరు తాలూకా అభ్యుదయానికి అది అవసరం.



ఆవు-దూడ గుర్తుమీదనే
మీ ముద్ర

పోలింగు 8-3-72

వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఎం. ఎల్. ఏ.

చిన్న ఇస్మాయిల్ పరిశీలన, పరిశోధన

పిసిసి జాబితాలో ఎన్ని పేర్లువస్తాయో ఎవరెవరివి వుంటాయో!

పి సి. సి. మళ్ళీ ఇంకొక అబ్జర్వర్‌ను పంపింది. సి. ఐ. డి. పనిచేయడానికి నియుక్తుడైనవాడు కాబట్టి ఈయన్ను వటీ లకుడనికాకుండా, పరిశోధకుడనడం బాగుంటుంది. ఈయన పేరూ ఇస్మాయిలు. పిసిసి ప్రెసిడెంటు పెద్ద ఇస్మాయిలుగా, ఈ యన్ను చిన్న ఇస్మాయిలుగా అనుకొందాం. ఈ పరిశోధకుడ్ని, అందర్ని కలసుకొని, అన్ని నియోజకవర్గాలు తిరిగి పొయ్యాడట.

ఈయనవని – కాంగ్రెస్ అభ్యర్థుల మీద పోటీచేస్తున్న కాంగ్రెస్‌వాదులను నిలబెట్టిన కాంగ్రెస్ వారెవరు, మద్దతిస్తున్న వెవరు వగైరా వివరాలన్ని సేకరించి పిసిసికి నివేదించడం. తనకు అప్పగించబడిన ఈ పనిని ఈ చిన్న ఇస్మాయిల్ సంతృప్తికరంగానే నిర్వర్తించాడని కర్ణాకర్ణిగా వినబడుతున్నది.

దాదాపు 20 మందిని కాంగ్రెస్ విద్రోహులుగా చిన్న ఇస్మాయిల్ తన నివేదికలో పేర్కొన్నట్టు చెపున్నారు. ఆ ఇరవై మంది ఎవరైంది పేర్లుమాత్రం తెలియలేదు. అధికారయుతంగా వెల్లడికాకపోవచ్చుకాని, మన వూహకందనివిమాత్రంకాదు. ఆ ఇరవై మందిలో నాయకులనేవాళ్ళుకూడా వున్నారట; అనాయకుల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగావుండేవారుకూడా వున్నారట. కాంగ్రెస్ అభ్యర్థులకు పోటీలు పెట్టినవారెవరు, పనిచేస్తున్నవారెవరు అని తెలిసికోడానికి, ఆ కొసనుండి ఈ కొసవరకు తిల్లా అంతా తిరగవలసిందే; నెల్లూరులో కూర్చొని చెప్పవచ్చు. ఆ లెక్కలుతీస్తే ఆ జాబితాలో చేరకుండా దిగిలేవారెవరు? వాళ్ళందరిని కాంగ్రెస్‌నుండి బహిష్కరిస్తే, అందులో దిగిలేవారెవరు?

నెల్లూరు తిల్లాలో ఇప్పటివరకు మిగ్గురు మాత్రం కాంగ్రెస్‌నుండి తొలగించబడ్డారు– నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నువ్వుల వెంకటరత్నంనాయుడు, కటారి మునుస్వామి. కాంగ్రెస్‌కు రాజీనామాగోకి గాంధీతరహా మొహన పారేసి పోటీచేసే వాళ్ళను తొలగించేదేందో విచిత్రంగావుంది. అనలు తిరుగుబాటు చెయ్యాలనుకున్నవాళ్ళు అన్నిటికీ తెగించేగదా చేస్తారు. అదీకాక అరేళ్ళపాటు తొలగించడం, ఆర్నెల్లుకాక ముందే చేర్చుకోవడం కాంగ్రెస్‌కు సంబంధించి షరా మామూలైపోయింది. అందువల్ల క్రమశిక్షణకు సంబంధించిన హెచ్చరికలు, వత్తరువులు వినోదకరమైన ఒక ప్రహసనమై పోయాయి.

పిసిసి పరిశీలకుడు శ్రీ ఇస్మాయిల్ అడ్వాక్ కమిటీ చేర్మెన్ శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిని గూర్చిమాత్రం తన నివేదికలో గొప్పగా ప్రశంసిస్తూ వ్రాశాడట. ప్రశంసలకు గునుపాటి పూర్తిగా అర్హుడే. జిల్లాలోని కాంగ్రెస్‌వాదుల్లో నిష్కపట చక్రవర్తి అయన. కుట కుత్సితం, మర్మం మోసం తెలియని మంచిమనిషి అయన. అంతరంగికంగా మానవ సహజమైన అభిమానాలు, దురభిమానాలు అయనలోకూడా వుంటేవుండవచ్చుకాక; వున్నా బయటకు కక్కేసి,మనసును తేలికపరచుకొని, వ్యక్తిరేటికికూడా అరమరలులేకుండా నిండుహృదయంతో పనిచేసే తత్వం అయనది. అటువంటి నిర్మల హృదయుడు కాబట్టే కోవూరులో వెంకటరామరెడ్డిచేత విత్తిడా చేయించి, పెళ్ళకూరు ప్రశంసలకు పాత్రమయ్యేట్టు అయనకు పనిచేస్తున్నాడు. జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థులందరూ అయన అభ్యర్థులే. ఇచ్చిన పదవికి మచ్చతేకుండా మాన్యతకూర్చాడు శ్రీ రామచంద్రారెడ్డి. పరిశీలకుడు ఇస్మాయిల్ అయన్ను ఆకాశానికి ఎత్తి వ్రాశాడంటే ఇదితంగానేవుంది.

ఇక మిగిలినవారిని పేర్లువెట్టి ఒక్కొక్కరి విషయం చర్చిస్తే దిక్కుతోస్తుంది. ద్రోహం చెయ్యలేదని ఒకరిద్దరిపేర్లు చెప్తే, తక్కిన వాళ్ళు చేస్తున్నారని చెప్పుకుండానే చెప్పి నట్టనవుతుంది. ఎందుకొచ్చినగొడవ! ఇంతకూ పిసిసి క్రమశిక్షణ జాబితాలో ఎంతమంది పేర్లురాతోతాయో, వాళ్ళు ఎవరెవరుగా వుండబోతారో గదా! —మా రా. వ.



గునుపాటి రామచంద్రారెడ్డి కుమారుడు పద్మనాభరెడ్డి, వేణుంబాక వీరరాఘవరెడ్డి కుమార్తె అరుణ– వధూవరులతో వియ్యంకులు కూడా వున్నారు.



అదాల శంకరరెడ్డి కుమారుడు రామవరెడ్డి, రావూరు సుబ్బారెడ్డి కుమార్తె అరుణ.

ఉదయగిరి నియోజకవర్గ ఓటరు మహాశయులకు


కాంగ్రెస్ అభ్యర్థి పి. చెంచురామయ్య విజ్ఞప్తి



సోదర సోదరీమణులారా!

8–3–72 తేదీ బుధవారం జరుగనున్న

ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా మీ అందరి
అండదండలతో, పెద్దలఆశీర్వాదముతో, పోటీచేయుచున్నాను.



దయచేసి మీ పవిత్రమైన ఓటుముద్రను

ఆవు–దూడ గుర్తుమీద వేసి

అత్యధిక మెజారిటీతో నన్ను గెల్పించప్రార్థన

తమ సేవాభిలాషి

పి. చెంచురామయ్య (కాంగ్రెస్ అభ్యర్థి)


రాపూరు నియోజకవర్గ ఓటరు మహాశయులకు

కాకాణి రమణారెడ్డి విజ్ఞప్తి



ఓటరు మహాశయులకు,

రాపూరు అసెంబ్లి నియోజక వర్గానికి ఇండిపెండెంటు స్థానిక అభ్యర్థిగా నేను పోటిచేయుచున్నాను. గత పన్నెండు సంవత్సరములుగా నేను సమితి అధ్యక్షుడిగా, మీ అందరి ఆదరాభిమానములతోటి ప్రజాసేవ చేయుచున్నాను. ఇలాగే యింకా యెక్కువగా మీసేవ చేయుటకు రాష్ట్రస్థాయిలో మనప్రాంతపు అవసరములను తీర్చుటకు నన్ను మీప్రతినిధిగా యెన్నుకొనవలెనని మిమ్ములను ప్రార్థించుచున్నాను. కాబట్టి మీ పవిత్రమైన ఓటును నాకిచ్చి యితోధికముగా ప్రజాసేవచేయు మహద్భాగ్యము నాకు కల్పించవలసినదిగా, హృదయపూర్వకముగా అభ్యర్థించుచున్నాను.



మరచిపోకండి


"త్రాసు గుర్తుపైనే మీ ఓటుముద్ర"

స్థలమునొసంగిన దాత: బత్తినేని మురహరిరావుగారు, మలిచేడు, రాపూరుతాలూకా

సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి

మంగళగిరి నానాదాస్ గారికి





ఆవుదూడ గుర్తుమీద

మీ ఓటుముద్ర వేయప్రార్థన.

పోలింగు తే **8-3-72** ది బుధవారం

Space: Donated by "Poorna Biscuit Factory," Nellore



వివాహమునకు–ముందు–వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీ వ్యాధి ఏ రకమైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, (మదీనా వాచ్ కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

మల్లె, కస్తూరి మొక్కల ఫలితములను లీజుకిచ్చుటకు

టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నెం. 7/71-72

నెల్లూరు జిల్లా, కోవూరుతాలూకా, కోవూరుయందు 5 ఎకరముల విస్తీర్ణంలో మల్లె, కాగడా మరియు కస్తూరి మొక్కల ఫలితమును (పుష్పాలను) ఒక్క సంవత్సరమునకు లీజుకిచ్చుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఈ క్రింది సంతకముచేసినవారిచే 28-2-72 తేది సాయంకాలం 3 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంకాలం 4 గంటలకు హాజరయిన టెండరు దార్లు లేక వారి అధికారముపొందిన ప్రతినిధుల సమక్షమున టెండర్లు తెరవబడును. టెండరు స్పెసిఫికేషన్ మరియు షెడ్యూలు 19-2-72 నుండి 25-2-72 వరకు డివిజనల్ ఇంజనీరు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సు, ఫతేఖాన్‌పేట, నెల్లూరువారి ఆఫీసు పనిచేయువేళలలో రూ. 5-15 లు చెల్లించి పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషన్‌లో తెలిపిన నిబంధనలకు అనుగుణంగా రాని టెండర్లు నిరాకరించబడును. ఎటువంటి కారణములు తెలుపకయే టెండర్లు నిరాకరించుటకు ఈ దిగువ సంతకముచేసినవారికి అధికారముకలదు.

బి. వెంకటేశ్వరరావు,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు
ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సు ఫోన్: 467.
ఫతేఖాన్‌పేట నెల్లూరు.

నాయుడుపేట గ్రామపంచాయతీ

వేలము నోటీసు

నాయుడుపేట గ్రామపంచాయతీ ఆఫీసువద్ద యీ క్రింది వేలముతేది 28-2-72 సోమవారము మధ్యాహ్నము 2-30 గంటలకు ప్రారంభమగును. వేలమునందు పాల్గొనదలచినవారు ధరావత్తును, ఆస్తిసర్టిఫికేటును కార్యనిర్వాహణాధికారివద్ద దాఖలుచేసి, వేలము షరత్తులకులోనై వేలమునందు పాల్గొనవలయును. వేలము షరత్తులు యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును.

నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	కూరగాయలమార్కెట్టునందు రుసుము వసూలుచేసుకొను హక్కు	1971-72	రూ. 100
2.	కూరగాయలమార్కెట్టుముందు కట్టబడియుండు కొట్లు వుపయోగించుకొను హక్కు	,,	రూ. 100 (ప్రతికొట్టుకు)
3.	మాంసముమార్కెట్టులో రుసుము వసూలు చేసుకొనుహక్కు	,,	రూ. 100
4.	బస్సుస్టాండువద్దగల మంగలిషాపుకొట్టు వుపయోగించుకొను హక్కు	,,	రూ. 100
5.	బస్సుస్టాండువద్ద రుసుము వసూలు చేసుకొను హక్కు	,,	రూ. 200
6.	బస్సుస్టాండువద్ద కాఫీహోటలు భవనమునందు హోటలుపెట్టివుపయోగించుకొను హక్కు	,,	రూ. 1000
7.	బస్సుస్టాండువద్దగల కొట్లు వుపయోగించుకొను హక్కు	,,	రూ. 200 (ప్రతికొట్టుకు)
8.	30-3-72 తేది నాయుడుపేటలో జరుగు గ్రంధోత్సవమునకువచ్చు అంగళ్ళవద్ద రుసుము వసూలుచేసుకొను హక్కు	,,	రూ. 20

యస్. శ్రీనివాసరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
నాయుడుపేట గ్రామపంచాయతీ.

ఎన్నికల (ర) చిత్రం

(9వ పేజీకొరవ)

పోటీ కొత్తకాంగ్రెసు, జనసంఘం మధ్యనే వుంటుంది. సోషలిస్టుపార్టీ పెద్ద ప్రతిపక్షంగా రావడానికి మాత్రమే ప్రయత్నిస్తూంది. కొత్తకాంగ్రెసు గట్టిపోటీ నెదుర్కునేరాష్ట్రాల్లో మధ్యప్రదేశ్ ముఖ్యమైంది.

బీహార్ యెన్నికల రంగం ఆసక్తిదాయకంగావుంది. కొత్తకాంగ్రెసు చీలికలు, అనైక్యత, అసంతృప్తి వింత పరిణామాలకు దారితీస్తున్నాయి. మాజీమంత్రులనేకులకు ఆపాటికూడా టికెట్లు ఇవ్వడంతో కార్యకర్తల్లో అసంతృప్తి చెలరేగింది. స్వతంత్రపార్టీ 250 మంది అభ్యర్థులను నిల్పింది. ఇక్కడ ముఖ్యంగా కులతత్వం రాజ్యంచేస్తుంది. ఇప్పాన్ మంత్రివర్గం ప్రజలమీద యెలాంటి ప్రభావం కల్గించలేకపోవడంవల్ల కొత్తకాంగ్రెసుకు కొంత అననుకూల వాతావరణం యేర్పడివుంది.

పోతే-యిక్కడ ఆసక్తికరంగా వుండబోయేవి. తారకేశ్వరిసిన్హాతో కొత్తకాంగ్రెస్ యువతి అనసూయ జస్వాల్ పోటీ; మహామాయప్రసాద్‌సిన్హా పాతకాంగ్రెసు అభ్యర్థి కృష్ణకాంత్‌సింగ్‌తో పోటీ. సోషలిస్టుపార్టీ నాయకులు కర్పూరి ఠాకూర్, రామానంద తివారీలకు గట్టి పోటీలు తగలలేదు.

కొత్తకాంగ్రెసు లిస్టు విమర్శలకు గురైంది. ఎన్నోమార్పులు వస్తాయని, కొత్తరూపం యేర్పడుతుందని ఆశించినవారికి ఆశాభంగమైంది. పాతుకపోయిన నాయకులకు నొప్పికగలనివ్వకుండా చేయడంలో కొత్తకాంగ్రెసు చాలామందిని నొప్పించింది. కొత్తకాంగ్రెసు 254, సి.పి.ఐ. 50, సి.యస్.పి. 14; పాతకాంగ్రెసు, జనసంఘం, సోషలిస్టుపార్టీలు దాదాపు తలా 280 స్థానాలకు పోటీచేస్తున్నాయి.

రాజస్థాన్ కొత్తకాంగ్రెసులిస్టులో చివరిక్షణాన కొన్ని మార్పులు జరిగాయి. కొందరు కాంగ్రెసు యం. పిలుకూడా లిస్టుపట్ల అసంతృప్తి వెల్లడించారు. అభ్యర్థుల యెంపికలో 'గైడ్ లైన్స్' పాటింపబడలేదని కొందరు ఆరోపించారు. చివరికి లిస్టు యే నాయకుణ్ణీ తృప్తిపరచలేదు. ముఖ్యమంత్రి బర్కతుల్లాఖాన్ టికెట్లు యిప్పిస్తానని వాగ్దానం చేసిన కొందరికికూడా రాలేదట. సుఖాడియా ముఖ్యానుచరులైనవారు చాలామందికి సున్నాచుట్టారు.

జనసంఘం, స్వతంత్రపార్టీ అధిక స్థానాలకు పోటీచేయడానికి తలపడ్డాయి. స్వతంత్రపార్టీ 150 స్థానాల్లో అభ్యర్థులను నిల్పింది. సోషలిస్టుపార్టీ 19 స్థానాలకు పోటీచేస్తుంది. మొత్తం స్థానాలు 184.

పాతకాంగ్రెసు గుజరాత్‌మీద తన బలాన్ని బాగా కేంద్రీకరిస్తూంది. స్వతంత్రపార్టీ 50, సోషలిస్టుపార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తున్నాయి. ఇక్కడ కొత్తకాంగ్రెసు, సి. పి. ఐ. ఎన్నికల పొత్తులేదు.

లోకవృత్తం

(3వ పేజీకొరవ)

వహిస్తే ఆసియాలో ఒక ఆశ్రయం తనకు వదిలంగా లభ్యమవుతుందని రష్యా రాజ్యాధినేతలు అభిప్రాయ పడటంలో అసంబద్ధ విషయం ఏమీలేదు. 'స్వామికార్యం' 'స్వకార్యం' కలిసినట్లవి!

బాంగ్లాదేశ్ అవతరణతో సోవియట్ యూనియన్ ఒక పెద్ద స్థానాన్ని దక్షిణాసియాలో పొందినది. దాని ఆధారంగా ఆగ్నేయాసియాలో తూర్పు ఆసియాలో రష్యా తన పలుకుబడిని వ్యాప్తిచేసుకొ దానికియత్నిస్తుంది.

ఆ రంగాన అది జపాన్, చైనాలను ఢీకొనవలసి వుంటుంది. తన సైబీరియా అభివృద్ధికి ఇదివరకే జపాన్ సాయం రష్యా పొందుతున్నది గనుక ఆ దేశం నుండి పెద్ద విరోధం వుండక పోవచ్చును. కాని చైనా దానిని సవాల్ చేస్తుంది. అప్పుడు బాంగ్లాదేశ్ – మలేషియా–సింగపూర్ ఇండోనేషియాలు కలిసి వర్తిస్తే, ఆసియా వాసులకు భవితవ్యం లేమగ్గా వుంటుంది. భారత్ ఇందుకు తోడైతే ఇంకా లేమగ్గా వుంటుంది.

దీని పరిణామం గమనించదగినది.

ఆసియాలో బాంగ్లాదేశ్ విజయం తదుపరి రాబోయే సంగతి కనిపెట్టి, భారతదేశంతో తాను సంబంధాలను పునః మంచిగా పెంచుకుంటానని అమెరికా అంటున్నది.

ఐతే ఇన్ని అనుభవాలైన తర్వాత అమెరికా రాజకీయాలను విశ్వసించి మనం నడుచుకోలేము. రష్యా నమయానికి మనకు అందజేసిన చేయూతకు సంతృప్తులము; అనప్పటికీ ఎల్లకాలం రష్యాకు ఒకేవిధంగా వర్తిస్తుందని మనంభావించలేము.

ఇప్పటి పరిస్థితిలో మనకు అమెరికాకంటే రష్యా దగ్గరకు వచ్చింది. అందులో సందేహంలేదు. అందుకని అమెరికా మనతో మంచిగా వుంటానంటే వద్దనము. కాని విశ్వసించలేము.

శివారెడ్డి పద్యాలు

పెళ్లకూరు దేవుడు పేదపూజకు

ఆంధ్ర ముఖ్యమంత్రి కలిమానపాత్రుండు
మాటసాగినోడు మంచివాడు
మధ్యరకమురైతు మనవాడు కాంగ్రేసు
పెళ్ళకూరు దేవుడు పేద్దజనులు.

కంటికొడవలంటె కష్టేది యీనేది
ఏమిలేదు దాంతో యేమిగాదు
గొడ్డుటెద్దు పట్టిగడ్డేసి తవుడేసి
మేతపెట్ట ఎవడు మేపుకాడు?

శివుదూడ అంటె అపేక్ష, సివంటె
అమిత మోజు, కాంగ్రెసంటె భక్తి
సినకొద్ది వోట్లు రాలిపోతాయి
వాడవాడ ప్రజలు చూడు రేపు!

గుర్ర్యకమ్మయేడ? గోదావరచియేడ?
కాకమేడ మద్దు కోకిలేడ?
కంకికొడవలేడ కాంగ్రేసు సంస్థేడ?
నాకలోకమేడ నక్కయేడ?

మాజీ గ్రూపు మటుమాయమైపొయ్య,
మాస్కా గూడటాట్లు మంచమెక్కి
నాలకాలమైంది, మూలల్లో దాగుంటె
అడుగుబడుగు దీంతో అభిరెడ్డి!

పాడివంటనిడ్చి పాలించు దైవమ్మ,
రైతుకూలి రామ రాజ్యమునకు
యిది పునాదిగోర యీ ప్రజాస్వామ్యాని
కావుదూత ప్రజకు అండనిడ!

చెప్పదగిన వ్యక్తి చేర్మేను వెంకన్న

రైతు కూలినాలి రాజ్యానికధినేత
కల్పభూరుహమ్ము కార్మికులకు
చెప్పదగినవ్యక్తి చేర్మేను వెంకన్న
సవ్యసాచి కార్యసాధకుండు!

ఎల్లదిశలబ్యాంకె నెల్లూర జిల్లా ప్ర
శస్తి, పెరిగె టౌనుబస్తి తోట
అనమోరికతన, ఆ సగ్గనత్యాన్ని
తరతరాల ప్రజలు మరువబోరు!

కె. కె. పి. సి మంత్రికి
సిసిపోదు వెంకురెడ్డి తిరిపమడిగితే
దోసిలియొగ్గితె కాదనే
మాసిపోవడుమష్టివోట్లు మాటకుచెపతా!

బస్సు. ట్రాక్టర్లు, సైకిళ్ళు, రిక్షాలు
మొండిగోళ్ల పల్లజండపరమూ,
అక్షమాదపరము అపుస్న వోట్లన్ని
జంకబాక వస్త వెంకబాబు!

ఆర్ డి యారు అంటే ఆపేక్ష

అవ్వంటిమనిషి, లాయరు
గొప్పవ్యక్తి ఆర్. డియారుగుడ్‌మాన్ బుద్ధి!
ఎప్పుడుచేసిన పున్నెము
యిప్పుడు ఫలితానికొచ్చె యిక ఢోకాలా!

కడవకడవదిరిగి కల్లాట్టుబడవచ్చు
పూరపూర కాక లాడవచ్చు
వోట్లురావు నీవ వోటేది బాయమ్మ
చిత్తుచిత్తు ఎల్లకత్తి సుత్తి!

బన్ని నియోజకవర్గము
సర్వం కాంగ్రెసువోట్లు అన్నీ మనవే
యిప్పుడు కత్తి సుత్తికి
సర్పిన వాకపోటుబడదు సైసరుకీరో!

ఆర్. డి.యారు అంటె అపేక్ష, సీవంటె
బక్క! కదికిలేదు అక్కసమ్మ,
రాక, తేరబోక, రాస్యాన్ని బయటపెట
మంచిచెడ్డ కొంత మనవిచేత!

అభినుతింతునిన్ను అయ్య కాటంరెడ్డి!

అభినుతింతు నిన్ను అయ్య కాటంరెడ్డి!
వేసిపోటి కాంగిరేసుపైన
నిగినావు, పెరిగె అంతస్థు నీకున్న
గౌరవమ్ము హెచ్చె ఘనతచీన!

నెత్తురు యెన్నికలకు నేను తీవించుంటె
నవ్వుచెప్పినైన నాయకులకు
వినుడిను ఢిల్లికెంపీగ బంపిస్త
చక్కచేస్త తెస్త చిక్కబడగి!

పంచాంగం

ఫాల్గుణమాసం

72 ఫిబ్రవరి 16 తేది మొదలు మార్చి 15 వరకు ఫాల్గుణమాసము.

ముహూర్తములు

ఫిబ్రవరి 19, 23, 24, 25, 26 తేదీలు ముహూర్త దినములు.

ఇందు నిర్దుష్ట వాస్తుముహూర్తం

ఫిబ్రవరి 24 తేది గురువారం రాత్రి నాల్గో జాము అనగా 3 గంటలకు పైగా 4 గం.లకు లోగా ధనుర్లగ్న గజకేసరి యోగ వాస్తుముహూర్తం.

ఫిబ్రవరి తిథులు

19 శని	పంచమి	రా. 8-06	గం.వ
20 ఆది	షష్ఠి	సా. 5-52	,,
21 సోమ	సప్తమి	మ. 3-24	,,
22 మంగళ	అష్టమి	మ. 1-05	,,
23 బుధ	నవమి	మ. 11-02	,,
24 గురు	దశమి	ఉ. 9-02	,,
25 శుక్ర	ఏకాదశి	ఉ. 8-04	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

ప్రశ్నోత్తరావళి

టి. రామారావు — జోగిపేట

ప్ర: అక్కినేని 'వాగ్దానం' తర్వాత దర్శకత్వం మానేశారా?

జ: అది ఫెయిల్ అవడంతో మానేశారు. దర్శకుడుగా తమ లాభంలేదని తెలుసుకున్నారు గాబట్టి రెండో చిత్రం ప్రారంభించికూడా ఆపుకున్నారు.

మురళీకృష్ణరావు — కావలి

ప్ర: కృష్ణ అడ్రసు?

జ: పోరూరు సుందరం స్ట్రీట్, మద్రాసు 17.

రమేష్‌బాబు — సూళ్లూరుపేట

ప్ర: 'ఒకేకుటుంబం' 98 వ రోజు అని ప్రకటించారు. 100 రోజు లాడలేదా? దర్శకుడు ఎవరు?

జ: ఆ రెండు రోజులు మాత్రం ఆడివుండదా? లేక 100 రోజులు పండుగ చేయడం దండుగని 98 రోజులకే నుత్తేశారేమో. దర్శకుడు భీమ్‌సింగ్.

పి. స్వామినాథకృష్ణ — నెల్లూరు

ప్ర: 'బుల్లెమ్మ-బుల్లోడు'లో చలం, విజయలలిత వర్షంలో తడిసి పాడుబడిన యింట్లో తడిసిన కప్పెలతో మంట వేస్తారు. అది 'పెట్రోలువాన' అని దర్శకుని అభిప్రాయమా?

జ: కాలిస్తే తడిసిన కప్పెలు మండాయి!

ఏ. శారద — నెల్లూరు

ప్ర: 'బుల్లెమ్మ - బుల్లోడు'కి తమిళ చిత్రం ఆధారమా?

జ: కన్నడ చిత్రం.

లక్ష్మీనారాయణశర్మ — నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణ సత్య' అని పేరుపెట్టారు; అది శ్రీకృష్ణ హత్యలావుంది. ఆ సత్యభామ సెక్సుభామలావుంది. ఇలాంటి తలాతోకలేని చిత్రాలుతీసేది, కళాఖండాలు నిర్మించుకుని డబ్బాలు వాయించుకునేదీనా?

జ: మరేంచెయ్యమంటారు; మీరు డబ్బా చదవబోతే, తీసినవాళ్లైనా వాయించుకోవాలిగా! కాకిపిల్ల కాకికిముద్దు.

పి. హుస్సేన్ — కురిచేడు

ప్ర: సాంఘిక ప్రయోజనంగల సమస్యాత్మకమైన చిత్రాలు విజయవంతం కావడంలేదెందుచేత?

జ: దర్శకులు సవ్యక్రమంగా తెరకెక్కించలేకపోవడంవల్ల!

> **ప్రశ్నోత్తరాలు**
>
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె
>
> **కొలను బ్రహ్మానందరావు,**
> 7–నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు—17.

టి. జనార్దనరావు — హైదరాబాద్

ప్ర: రవీంద్ర ఆర్ట్‌పిక్చర్స్‌వారి చిత్రానికి 'దత్తపుత్రుడు' అన్న పేరుమార్చి ఇప్పుడే పేరుపెట్టారు?

జ: ఇంకా నిర్ణయింకాలేదు.

డి. వి. యస్. రావు — కనిగిరి

ప్ర: తానొక దర్శకుడైవుండీ తన భార్య వాంప్‌పాత్రలు నటించడానికి సి. యస్. రావు యెలా యిష్టపడ్డాడు?

జ: నటిఅయిన తర్వాత ఏ వేషమైతేనేం?

యం. సుబ్బారెడ్డి — పిడూరు

ప్ర: 'సుపుత్రుడు' హీరోయిన్ లక్ష్మి యిప్పుడు నటించడంలేదా?

జ: తమిళ చిత్రాలు చాలావున్నాయి. పుల్లయ్యగారి తెలుగు చిత్రంలో నటిస్తూంది.

యస్. ప్రభాకర్ — నెల్లూరు

ప్ర: నాగేశ్వరరావు నటించిన ధర్మపత్ని, సీతారామ జననం, పరమానందయ్య శిష్యులు, మాయాలోకం, వందేమాతరం, మంత్రదండం వగైరా చిత్రాలు చూడాలనివుంది; ఎలా?

జ: మారుమూల పల్లెల్లో టెంట్లలో ఎప్పుడైనా చూడవచ్చు. ఆ పాతచిత్రాలన్నీ ఎవరో కొన్నారని విన్నాను. 'వందేమాతరం' వాహినీవారివద్దనే వుంది. కొత్తకాపీ చూశానుకూడా.

రమణయ్య — కావలి

ప్ర: పాతికేళ్ళ మీ జర్నలిజమ్ జీవితంలో లేని అభిమాన దురభిమానాలు ఇటీవల మిమ్మల్నావహించి, నాలాంటి అభిమానులను మీకు దూరంచేస్తున్నాయి. మీ రజితోత్సవంముందు మీ వ్రాతలు పదునుగా వుండేవి. కాని ఆ సభకు అక్కినేని అధ్యక్షత వహించినప్పటినుండి మీవ్రాతే తొత్తుగా మారిపోయింది. రామారావు విమర్శకే మీరు కంకణం కట్టుకున్నారా అనిపిస్తుంది. ఈ శీర్షిక చదివిన కొందరు రామారావు అభిమానులు మిమ్మల్ని బండబూతులు తిట్టుంటే సహించలేక యీ వుత్తరం వ్రాస్తున్నారు. ఇకనైనా మీ ధోరణి మార్చుకొంటారా?

జ: మీ సలహాకు ధన్యవాదాలు. కాని నాలో మీరూ, మీ కొందరు మిత్రులు అనుకున్నట్లు మార్పేమీలేదు. ఈ విషయాన్ని యింతకుముందు ఒకటి రెండుసార్లు రాశానుకూడా.

రామారావు అభిమానులు నన్ను తిడుతున్నారంటే నాకు నవ్వవస్తోంది. నా సమాధానాలు ఆయన్ని కించపరచేట్లుగాలేవు. కాని ఆయన చిత్రాల తీరుతెన్నులను చూచి ఇస్తున్న సమాధానాలే అవి. 'రంగేళీరాజా' చిత్రాన్నిగురించి-అందులో నాగేశ్వరరావును గురించీ విమర్శించాననే విషయాన్ని మరచిపోయివుంటారు. ఇన్నేళ్లుగాలేని అభిమాన దురభిమానాలు, నా రజితోత్సవంతో అంకురించటం అసంభవం. నా ఉత్సవానికి నేను ఏనాడూ ప్రాము

—తరువాయి 10 పేజీలో

'నెఫ్జా' నాటకాలు: ఒక సమీక్ష

[ఫిబ్రవరి 5 నుండి 11 తేది వరకు నెల్లూరులో జరిగిన నెఫ్జా నాటక పోటీల సమీక్ష దిగువ ఇస్తున్నాము.]

నెఫ్జా నాటక కళావాహిషత్తు ప్రదర్శించేనిమిత్తం 18నాటకాలు ప్రదర్శనయోగ్యమైనవిగా ఎన్నుకోబడినప్పటికీ, 8 నాటకాలు మాత్రమే పోటీలో పాల్గొన్నాయి. ఈ యేడు ప్రదర్శింపబడిన నాటకాలన్నీ, నెఫ్జా చరిత్రకి ఏ మాత్రం భంగం కలిగించలేదని నా విశ్వాసం. రచనా శిల్పంలోను, ప్రదర్శనా విధానంలోను వైశిష్ట్యాన్నికూడా ప్రస్ఫుటంచేశాయి. ఇదే ఆకర్షణకు, నిర్వాహణకు గీటురాయి అని చెప్పవచ్చు. ఎన్నినాటకాలు వచ్చాయి అన్నది ప్రశ్నకాదు; ఎలాంటి నాటకాలు వచ్చాయి అనేది ప్రధానం.

మరో మొహంజొదారో

విజయవాడ, నటరాజ కళానిలయం వారు యీ నాటకాన్ని పండితపామరుల్ని ఆకర్షించేంత మనోజ్ఞంగా ప్రదర్శించారు. జటిలమైన సమస్యను ఇతివృత్తంగా తీసుకొని, అన్వయక్లిష్టత లేకుండా, అనవసరమైన ఆర్భాటాలు లేకుండా, నటనాధారిద్ర్యాన్ని కప్పిపుచ్చుటాగా చేసే రంగాలంకరణ హంగుల విహంగాల జోలికి పోకుండా, సూక్ష్మంలో మోక్షందూపుతున్నంత హాయిగా, నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకంలో ప్రధానమైన ఆకర్షణలు రెండు—టెక్నిక్, గదినాటైజరి.

రచయిత శ్రీ యమ్. ఆర్. నంది మానవుని చిత్తవృత్తిని, సమాజవ్యవస్థను, ఈ నాటకంలో అద్భుతంగా, అనితరసాధ్యంగా విశ్లేషించింది, కళాత్మకమైన ఒక సుందర శిల్పంగా మలిచారు. ఇందులో మానవుని మానసిక దౌర్బల్యం, ఆర్థికవ్యవస్థ అసహాయత, నరాలలో జీర్ణించుకుపోయిన స్వార్థం. బలవంతుడు బలహీనుడుపై చేసే దౌష్ట్యం వెనుక వున్న ప్రేరణ, నైతిక పతనం, రోజురోజుకు సమాజవ్యవస్థను ఎంత భయంకరంగా మారుస్తున్నదో—రక్షించేవాడన్న దిక్కు పడని, విచిత్రమైన సుడిగుండాలలో బడి మానవుడు యెలా తల్లడిల్లి పోతున్నాడో - అవిజయకాండవాన్ని యీనాటకంలో చూడవచ్చు. లేనివాడు, వున్నవాడు, సామాన్యుడు, దరి

శ్రీ జి. సుబ్బరామరెడ్డి

ద్రుడు, స్వార్థపరుడు, మేధావుల పాత్రలన్ని ఆధునిక మానవుడ్ని పరిశోధిస్తు ప్రొఫెసర్ పరిచయం చెయ్యడంతో నాటకం ఆరంభమవుతుంది. మానవుని బలహీనతకు ప్రతీకలుగానిలచిన పాత్రల మధ్య సంఘర్షణను చూపించడంతో మొదటిరంగం ముగిస్తుంది. రెండవ భాగములో ఆ ఘర్షణకు సంబంధించిన పూర్వకథ (Flash Back) జరుగుతుంది. ఈ నాటకంలో పాత్రధారులు వస్తువుల (stage properties) సహాయం లేకుండానే నటించడం ఒక విశేషం, కాఫీ త్రాగేవాడి చేతిలో కప్పు, సాసరు కనబడవు. సంతకం చేసేవాడిచేతిలో కలంవుండదు, ఫోను చేస్తుంటే ఫోనుకూడా కనబడదు. కేవలం అభినయం మాత్రమే కనిపిస్తుంది. ఈ "Suggestive realism" అనే పద్ధతిని అనుసరించడంలో కొన్ని పొరపాట్లు కూడా చేశారు. కుర్చీ టేబులు వున్న చావును గుర్తించకుండా వాటిమీదుగా నడవడం, చెక్కుబుక్కులో సంతకం చేసేటప్పుడు, కాఫీత్రాగి టేబుల్‌మీద పెట్టేటప్పుడు చేసిన పొరపాట్లు కొట్టొచ్చినట్లు కనిపించాయి. కోటీశ్వరయ్య కామదహనానికి పరంధామయ్య తన భార్యను ఎరవేసిన ఘట్టం హృదయాన్ని కదిలిస్తుంది. అది నైతిక పతనానికి పరాకాష్ఠ అనిపిస్తుంది. కోటీశ్వరయ్య పిస్టల్ తనపై గురిపెట్టినపుడు పరంధామయ్య నవ్వుతూ, "కాల్చు. మరేం భయంలేదు- యీ పరంధామయ్య ఎప్పుడో చచ్చిపోయాడు" అనే మాటలు అతని నవ్వువెనకవున్న అంతులేని విషాదాన్ని వెల్లడిచేస్తాయి. పరంధామయ్య పాత్రధారిలో రియాక్షన్ తక్కువ. అంతేకాక నటనా వైవిధ్య లోపంకూడావుంది. కాని పాత్ర స్వభావాన్నిబట్టి ఈ లోపం కొంతవరకు క్షంతవ్యం కావచ్చు డాక్టరు, లాయరు పాత్రలు నామమాత్రంగా వుంటాయి. దరిద్రుడి ప్రతినిధిగా భిక్షాలు పాత్ర పోషణ ప్రశంసార్హం. భిక్షాలు కూతురుగా పరంధామయ్య భార్యగా ద్విపాత్రాభినయంచేసిన కుమారి డి. ఫణి విభిన్న భావాలను వ్యక్తీకరించడంలో కృతకృత్యురాలైంది.

మానవ నాగరికతకు అనాటి మొహంజోదారో గీటురాయి అయితే ఆధునిక మానవుని చిత్తవృత్తుల చిత్రీకరణకు యిది "మరో మొహంజొదారో"! ఈ నాటకాన్ని ఆంధ్రేతర భాషల్లోకి అనువదించి, ప్రదర్శిస్తే ఎంతో భవిష్యత్తు వుంటుంది. కాని

—తరువాయి 10 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ.

సవరణ నోటీసు

నెంబరు: 11422/D1/71. తే. 12-1-72

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయం నెల్లూరుసర్కిల్ నెల్లూరు

టెండరునోటీసు నెం 5/71-72 రు తే 16-11-71 మరియు సవరణ నోటీసు నెం 11422/1/71 రు 19-12-71 తేదిగాను సవరణ:

పై సుదహరించిన సవరణ నోటీసు నెం11422/డి1/71 రు తే 19-12-71 ది తాలూకు పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది తే 21-1-1972 ది నుండి 25-2-72 తేదికి పొడిగించడమైనది.

టెండరు షెడ్యూలుల కొరకు దరఖాస్తులు తే 15-2-72 ది సా. 5 గంటల వరకు సూపరింటెండెంటు ఇంజనీరు వారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు 16-2-72 తేదినుండి 21-2-72 వరకు ఆఫీసుపనిచేయు కాల పరిమితులలో సూపరింటెండెంటు ఇంజనీరు వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

షరా: ఇతర నిబంధనములలో ఏమియు మార్పులేదు.

—సూపరింటెండెంటు ఇంజనీరు ప్రజాపనులు (రహదార్లు మరియు భవనముల)శాఖ. నెల్లూరుసర్కిల్ నెల్లూరు.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 160 of 70 S.C. 187 of 68

దేవరపల్లి వెంకటరెడ్డి —వాది.
పెనుమర్తి వెంకయ్య —ప్రతివాది.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పైకోర్టువారివలన తే 27-3-72 దిన ఉదయము 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును.

(1) షెడ్యూలు: కందుకూరు తాలూకా కరేడు గ్రామములో కొరుమెట్ట నెం. 518 రు పట్టా దాఖలా సర్వే నెం 469/1 ఎకరు 1-54 టు (0-623) హె. క్రయం రూ 500 లు. అమీనా క్రయం రూ. 1770. కోర్టువారి క్రయం రూ 1000 లు.

(2) డిటో గ్రామంలో నెం 518 రు పట్టా దాఖలా సర్వే నెం 468/1 రు యె 4-90 టులో సగము య 2-45 టు భూమికి హద్దులు [తూ] కంజుల కొండారెడ్డి వగైరాల భూమి [ద] ప్రతివాది తాలూకు మరియొక నెంబరు భూమి [ప] అడుసుమల్లి వెంకటసుబ్బమ్మ భూమి. [ఉ] సర్కారు డొంక యీలోని య 2-45 టు (0-991 హెక్టార్లు) క్రయం రూ 1000. అమీనా క్రయం రూ 2225 లు. కోర్టువారి క్రయం రూ 2000 లు.

—వి. యల్. నారాయణ అడ్వకేటు.

కావలి సబ్ కోర్టులో

E. P 21 of 71 Sc. 144 of 63

Sub-court Gudivada

బయ్యా పిచ్చయ్య —వాది.
జి. వైరాగిరెడ్డి —ప్రతివాది.

ఈ క్రింది షెడ్యూలుదాఖలా ప్రతివాది తాలూకు స్థిరాస్తిని 29-2-72 తేది పగలు 10 గంటలకు పై కోర్టువారియెదుట వేలం జరిగించబడును.

షెడ్యూలు: కావలి తాలూకా మునుసూరు గ్రామంలో ప్రతివాది తాలూకు ఇల్లు కాళీస్థలంకు హద్దులు: [తూ] దంతం శేషారెడ్డి [ద] గోసల యలమందారెడ్డి [ప] బజారు [ఉ] ముంగమూరి మాలకొండారెడ్డి యీ హద్దులలో షుమారు 40 అంకణములు కాళీస్థలం: పూరియిల్లున్నూ డి.హో. వాల్యు రూ. 500 లు, అమీనా వాల్యు రూ. 2000 లు.

—వై. జానకిరామయ్య, అడ్వకేటు.

VAN FOR SALE

బిలిస్ ఫీవర్‌వ్యాగన్ 1960 మాడల్ మంచి రన్నింగ్ కండిషన్‌లో వున్నది.

Contact:
ఆంధ్రా ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్
303, ట్రంకురోడ్డు – నెల్లూరు.
టెలిఫోన్ : 534

WANTED

Building about 1500 Sq. ft. plintharea for Factory purposes kindly contact:
RAJYALAKSHMI ENTERPRISES,
120 Kapu Street,
Near A. C. Park,
NELLORE.

రాజోలు డి॥ ము॥ కోర్టులో

Sc. 293 of 70 E. P. 103 of 71

గొల్లమండల ఆదిలక్ష్మి —డి. హో.
కట్టా వెంకటజనయ్య —జె.డి.ఆర్.

ఈ నెంబరు డిక్రీబాకీ వసూలునిమిత్తం ప్రతివాదులు తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 1-3-72 తేదిని ఉదయం 10 గంటలకు పైకోర్టువారివలన వేలము వేయబడును. పాడుకోదలచినవారు పైకోర్టు వారియెదుట సదరుతేదిని హాజరై పాడుకొవలెను. వివరములు కావలసినవారు వాది తరపు అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకోవలెను.

వేలముకాబోవు ఆస్తి: తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా మమ్మూరు సబ్ రిజిష్ట్రారులో చేరిన నుడిదిబ్బంక గ్రామం తాలూకు ప్రతివాదియొక్క వేలంకావలసిన యీనాం మెర్క రివిజన్ సర్వే నెంబరు 644/1 పూరా 0-25 టులో 0-18 టుకు హద్దులు: [తూ] అల్లూరి చిదంబరయ్య [ఉ] పెన్మెట్స వెంకన్న [ద] దుమేలాని అక్కిరాజు [ప] డిటో ఈ మధ్య 0-18టు అనగా 728-43 చ. మీ. లో అవిభక్తం 1/2 వంతు ఆందలి ఫలవృక్షములు వేలం కావలెను.

—వి. సుబ్రహ్మణ్యం, వాది అడ్వకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

I. A. 40 of 72 O. S. 13 of 72

గొర్రెల సున్నయ్య వగైరా —పిటీషనర్లు —వాదులు.
శ్రీపతి పందయ్య వగైరా—రెస్పాండెంట్లు. —ప్రతివాదులు

పై నెంబరు పిటీషన్లో చెముడిగ్రామ రైతుల తరపుగా పైదావాను జరుపుటకు పిటీషనర్లు పర్మిషను కోరియున్నారు. అందుకుగా ఎవరికైన ఆక్షేపణయున్న 2-3-72 తేది పై కోర్టుకు హాజరై తెలుపుకొనేది. లేనియెడల సదరు పిటీషను పరోక్షమందే తీర్మానింపబడును.

—వాకాటి సుబ్బరామిరెడ్డి, పిటీషనర్ల అడ్వకేటు.

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట – నెల్లూరు.

శంఖు
మౌలానా
జెమినీ లుంగీలకు
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు . నెల్లూరు.
Estd; 1944. Phone: 421.



క్రిష్ణ అభ్రిక కల్పం
చక్కెరవ్యాధి అను మధుమేహం (DIABETES)
కాలమార్పువల్ల చాలామంది మధుమేహ వ్యాధివల్ల బాధపడుచున్నారు. అట్టివారికి దీటైనమందిన ఔషధంలేదు. క్రిష్ణ అభ్రిక కల్పం అని మూత్రకోశ జబ్బులను గ్యారంటీగా నయంగావించును. తిరుగ జబ్బు రాబోదు. నా 40 సంవత్సరముల అనుభవంవల్ల అనేకమందికివాడి నేటివరకు వారలు శీఘ్రవస్తువులు వాడుచు నెమ్మదిగ యుంటున్నారు. పదిరోజులమందు వెల రూ 35–00 లు.
కవిరాజ్
డా॥ సి. ఆర్. రాజమన్నార్,
హనుమాన్ మెడికల్‌హాలు,
(పోలీసుస్టేషన్ సమీపము).
నవాబుపేట - నెల్లూరు-2

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో
E. P. 1 of 70 O. S. 225 of 60
1. బర్రె అంకయ్య (Dide) L. R.
బర్రె చిన్నయ్య —D. Hr.
దండు నర్సమ్మవగైరా —J. Drs.

ఈ నెంబరు E. P. మొత్తము నుం రాబట్టుకొనుటకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 21-2-1972 తేదీన కైకోర్టులో ఉదయము 11 గంటలనుండి యాలం జరుపబడును. పాటదారులు పాడుకొనవచ్చును.

— స్థిరాస్తి షెడ్యూలు —

నెల్లూరు రి. డి. ఇలాకా ఆత్మకూరు సబ్ రి. లో చేరిన ఆత్మకూరు తాలూకా చేజర్ల పంచాయతీబోర్డు పిరియాలోచేరిన చేజర్ల గ్రామములోచేరిన లేట్ దండు చిన్నయ్య తాలూకు ప్రతివాదుల హక్కు అనుభవములోవున్న యినాం పట్టాదాఖలా 55 నెంబరున టి. డి. 363 యినాం యేటి కాలువ ఆధారము మాగాణి సర్వే నెం. 652 రున యు 2-48 ట్లు శిస్తు రూ. 17-11-0 గల పొలములో సమిష్టిన ¼ భాగము యు 0-62 ట్లు. డి. హో. క్రయము: రూ. 1000 లు, అమీనా క్రయము: రూ. 2800 లు.

—యస్. మహదేవరెడ్డి, అడ్వకేటు.



పెండ్లిండ్లు

(5 వ పేజీ తరువాయి)

శంకరరెడ్డిగారు నెల్లూరును మరచిపోలేదు. శ్రీ శంకరరెడ్డి తన కుమార్తె సౌభాగ్యవతి అమృత బి. ఎ. కు, కోవూరు తాలూకా ఇనమడుగు శ్రీ దేవళ్ళ రాఘవస్వామిరెడ్డి గారి కుమారుడు, వైద్య విద్యార్థి శ్రీ శ్రీనివాసులురెడ్డిగారితో ఫిబ్రవరి 9 తేది టవున్ హాల్లో వరిణయం జరిపారు.

శంకరరెడ్డిగారి పిక్చర్లవలెనే, పెళ్లి కన్నా భారుగా, గొప్పగా, టెక్నికలర్‌గా, రంగరంగేళిగావుంది. సినిమా రంగంలో ఆ ఆడంబరం, ఆ ఆకర్షణ అవసరం.

శంకరరెడ్డిగారు బంధువులు, స్థానిక మిత్రులకోసం నెల్లూరులో పెళ్ళి చేశారు; చిత్రపరిశ్రమ మిత్రులకోసం 15 తేది మద్రాసులో 'రిసెప్షన్' ఏర్పాటు చేశారు. అట్టి ఒరీ ఫంక్షన్ బ్రహ్మాండంగా జరిగింది పద్మశ్రీ ఘంటసాల సంగీతం, ఇంకో పద్మశ్రీవేదాంతంసత్యనారాయణశర్మపార్టీ వారి కూచిపూడి నృత్యనాటకం, అఖరున విందు-వసందుగా వుండినాయి.

ఇద్దరు యం. బి.,బి.యస్.లు- ఇద్దరు యం. యస్సి. లు

మైకా వ్యాపారంలోనేకాదు, సంఘసేవలోకూడా సమాన ఆసక్తి గలిగిన సహృదయుడు శ్రీ నెలబల్లి సుబ్బారెడ్డి తన ఇరువురు కుమార్తెలకు మొన్న 4, 6 తేదుల్లో గూడూరులో వివాహాలు జరిపారు. ఒకటి జత దాక్టర్లు, ఇంకోజంట సైంటిస్టులు. సౌభాగ్యవతి నవనీత ఎం. బి., బి. ఎస్., మేనమామ శ్రీ ఎద్దుల రామసుబ్బారెడ్డిగారి కుమారుడు రామవరెడ్డి ఎం బి., బి. ఎస్., ఇంకో అమ్మాయి సౌభాగ్యవతి నిర్మల ఎం. ఎస్సి , మద్రాసు విల్లివాకం శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డిగారి కుమారుడు రామచంద్రారెడ్డి ఎం. ఎస్సి.

రెండు పెళ్లిళ్లకు విశేషంగా బంధుమిత్రులొచ్చారు. ఒక పెళ్లికి ఉపాహారము, ఇంకోపెళ్ళికి అల్పాహారము ఇచ్చారు శ్రీ సుబ్బారెడ్డి.

రెండో పెళ్ళికొడుకు మన బం గో.రె. బావమరది. బం.గో.రె. మామ శ్రీ రామసుబ్బారెడ్డి ఎంత అదృష్టవంతుడా అనిపిస్తుంది. ఆయన నెల్లూరుజిల్లావాడే; కాని మద్రాసు స్థిరనివాసి అయ్యాడు. అయితే ఏమి, ఆయన ఇల్లు సరస్వతీ సదనం. కొడుకులు, కుమార్తెలు, అల్లుళ్లు అందరూ విద్యావంతులు, వున్నతోద్యోగాలలో వున్నవారు. ఒకరు కలకత్తా, ఒకరు మెడ్రాసు, ఇంకొకరు బొంబే... ఇట్లా దేశమంతా వరచుకొని వున్నారు. ఈ పెండ్లికొడుకు రామచందర్ కూడా మద్రాసు స్టాన్లీ మెడికల్ కాలేజిలో లెక్చరరట.

రామసుబ్బారెడ్డి ద్వయం – సుబ్బారెడ్డి గారల వియ్యం సమానస్థాయిలోనేవుంది!

మిథిల-నారాయణరెడ్డి మనోహర్-విజయ

సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎం. శివరామరెడ్డిగారిని చూస్తుంటే పి. డబ్ల్యు. డి. లో గండరగండులు, ఘటనాఘటన సమర్థులేకాదు-మృదు మనస్కులు, శాంత స్వభావులుకూడా వున్నారనిపిస్తుంటుంది. వరుసంగా కాదుకదా, పెద్దగాకూడా ఒక మాట అనని, అనలేని పెద్దమనిషి శ్రీ శివరామరెడ్డి. ఆయన కుమార్తె సౌభాగ్యవతి మిథిలకు, నెల్లూరుజిల్లా కామిరెడ్డిగారిపల్లె-శ్రీ లక్కసాని చినవెంకటరెడ్డిగారి కుమారుడు శ్రీ నారాయణరెడ్డితోను; తన కుమారుడు చిరంజీవి మనోహర్‌కు, కోవూరు తాలూకా తాటాకులదిన్నె శ్రీ కోడూరు గోపాలరెడ్డి కుమార్తె సౌభాగ్యవతి విజయతోను–

9 తేది దర్గామిట్ట ఎస్. ఇ. బంగళాలో వివాహాలు జరిపారు. పి. డబ్ల్యు. డి. శాఖ, రెండు జిల్లాల పెళ్ళిళ్లు – సమ్మర్దంగా, సందడిగా వుంటుంది గదా!

శివకుమార్ - ప్రత్యూష

బుచ్చివాసి, సౌమ్యశీలి, వివాదరహితుడైన శ్రీ ముంగర రామచంద్రారెడ్డి కుమారుడు, వైద్యవిద్యార్థి శ్రీ శివకుమారరెడ్డికి; నార్తు మోపూరు – శ్రీ కొండా రాఘవరెడ్డి గారి తనయ సౌభాగ్యవతి ప్రత్యూషకు 4 తేది వధువుయింట వివాహం వైభవంగా జరిగింది.

మరికొన్ని పెండ్లిండ్లు

★ కావలి జవహర్ భారతి లెక్చరరు, విరసం కార్యదర్శి శ్రీ కె. వి. రమణారెడ్డి తన కుమార్తె; అంటే గూడూరు ప్రముఖుడు స్వర్గీయ మనుబోలు రంగారెడ్డిగారి దౌహిత్రి సౌభాగ్యవతి వసుంధర ఎం. బి., బి. ఎస్-కు, ఎ. పి. ఎస్. పి. అసిస్టెంటు కమాండెంట్ శ్రీ ఎస్.వి. రామయ్యగారి కుమారుడు శ్రీ రామకృష్ణ ఎం బి., బి. ఎస్. తో 9 తేది కావలిలో పరిణయం జరిపారు.

శ్రీ ముదివర్తి కొండమాచార్య 'మంగళా శాసనం' నుండి ఒక పద్యం—

నవ విద్యా రూపవయః
కమనీయ మిథోనురాగకలితంబగు మీ
రమణీయ పరిణయోత్సవ
మమితానందంబుగూర్చె నాత్మీయులకున్.

★ నార్తుమోపూరు శ్రీ ఆదాల శంకరరెడ్డిగారి కుమారుడు ఆయుష్మంతుడు రామవరెడ్డికి; రావూరువారి కండ్రిగవాసి, అన్యాసక్తిలేని రైతు శ్రీ రావూరు సుబ్బారెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి అరుణకు 11 తేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది.

★ నెల్లూరు న్యాయవాది శ్రీ పెనుబోలు రాధాకృష్ణగుప్త కుమార్తె సౌభాగ్యవతి అశాలతకు, శ్రీ ఆకులూరు వరదరాజుశెట్టి కుమారుడు శ్రీ నారాయణరావు (ఎల్. సి. ఇ.2) కి, 6 తేది పాండురంగఅన్నదాన సమాజంలో పెండ్లి జరిగింది. పాత రాజకీయవాది శ్రీ పెనుబోలు సుబ్బయ్య అహూతులకు స్వాగతం చెప్పారు.

★ నెల్లూరు మునిసిపల్ వైస్‌ఛేర్మన్, రోటరీ ప్రెసిడెంటు శ్రీ హైదర్‌అన్న-నిగర్వి, నిరాడంబరుడు మహమ్మద్ గౌస్ మొహిద్దీన్ కుమార్తె సౌభాగ్యవతి జుబీన్‌కు విజయవాడ వరుడు శ్రీ ఎం. ఎ. గఫార్ (అఫ్జల్)తోను; స్వర్గీయుడైన మరోఅన్న ఖాజా మొహిద్దీన్ సాహెబ్ కుమార్తె సౌభాగ్యవతి మహతాబ్‌కు, నెల్లూరు ఎస్. ఎ. గఫార్‌సాహెబ్ కుమారుడు శ్రీ మొయినుద్దీన్‌తోను 6వ తేది వివాహాలు జరిగాయి. ప్రకటించిన విందును రద్దుచేసి, చట్టబద్ధులైన పౌరులుగా రుజువు చేసుకున్నారు లంగర్ సోదరులు. అభినందనీయులు.

★ కావలి సి.యస్.ఆర్ శ్రీ డి. రామలింగయ్య కుమార్తె సౌభాగ్యవతి లక్ష్మికి; నాయుడుపేట శ్రీ జి. వరదయ్యనాయుడు కుమారుడు చిరంజీవి కాశీవిశ్వనాథ్‌కు 9వ తేది కావలిలో కళ్యాణమహోత్సవం జరిగింది.

★ సమర్థుడైన జి. వ. హైస్కూళ్ల హెడ్మాస్టరనే కీర్తితో రిటైరైన శ్రీ పి. చెన్నారాయుడు కుమారుడు -చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ పి. సి. పంతులుకు; చేజర్ల, శ్రీచేజర్ల నరసింహారావు కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరితో 3వ తేది కావలిలో వివాహం జరిగింది.

★ గూడూరు నేషనల్ ప్రింటర్సు ప్రొప్రయిటరు, చైతన్యవంతుడైన, సమర్థుడైన వ్యాపారి, స్వయంప్రకాశీయుడైన శ్రీ ఎస్. చెంగల్ రాయ్ కుమార్తె సౌభాగ్యవతి కేదారేశ్వరికి, కాళహస్తి శ్రీ జె. గురవయ్యశెట్టి కుమారుడు లాయిద్యార్థి శ్రీ గంగిశెట్టికి 9వ తేది గూడూరు మందరమహాలలో సలక్షణంగా వివాహం జరిగింది.

★ గూడూరు మైకావ్యాపారి, విద్యాధికుడు శ్రీ గంగవట్నం దశరథరామరెడ్డికుమార్తె, విద్యావతి సౌభాగ్యవతి సుజాతకు; కొత్తూరు, శ్రీ శేబూరు పోలిరెడ్డిగారిపుత్రుడు ఆయుష్మంతుడు నారాయణరెడ్డి బి.యస్.సి., ఎం.బి.బి.యస్. కు 4వ తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవివిద్యాలయంలో వివాహం జరిగింది.

★ నెల్లూరు-కృష్ణా ఇన్‌స్టిట్యూట్ అధిపతి, కొన్నివేలమందికి టైప్‌రైటింగ్-షార్టుహాండు నేర్పించిన అధ్యాపకుడు శ్రీ జె. కృష్ణయ్య తనయ సౌభాగ్యవతి విజయలక్ష్మికి; కోట, శ్రీ ఎర్రబనపూడి రామయ్య కుమారుడు మద్రాసు మెటల్‌బాక్స్ కంపెనీలో పనిచేస్తున్న శ్రీ నటరాజుకు 9 వ తేది ఆర్యవైశ్యకళ్యాణనిలయంలో పెండ్లి జరిగింది.

★ న్యాయవాద వృత్తికంటే స్థిరమైన ఉద్యోగమే లాభదాయకమనుకొని ప్రీమియర్ హైర్పులో పని చేస్తున్న శ్రీ ఐప్పా బ్రహ్మానందరావు తనకుమార్తె సౌభాగ్యవతి జానకిలక్ష్మి బి. ఏ. కి; శ్రీ వేమూరి పాండురంగారావు ఎం.యస్‌సి. తో జనవరి 27వ తేది స్టోన్‌హౌస్ పేటలోని శమభవనంలో వివాహం జరిపారు.

★ వెంకటగిరివాసి శ్రీ ముంజులూరు చెంచయ్యశెట్టిగారి కుమార్తె సౌభాగ్యవతి రాజేశ్వరికి; ధర్మవరం అసిస్టెంటు స్టేషన్ మాస్టర్ శ్రీ ఎం. రఘుపతికి వెంకటగిరిలో కన్యాకాపరమేశ్వరి సన్నిధిలో కళ్యాణం జరిగింది.

★ నెల్లూరు వ్యాపారి, ప్రింటరు, సంగీత నృత్యనాటక కళాభిమాని శ్రీ గునుపాటి రాజమన్నార్ కుమారుడు చిరంజీవి చల్లపిళ్ళకు; ఒంగోలు, శ్రీ దేసు వీరబ్రహ్మం కుమార్తె సౌభాగ్యవతి నాగకుమారితో- జనవరిలో వధువు ఇంట వివాహం జరిగింది.

——

నెల్లూరు నాటకాలు

(2 వ పేజీతరువాయి)

ఆంధ్రులకు కేంద్రస్థాయిలో అంతటి ఆదరణ, అనుగ్రహం కూడానా?

అంకితం

రాజా ఫైన్‌ఆర్ట్స్, మద్రాసువారు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఇది రెండు గంటల నాటకంకాదు 45 నిముషాల నాటిక కాదు. పంపత్తువారి కాలపరిమితి నిబంధనకు వ్యతిరేకం అయినందున పోటీలకు ఈ నాటకం అనర్హంగా పరిగణించబడింది. నాటక ప్రయోక్తలు నాటకాన్ని ఎన్నుకొనేటప్పుడు ఈ విషయాన్ని పరిశీలించివుంటే బాగుండేది.

రగిలే పగ

సమర్పణ: కళామయి, హైదరాబాదు. పంచాయతీ రాజ్యవ్యవస్థమీద వచ్చిన నాటకాలలో యిది ఒకటి. ఈ రచయిత గ్రామపంచాయతీకి, పంచాయితీ సమితికి భేదం తెలీకుండా వ్రాశాడు కొంతవరకు హాస్యప్రధానంగా నడిచిన ఈ నాటకాన్ని సాగదీసి, ఉత్తరార్థంలో పేలవంగామార్చి రసాభాసచేశారు. సోమయాజులు సున్నితమైన హాస్యాన్ని ప్రదర్శించాడు. దానయ్య పాత్రధారి "యాస" ప్రేక్షకుల్ని గిలిగింతలు పెట్టింది. నాటకంలోవున్న మిగతా పాత్రల్లో సుజాత తప్ప అన్నీ పేలవంగా, దిష్టిబొమ్మల్లాగా వున్నాయి.

నటసామ్రాట్

ప్రదర్శకసంస్థ: సౌత్ సెంట్రల్ రైల్వే టికెట్ చెకింగ్ కల్చరల్ అసోసియేషన్, విజయవాడ. రచయిత శ్రీ దేశిరాజు జగన్నాథరావు. నటసామ్రాట్ నటజీవితంలోను, వ్యక్తిగత జీవితంలోను ఎదుర్కొనే సమస్యలతో కాకుండా నేలవిడిచి సాము చేసినట్టుంది ఈ నాటక రచన. ఈ నాటకంలో ప్రతిపాత్రధారీ ప్రత్యేకన్న సంభాషణలు కేకలు వెయ్యడం, అర్భాటం చెయ్యడం ఎక్కువ కనిపిస్తుంది. నటసామ్రాట్ పూహాచిత్రం (Imagination screen) ఈ ప్రదర్శనలో ప్రత్యేకతను నిలుపుకొన్న ఒక అంశం. ఈ నాటకంలో రెండవభాగం చాలా విసుగు పుట్టించింది.

వికల్పం

ప్రదర్శకులు: ఒక్సోదయా ఆర్ట్స్ థియేటర్, హైదరాబాదు. నటుని జీవితాన్ని యితివృత్తంగా తీసుకొని, శ్రీ యర్రంశెట్టి చంద్రమౌళి యీ నాటకాన్ని రచించారు. రచన, ప్రదర్శన యిదివరకు చూచిన కొన్ని నాటకాలకు, చలనచిత్రాలకు అనుకరణగావున్నాయి. రసస్ఫూర్తి ఏమాత్రం లేని నాటకప్రదర్శనాలలో ఇది మొదటిది. నటరాజు పాత్రధారిలోనే నటన "నేతిబీరకాయ" లా వుంటే ఆ నాటక సౌభాగ్యం వేరేచెప్పాలా? -(సశేషం)

రైతులోకం

(4 వ పేజీతరువాయి)

వేయాలి. రాతియుగం నుండి రాకెట్ యుగంలో మనం ప్రవేశించినా పశువుల ఎరువుకు ప్రాముఖ్యం ఏమాత్రం తగ్గలేదు. పూతకు రాకముందు నత్రజని ఎరువు ఎక్కువ వాడకూడదు. ఆ తరువాత ఎంతయినా వేసుకోవచ్చు.

సస్యరక్షణ

అన్ని పంటలది ఒకఎత్తు, పత్తిది ఒక ఎత్తు. ప్రత్తి అంటే రైతు రోగిని చూచినట్లు చూడవలసివుంటుంది. మెట్టసాగులో ఒక్కసారి మాత్రమే పూత పూస్తుంది. వాతావరణం అనుకూలించక ఆ పూతకు పురుగు పట్టితే పంట అంతా నష్టం అవుతుంది.

ఇంక ఆ సంవత్సరానికి ప్రత్తి పంట అంటూ వుండదు. గోదిపాత దొరకడం దుర్లభం అవుతుంది. ఈ పరిస్థితి రాకుండ ముందునుండే జాగ్రత్తవహించి, ఎంత ఖర్చయినా, శ్రమ అయినా వెనుదీయక సస్యరక్షణ చేసుకోవడం తప్పని సరి నీరుపెట్టి చేసేసాగులో ఈ బాధలేదు. ఒకసారి పూసిన పూతంతా పాడయినా మళ్ళీ పూస్తుంది, మొదటిదానికి రెండింతలుగా.

ఆదాయం

ఆదాయం కేవలం రైతు కృషి మీద ఆధారపడదు. ప్రకృతి అనుకూలత మీద సగం ఆధారపడి వుంటుంది. మిగతా సగంలో రైతుకృషి, ఎరువులు, సస్యరక్షణ వస్తాయి. ఏమైనా గతసంవత్సరం జిల్లాలో ఎకరాకు వెయ్యి మొదలు రెండువేల వరకు ఆదాయం వచ్చింది.

ప్రశ్నోత్తరావళి

(9వ పేజీతరువాయి)

ఖ్యాతనిచులేదు. అదొక ఘనతగ నేను భావించనూలేదు.

రామారావు నటనపై శ్రద్ధతగ్గింది కాబట్టే ఆ విషయాన్ని రాయాల్సి వస్తోంది. అప్పుడైనా ఆయన మరింత శ్రద్ధతో చిత్రాన్ని ఎన్నుకుని నటిస్తారని మంచి చిత్రాలు, మంచి నటులు వస్తారని నాఆశ! అంతేకాని 'అభిమాన ప్రేక్షకుల' స్థాయికి నేను వెళ్ళేవాడిని కాదు!

యస్. యర్రంరెడ్డి రేబాల

ప్ర: 'తగ్గకి'లో గాయకుడు బాలసుబ్రహ్మణ్యం నటించాడా?

జ: క్లబ్‌లో పాడుతాడు.

జి.వి. సుబ్రహ్మణ్యం పొట్లూర్ల

ప్ర: 'నేనుపాడిన పాటలు ఏవి బాగులేవంటారు? నేనులేకపోతే అభిత్రంచ బ్యాండు కొట్టుకుని తీరాల్సిందే. నేను నటించిన చిత్రం బాగులేకపోవడానికి ఎన్నిగుండెలున్నాయి?' -అని భానుమతి ఉవాచ. మీ అభిప్రాయం?

జ: 'మట్టిలో మాణిక్యం' తనవల్లనే బాగా పోయి దని ఆమె నమ్మకం. కాని ఆమె లేకపోయినా అంతకన్నా విజయవంతమైన చిత్రాన్ని తియగలనని 'బుద్ధిమంతుడు'తో నిరూపించాడు.

ఒంగోలు పొగాకురైతుల ఆందోళన



ఒంగోలు పొగాకు రైతులసభ గతవారంలో శ్రీ మోవర్తి వెన్నుద్యాచౌదరి అధ్యక్షతన జరిగింది. ఉపన్యసిస్తున్నవారు ఉభయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి.

ఒంగోలు ఎలక్షన్

(2 వ పేజీ కొరవ)

అనుయాయుల్లో ఒక బలమైన వర్గం పర్నాను బలపరుస్తూంది. వెలిగండ్ల సమితిలో సూరా పాపిరెడ్డి కాంగ్రెసుకు గిట్టి పోటీ ఇస్తాడు. లోగడ రెండుసార్లు కమ్యూనిస్టుపార్టీ తరపున పోటీచేసి ఓడిపోవడం పాపిరెడ్డికి కొంత సానుభూతిని తెచ్చిపెడ్తూంది. కనిగిరి సమితి ప్రాంతంలో తిరువతినాయుడు వర్గీయుల్లో కొద్దిమంది పాపిరెడ్డిని బలపర్చవచ్చు. మొత్తంమీద ఎటూతేల్చి చెప్పలేని పరిస్థితిగావుంది.

కొండపి

కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి కాకుమాని స్వరాజ్యలక్ష్మి నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చినామె. ఆమె స్వస్థలం కందుకూరు తాలూకాయే అనా, చాలాకాలంగా హైదరాబాద్‌లో స్థిరనివాసం ఏర్పరచుకొన్నది. అయితే యీమెను రంగంలోకి దింపింది నాయుడుగారు గనుక, అయన గట్టిగా పనిచేస్తే మంది అవకాశం వుండవచ్చు. టికెట్ తప్పిన దివి కొండయ్య చౌదరి స్వతంత్రుడయ్యాడు. కొండయ్యకు మంది బలుకుబడివుండి; బంధువర్గముంది; అందరికీ సుపరిచితుడు. పిరిద్దరి మధ్య కమ్యూనిస్టు యువకుడు దివి శంకరయ్య వున్నాడు; మంచివాడని పేరుంది; గుజ్జుల యలమందారెడ్డి వైరాల అండదండలున్నాయి.

కాంగ్రెసు ప్రచారం పూపునందుకో లేదు; స్తబ్దుగావుంది. కమ్యూనిస్టులు బాగా కేంద్రీకరించి వున్నారు. కొండయ్యకూడా ఇంకా కాలికి బలపాలు కట్టుకోలేదు. కొండపి ఫిర్కాలో శంకరయ్య, కాంగ్రెసుకు సరిసమానంగా వుండవచ్చు. లింగ సముద్రం, పొన్నలూరు ప్రాంతాల్లో కొండయ్యకు మెజారిటీ రావొచ్చు. కనిగిరి సమితి ప్రాంతంలోని పెదఅలవలపాడు ఫిర్కాలో అవుదూడ, కంకిటివలి సమానంగా వుండవచ్చు. కొండయ్య మూడవ స్థానానికి రావొచ్చు.

మొత్తంమీద - ఇంకొన్ని రోజులు పోతే గాని పరిస్థితి కలకకారదు.

పొదిలి

కాంగ్రెసుమీద తిరగబడిన కాటూరు నారాయణ స్వామి స్వతంత్ర అభ్యర్థయ్యాడు. కాంగ్రెసు అభ్యర్థి యస్. యం. గౌసు, కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి గుజ్జుల సరళ – యిద్దరూ పొదిలికి దిగుమతి చేయబడ్డవారే! నారాయణస్వామి పట్ల సర్వత్రా సానుభూతివుంది. పైపెచ్చు ప్రముఖ న్యాయవాదులు సాగికొమ్ము మాల కొండారెడ్డి, దేవిరెడ్డి లక్ష్మీరెడ్డి, మొండెద్దు లక్ష్మీరెడ్డి; పొదిలి, తర్లుపాడు, వెలిగండ్ల సమితుల్లో చాలామంది సర్పంచ్‌లు నారాయణస్వామిని బలపరుస్తున్నారు. తనకు ప్రత్యర్థిగా వుంటుండిన సాగికొమ్ము కాశిరెడ్డిని పొదిలి సమితి అధ్యక్షుడుగా చేయడంలో నారాయణస్వామి ఔదార్యం ప్రదర్శించాడన్న అభిప్రాయం కమ్యూనిస్టు వర్గాల్లోకూడా అయనకు అనుకూల్యాన్ని తెస్తూంది. జనసంఘం అభ్యర్థి తిరుపతిరెడ్డి వుపసంహరించుకోవడంతో పార్టీ అదేశాను సారం కాంగ్రెసు, కమ్యూనిస్టేతర అభ్యర్థిగా నారాయణస్వామికే వాతిబలం ఇమ్మకావొచ్చు.

కాంగ్రెసు అభ్యర్థి గౌసు పొదిలికేగాదు, కాంగ్రెసు రాజకీయాలకుకూడా కొత్త. నారాస్వామికి టికెట్టు రానివ్వకుండా చేసేందుకు గాను తేబడిన నారపరెడ్డి ఫైండ్. తర్లుపాడు సమితిరాజు గాయం వెంకటరెడ్డి, పొదిలి మాజీ సమితి అధ్యక్షుడు ఎం. రామిరెడ్డి, హనీఫు రం ఫిర్కాలో వెలిగండ్ల సమితిపతి వెండిదండి పిచ్చిరెడ్డి, యం పి. పులి వెంకటరెడ్డి కాంగ్రెసుకు చేస్తున్నారు. కమ్యూనిస్టు అభ్యర్థిని గుజ్జుల సరళాదేవి పొదిలి సమితిపతి కాశిరెడ్డికి దగ్గరబంధువు; కనిగిరికి చెందినామె. కమ్యూనిస్టుల్లో టికెట్టు రానివారు, వారి నాశ్రయించి వున్నవారు యీమె అభ్యర్థిత్వంపట్ల కొంత అసంతృప్తి చూపుతున్నారు.

'ఇందిరమ్మగాలి' ప్రభావం అంత వుధృతంగా వుండకపోతే కాటూరు నారాయణస్వామికి అవకాశాలు హెచ్చు. స్వతంత్ర అభ్యర్థి పద్మా ప్రకాశం నామకార్థం!

దర్శి

శ్రీ వ. చేర్మన్ దిరిశాల రమణారెడ్డి సొంతతమ్ముడు రాజగోపాలరెడ్డికే కాంగ్రెసు టికెట్టు చుప్పించుకొన్నాడు. శ్రీ వ. ఎలక్షన్లప్పుడు రమణారెడ్డి చాలామందికి ఎం. ఎల్. ఏ. పదవి ఎరగా చూపివున్నాడట. దివరికి అందరికి వత్త చేతులుచూపింది, తనకుమారుడికోసంయిలాంయివ్వడం చాలామంది అనుచరుల్లో ఈర్షాసూయలకు దారితీసింది అలా అసంతృప్తులైనవాళ్ళంతా రాజిపాటి మహానందను పరోక్షంగానో, ప్రత్యక్షంగానో బలపరుస్తున్నారు. స్వతహాగా మహానంద జగమెరిగినవాడు; ఆర్తుడు; విస్తృతమైన పరిచయాలు, పలుకుబళ్లు వున్నవాడు; శాసన సభలో తన పదవికి రాజీనామా, గుర్తింపు తెచ్చుకొన్నవాడు. ఈ సందట్లో కప్పురం రంగారెడ్డి అనే ఇండిపెండెంటు అభ్యర్థి వున్నాడు. ఈ అభ్యర్థిత్వంవల్ల కాంగ్రెసు కొంత నష్టపడవచ్చు; మహానంద కొంత లాభపడవచ్చు. మొత్తంమీద పోటీ మహానంద, రాజగోపాలరెడ్డి మధ్యనే వుంటుంది. శ్రీ వ. ఒకటి వుందిగనుక రాజగోపాలరెడ్డికి కొంత అండ.

మిగతా నియోజకవర్గాల పరిశీలన వచ్చేవారం.

జనవాణి

(2 వ పేజీకొరవ)

చేయగా; పెళ్ళకూరు రామచంద్రారెడ్డి ఎంతో శ్రమపడి, 25 వేల రూపాయలతోనే అత్మకూరులో జానియరు కాలేజి పెట్టించారు.


10. దిన్న వుద్యోగస్తులనుండి, పెద్ద వుద్యోగస్తులదాకా వారి సమస్యలు తీర్చడానికి తోడ్పడి, వారి కష్టాలు తీర్చడంలో యెంతో కృషిచేశారు. అయనకు మంచిపేరు వస్తుందేమోనని ప్రతికక్షులు ప్రతివక్షికి వ్యతిరేకంగానూ అడ్డంతగిలి పనులు జరుగకుండా ప్రయత్నిస్తుండినా, రామచంద్రారెడ్డి యెంతో ప్రయాసతో పనులు పూర్తిచేసేవారు. అనాడాయన ప్రతిపక్షంలో వుండికూడా తన పలుకుబడివల్ల మా కాలవాకాకు యిర్రి మంచిపనులు చేయించగలిగారు. తనకు ముందున్న యం.యల్.ఎ. 7 సంవత్సరాలు చేసినవాటికంటే పెళ్ళకూరు రెండుమూడు రెట్లు ఎక్కువగానే చేశారు. ఇప్పుడు ప్రభుత్వపక్షంలోవుండి, అధికార అభ్యర్థిగా నిలబడి, మంత్రికూడా అయ్యే అవకాశం వుందిగనుక కోవూరు నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేయగలరని ఆశిస్తూ, శ్రీ పెళ్ళకూరును కోవూరు నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెల్పించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

—గంగవరపు తిరుపతినాయుడు
ఆత్మకూరు

నెహ్రూసభలో జమున, జగ్గయ్య



12 వ తేది 'నెహ్రూ' వారి జన్మదిన వ్యవధాన సభలో వుపన్యసిస్తున్న సినీనటుడు శ్రీ జగ్గయ్య. శ్రీమతి జమున, కార్పొరు పి. ఎ. శ్రీ కె. వెంకటశివయ్య, కె. వి. ఆర్. కర్మీల్లో ఆసీనులైవున్నారు.



అవు - దూడ (కొత్త కాంగ్రెసును) మార్కు అన్ని సైజులలో జండాలు, బ్యానర్లు తక్కువధరకు విక్రయించబడును. మావద్ద పొందూరు ఖద్దరు లభ్యమగును.

స్వదేశీ

ఖాదీభాండార్

[ఆంధ్రాబ్యాంకు ప్రక్కన]

నెల్లూరు.

ఫోన్: 908.

క్రొత్త కాంగ్రెస్ విజయమునకు ఖద్దరుజండాలనే వాడండి.

Office of the Asst. Director of Fisheries, Nellore

AUCTION NOTICE

It is hereby notified to the public that the properties of M/s. Universal Sea Foods Private Ltd. Tada, Sullurpet taluk of Nellore district (Andhra Pradesh) as detailed below will be auctioned at Tada, Nellore Dt. (A. P.), on 25-2-72 at 11 a. m. by the Tahsildar, Sullurpet, or any other Officer authorised by him at travellers Bungalow, as per notification in Nellore District Gazette dated 12-1-72 issued by the District Collector, Nellore. The detailed schedule of propertiee can be had from Tahsildar, Sullurpet, Nellore District. (A. P.) or Asst. Director of Fisheries, Nellore or the District Collector, Nellore of Andhra Pradesh. The bidders who are interested to participate in the public auction can be had the terms and conditions and other particulars of the auction of properties from the Tahsildar, Sullurpet Nellore District (Andhra Pradesh).

(1) Brief particulars of property to be auctioned:

1) Land and Buildings:-

1) Land	...	Ac. 3-36 cents under S.No. 114/1 at Tadakandriga
2) Pucca Buildings...		44 ankanams
3) Zinc sheet shed		15 ankanams
	Total:-	59 ankanams

(2) Machinery of the Deep Freezing plant for exporting prawn and fish, etc.

1) One Tecumsha Freon - 12 Compressor of 30 Ton storage capacity with 10 H. P. motor condensor and other accessories connected to it;
2) One Jackstone plate contact Freezer (England make) of 1½ Ton Freezing capasity self contained machinery;
3) All pipe lines (Freon) including eveparator coils;
4) Three H; P. motors with waterpump
5) Complete electrical equipment of the michinery;
6) Processing equipment including freezing trays, tables, G.I. drums, etc.

(3) Refrigerated Road Van:

One 7 Ton Refrigerated Road Van (Hungarian make) bearing No. A. P. N. 5799.

C. NARSING RAO
Asst. Director of Fisheries, Nellore.

దొంగలచేతికి తాళం

(5 వ పేజీ కొరవ)

కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి, స్వతంత్రుడైన కాంగ్రెస్ అభ్యర్థిని గెల్పించమంటాడు! అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి ఏ సి. సుబ్బారెడ్డిగారు! వి. సి. కి వ్యతిరేకంగా బ్రహ్మానందరెడ్డిగారి శుభాకాంక్షలు బట్టేపాటి రామిరెడ్డిగారికి వుండిన వనేది జగమెరిగిన సత్యం. అ బ్రహ్మానందరెడ్డిగారు ఇప్పుడెందుకు వస్తున్నారో తెలసా– ఎడారు తిరిగిన స్వతంత్ర కాంగ్రెస్‌వాసిని ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థికి విజయం చేకూర్చమని విజ్ఞప్తి చేయడానికి వస్తున్నాడు. అప్పుడు స్వంతకారణంతో, అంటే స్వార్థంతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించమన్నాడ; ఇప్పుడూ అదేస్వార్థంతో కాంగ్రెస్ అభ్యర్థిని గెల్పించమంటాడు. స్వార్థమో, స్వంతకారణమో లేకుంటే, జిల్లాలో వదకొండు నియోజకవర్గాలుండగా, అన్నిటినిదాటి రాపూరుకుమాత్రం ఎందుకు వస్తున్నట్లు? రాపూరు కాంగ్రెస్ అభ్యర్థి తమ పోషలిస్టు పోకడకు చెందినవాడు కాబట్టి, రమునాధరెడ్డి కుమార మంగళం, గజేశ్, శతవతి, చంద్రబిత్ యాదవ్‌లవంటివారికి తక్కిన నియోజక వర్గాలు, తక్కిన కాంగ్రెస్ అభ్యర్థులు కన పడలేదనుకోండి; బ్రహ్మానందరెడ్డిగారు కూడా సోషలిస్టుపోరంవాడా? యువకుడా? కాదు కాబట్టే మరేదో కారణం వుండాలని వూహించవలసి వస్తున్నది.

ఇంతకూ చెప్పదలచుకున్నది మరచి పోయాను. బ్రహ్మానందరెడ్డిగారు తాము రాపూరు నియోజక వర్గానికి 24 శేది వస్తున్నానని చెప్తూ ఒక ఎం.ఎల్.సి. ని మిందింగు పిన్నాలు చేయమన్నాడట; ఇంకో ఎం.ఎల్.పి.ను తనతో అనియోజకవర్గానికి రమ్మన్నాడట. బ్రహ్మానందరెడ్డిగారు ఎన్ని రల్లో పెద్ద దొంగకాబట్టి, ఆ లోకుపాతులు మెళుకవలు బాగతెలిసినవాడు కాబట్టి– ఇప్పుడు దొంగల చేతికే తాళాలివ్వడలు స్తున్నాడన్నమాట. అయితే పిట్ట గురువును మించిన శిష్యులుకాబట్టి వీమిచేయబోతారో చూడాలి!

బ్రహ్మానందరెడ్డిగారు అప్పుడొకమాట చెప్పారు; ఇప్పుడొకమాట చెప్తున్నారు. అయన తన అనుకూలాన్ని బట్టి ఆ విధంగా చేస్తున్నాడు. రాపూరు కాలూకా ప్రజలు తమ అనుకూలమేదో ఆలోచించుకోవాలి! వారు ఆ మాత్రం ఆలోచించుకోలేని, విచక్షించుకోలేని దద్దమ్మలు కాదుగదా!

విజయవాడ IInd అడిషనల్ డి॥ ముం॥ కోర్టులో

A2 O. S. 1407 of 71

విజయవాడ మున్సిపాలిటి రిప్రజెంటెడ్ బై కమిషనరు —వాది.

పిరమావసేని బుచ్చయ్యచౌదరి (తండ్రి వెంకటకృష్ణయ్య సా. అలగప్పనగర్, మద్రాసు-10 —ప్రతివాది.

దావా నోటీసు: వ్యయింటు షెడ్యూలు ల్యాండును వాది మున్సిపాల్టికి, ప్రతివాది యిచ్చవలసిన లాండు టాక్సు బాకీకి యీ దావా ప్రతివాదికి దావా నోటీసు 25–2–72 శేది వాయిదా. సదరుశేదిన యీ నెంబరు దావాగురించి ప్రతివాదికిగల అభ్యంతరణలను పైకోర్టులో తెలుపుకొనవలసినది. శేదో ప్రతివాది వరోక్షమున వాది దావాపరిహారం పొందబడును. వాయిదా25–2–72.

—శిష్ట్లా రామకృష్ణ, అడ్వకేటు.

TENDER NOTICE

A. P. S. E. B.

The date of receipt of tenders for 3 works at Venkatagiri Sub-Station published on 11-2-72 is extended up to 3 P. M. on 25-2-72 and will be opened on 3-30 P M. The tender specification will be sold upto 24-2-72.

V. S. MURTHY,
Divisional Elecl. Engineer,
Operation, Nellore.

బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిక్కార, గుండె దడ, బ్లడ్‌ప్రషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును.

200గ్రాముల సీసా రూ.6-00లు.

అన్ని మందుల షాపులలో దొరుకును.

జనార్దన ఆయుర్వేద నిలయం.

కలువాయ (పోస్టు), నెల్లూరు (జిల్లా)

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు ఐ. పి. నెం. 19/60

1. కొత్త వెంచయ్య, 2. అ. వెంకట సుబ్బయ్య 3. అ. హరినారాయణ 4. అ. వెంకటనారాయణ, తండ్రి బసవయ్య, సురాయిపల్లి, వెంగలాయపల్లిపోస్టు, కనిగిరి తాలూకా. —ఇన్‌సాల్వెంట్లు.

పై నెంబరు ఇన్‌సాల్వెంట్లవల్ల రావలసిన బాకీలకు ఆయా క్రెడిటర్లు తమబాకీ బుజువు పత్రములను ఈ ఆఫీసులో 20-8-71 శేది లోగా దాఖలు చేసుకొనవలయును. అట్లు దాఖలుచేసుకొననివారికి దామాషా పంది పెట్టబడదు.

—సి. సత్యనారాయణమూర్తి.
అఫిషియల్ రిసీవరు.

In the Court of the Estate Abolition Tribunal, Chittoor.

O. P. No. 33 of 1972

1 Shantha Devi 2. Raja Udaya Shankara Royal 3. Raja Somasekhara Chikka Royal 4. Shailajadevi —Petitioners land-holders.

Petitioners have made the above application for recognition of their claim for 2/3rd share in the total deposit of Rs.8964-00 towards final compensation of Katarlapalli inam Eastate in Punganur Taluk. The matter is posted to 21-3-72 at 11 a. m. at the District Court, Chittoor for hearing. Intending objectors may lodge their objections.

– C. P. Vasantharajan.
Advocate for Petitioners.

ఒంగోలు డి॥ ముం॥ కోర్టులో

O. S. 232 of 61 E.P. 397 of 70

దుంపా వెంకురాయిరెడ్డి —డి. హో. టుబాకో కంపెనీ డైరెక్టరు ధారా గోపాలశాస్త్రి, ఒంగోలు —జె. డి. ఆర్.

పై నెంబరు ఇ. పి. లోని జె. డి. ఆర్. వారి సేల్‌నోటీసు పేపరులో ప్రచురణకు 9-3-72 శేదికి వాయిదా వేసియున్నది. గనుక ఆరోజు వుదయం 11 గంటలకు స్వయముగాగాని, వకీలు ద్వారాగాని, హాజరై అభ్యంతరణలు తెలుపుకొనేది. లేదో పి వరోక్షమందు తీర్మానించబడును.

—మల్లవరపు రామసుందరం,
డి. హో. అడ్వకేటు.

రాపూరు నియోజకవర్గ ఓటరుమహాశయులకు విజ్ఞప్తి

ఇందిరాగాంధీ నాయకత్వంమీద భక్తి,
సోషలిజంమీద విశ్వాసముగల

ఎల్. వి. కృష్ణారెడ్డిగారికే ఓటు చేయండి!



మహాశయులారా!


రాపూరు నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానవర్గం యల్.వి. కృష్ణారెడ్డిని నిర్ణయించిన విషయం మీ అందరికీ తెలిసినదే. రాపూరు నియోజకవర్గము కాంగ్రెస్‌కు పెట్టని కోటగా పేరెన్నికగన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు మన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినందువల్లనే వెనుకబడిన రాపూరు ప్రాంతం అభివృద్ధికి గణనీయమైన కృషి జరిగినది. జరుగవలసినది యెంతోవున్నది. ఇందిరాగాంధి నాయకత్వాన కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలోను, దాదాపు అన్ని రాష్ట్రములలోను బలవత్తరమయి పేద, మధ్యతరగతులవారి అభివృద్ధికి అకుంఠిత దీక్షతోకృషిచేస్తున్నది. మన రాష్ట్రంలో ప్రభుత్వాన్ని యేర్పరచగలిగిన స్తోమత కాంగ్రెస్ పార్టికి మాత్రమే వున్నదనేది ప్రత్యేకించి చెప్పనవసరంలేదు, వెనుకబడిన ప్రాంతముల అభివృద్ధికి, వెనుకబడిన వర్గాల శ్రేయస్సుకు, ఇందిరాగాంధి నాయకత్వానికి యింకా యెక్కువ బలాన్ని చేకూర్చవలసిన అవసరంవున్నది.

కాంగ్రెస్‌పార్టీ ఆదేశానుసారం, ఇందిరాగాంధి నాయకత్వంమీద అచంచల విశ్వాసంతో సోషలిస్టు సమాజ నిర్మాణానికి జరుగుతున్న కృషిలో త్రికరణశుద్ధిగా బాధ్యతలను నిర్వహించగలిగిన కాంగ్రెస్ అభ్యర్థి మనముందు నిలబడ్డాడు.

దేశ శ్రేయస్సుకోసం జరుగుతున్న మహత్తరమైన సోషలిస్టు యజ్ఞంలో సంకుచిత భావాలకు తావులేదు. విశాలదృక్పథంతో, రాపూరు ప్రాంతం అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా నెంచుకొని కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి తోడ్పడి, దేశాభివృద్ధికి జరుగుతున్న కృషిలో ముందంజవేయమని ప్రార్థిస్తున్నాము. ఆవు–దూడ గుర్తుకే మీ ఓటు వేయమని అర్థిస్తున్నాము.

ఇట్లు

రాపూరు తాలూకా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు.



ఆవుదూడ గుర్తుమీదనే

మీ ముద్ర వేయ ప్రార్థన

Space donated by Congress Forum for Socialist Action, Nellore Dt.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)